WWW.nindam.in
తెలుగు దినపత్రిక

# నినాదం

నిఖార్సైన జర్నలిజం

శుక్రవారం, జూలై 25, 2025 | సంపుటి - 21 | సంచిక 310 | వెల - 7 | పేజీలు - 12 - 8

Published from Hyderabad, Vijayawada Circulated from TS and AP.. Hyderabad, Karimnagar, Khammam, Mahabubnagar, Nalgonda, Nizamabad, Warangal, Vijayawada, Guntur, Ongole, Nellore, Tirupathi, Kadapa, Ananthapur, Kurnool, Tadepalligudem, Rajahmundry, Visakhapatnam, Srikakulam

## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షా లతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది.



2

TV3 CHANNEL

ఆ ఒక్క పథకంతో
విప్లవాత్మకమార్పు
మహాలక్ష్మిపై సీఎం రేవంత్ ఎక్స్‌లో పోస్ట్

## రష్యాలో ఘోర విమాన ప్రమాదం



గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం

49మందితో వెళుతున్నట్లు గుర్తించిన అధికారులు

రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు- వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు- అధికారులు నిర్ధారించారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.

2

# భారత టెక్కీలను దూరం పెట్టండి



- విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలి..
- అమెరికన్లకు ఉద్యోగాలపై ఫోకస్ పెట్టాలి
- గూగుల్, మైక్రోసాఫ్ట్‌లకు ట్రంప్ సూచన

**వాషింగ్టన్, నినాదం:**

గూగుల్, మైక్రోసాఫ్ట్ లాంటి మేటి టెకీ కంపెనీలకు అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గట్టి వార్నింగ్ ఇచ్చారు. విదేశీ ఉద్యోగులను తీసుకోవడం ఆపేయాలన్నారు. ముఖ్యంగా ఇండియా లాంటి దేశం నుంచి టెకీలను రిక్రూట్ చేసుకోవద్దు అన్నారు. వాషింగ్టన్‌లో జరిగిన ఏఐ సదస్సులో ఆయన మాట్లాడారు. అమెరికా కంపెనీలు స్వదేశంలో ఉద్యోగాలు క్రియేట్ చేయడంపై ఫోకస్ పెట్టాలన్నారు.

▸▸తరువాయి 2లో

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

- దేశ జీడీపీలో 5 శాతానికి పైగా తెలంగాణ వాటా
- ఇదే లక్ష్యంతో ముందుకు వెళుతున్న ప్రభుత్వం
- పారిశ్రామికాభివృద్ధికి అపార అవకాశాలు
- 18 నెలల్లో కొత్తగా రూ.3.2 లక్షల కోట్ల పెట్టుబడులు
- ఇన్నోస్టోపియా గ్లోబల్ సమ్మిట్‌లో ఐటిశాఖ మంత్రి శ్రీధర్ బాబు

తెలంగాణను 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చి దిద్దాలనేదే మా ప్రభుత్వ సంకల్పమని, ఈ లక్ష్య సాధనలో పాలు పంచుకోవాలని యూఏఈ పారిశ్రామికవేత్తలను రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కోరారు.



**హైదరాబాద్,జూలై24(నినాదం):**

గురువారం హెచ్ఐసీసీలో యూఏఈ, రాష్ట్ర ప్రభుత్వం సంయుక్తంగా "ఇన్వెస్టోపియా గ్లోబల్" పేరిట నిర్వహించిన అంతర్జాతీయ పెట్టుబడుల సదస్సును ఆయన లాంఛనంగా ప్రారంభించారు. 'భౌగోళికంగా చిన్నదైనా, ఆశయాలు, ఆచరణలో మాత్రం తెలంగాణ చాలా పెద్దది. స్వల్ప కాలంలోనే ఫీనిక్స్ పక్షిలా ఎదిగి ఇతర రాష్ట్రాలకు అభివృద్ధి, సంక్షేమంలో ఆదర్శంగా నిలిచింది. 2024–25లో జీఎస్‌డీపీలో 8.2 శాతం వృద్ధి నమోదైంది. ఇది జాతీయ సగటు(7.6%) కంటే ఎక్కువ.

▸▸తరువాయి 2లో..

## యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

- పోటాపోటీగా జాగృతి, బీఆర్ఎస్ కార్యక్రమాలు
- 26న కొంపల్లిలో జాగృతి, నాచారంలో బీఆర్ఎస్ శిక్షణ



తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు బిఆర్ఎస్,జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి.

▸▸వివరాలు 2లో..



## దేశానికి దిశ చూపేలా

# తెలంగాణ కులగణన

- రాహుల్ హామీ మేరకు పకడ్బందీగా సర్వే
- కాంగ్రెస్ డిమాండ్‌తో దిగొచ్చిన కేంద్రం
- జనగణనతో పాటు కులగణనకు సర్కార్ నిర్ణయం
- బీసీకోటా ఆమోదించేలా కేంద్రంపై పోరాటం
- మీరు పార్లమెంట్‌లో.. జంతర్‌మంతర్ వద్ద మా పోరాటం
- తెలంగాణ కులగణనపై సీఎం రేవంత్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్

2లో..

**మోడీ ఒరిజినల్ బీసీ కాదు..కన్వర్టెడ్ ..**
**సీఎం రేవంత్ సంచలన వ్యాఖ్యలు**

### తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం

## 2.0 ఉద్యమం

- దేశానికి ఆదర్శంగా రాష్ట్ర ఆర్థిక, సామాజిక సర్వే
- రాష్ట్రపతి అనుమతి కోసం ఎదురు చూస్తున్న బీసీ బిల్లు
- రాహుల్ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం పోరాటం
- రాహుల్, ఖర్గేలతో సీఎం రేవంత్, భట్టి తదితరుల భేటీ
- ఎక్స్ వేదికగా వివరాలు వెల్లడించిన మల్లికార్జున ఖర్గే

## ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను




2

- వచ్చే సోమ, మంగళ వారాల్లో నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై చర్చిద్దాం
- ఇండ్ల స్థలాల జారీ ప్రక్రియ కోర్టు పరిధిలోని అంశం
- ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం
- టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభలో మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

- అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు
- ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష

లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని సూచన




# రూ.70వేల కోట్లు

- పెట్టుబడులకు ఏపీ కేబినెట్ ఆమోదం
- ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు
- క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీ
- స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక
- పలు సంస్థలకు భూ కేటాయింపులకు నిర్ణయం
- నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు
- నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం
- వివరాలను వెల్లడించిన మంత్రి పార్థసారథి

5

## క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం

- అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు
- చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం
- అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమారవతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు– చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపీఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది.

5



## సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు రక్షణ

సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సులు

టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ

5

సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ గురువారం తెలిపారు.

## టీడీపీ అధ్యక్షుడు పల్లాకు ఊరట

- విశాఖలో భవన నిర్మాణాల కూల్చివేతలో చర్యలు
- ఆనాటి అధికారుల ఉల్లంఘనలపై సస్పెన్షన్లు

5



**26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు**

# 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణ

మొదటిపేజీ తరువాయి

దేశ జీడీపీలో తెలంగాణ వాటా 5 శాతానికి పైగా ఉంది" అని ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు వివరించారు. 'రాష్ట్రంలో డ్రై పోర్ట్‌లు, మల్టీమోడల్ లాజిస్టిక్స్ పార్కులు, పారిశ్రామిక కారిడార్ల విస్తరణకు ప్రణాళికలు రూపొందించాం. నెట్–జీరో పారిశ్రామిక పార్కులు, ఈవీ జోన్లు, గ్రీన్ లాజిస్టిక్స్ హబ్‌లు, రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్), మెట్రో ఫేజ్ – 2 తదితరాలు పారిశ్రామికాభివృద్ధికి మరింత ప్రోత్సాహం ఇవ్వనున్నాయి. అంతర్జాతీయ ప్రమాణాలతో అభివృద్ధి చేయబోతున్న ఫ్యూచర్ సిటీ ఫిన్‌టెక్, క్లైమేట్–టెక్, స్మార్ట్ మొబిలిటీ ఆవిష్కరణలకు ప్రపంచ కేంద్రంగా మారబోతోంది. డేటా సెంటర్లు, గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్లు(జీసీసీ), ఏఐ ల్యాబ్‌లు, ఏరోస్పేస్ క్లస్టర్లలో వేగవంతమైన వృద్ధి నమోదవుతోంది' అని పేర్కొన్నారు. 'ఈ18 నెలల్లో తెలంగాణ కొత్తగా రూ.3.2 లక్షల కోట్లకు పైగా పెట్టుబడులను ఆకర్షించింది. 2024–25 ఆర్థిక సంవత్సరంలో యూఏఈకి తెలంగాణ ఎగుమతులు 2.5 రెట్లు పెరిగాయి. ఫార్మా, ఏరోస్పేస్,



డిజిటల్ సేవలు, ఫుడ్ ప్రాసెసింగ్ కీలక పాత్ర పోషించాయి. ఇప్పటికే యూఏఈకి చెందిన లులు గ్రూప్, డీపీ వరల్డ్, నాఫ్కో వంటి యూఏఇ కంపెనీలు ఇక్కడ పెట్టుబడులు పెట్టాయి' అని తెలిపారు. 'ఇది ఒక పెట్టుబడి సదస్సు మాత్రమే కాదు. పాత స్నేహితుల కలయిక, భవిష్యత్తుకు ఒక లాంచ్‌ప్యాడ్. యూఏఈ లాగే, తెలంగాణ కూడా సమయం, నమ్మకం, పరివర్తనకు విలువ ఇస్తుంది. ఇక్కడ ఏఐ, ఎమర్జింగ్ టెక్నాలజీస్, లైఫ్ సైన్సెస్, గ్రీన్ హైడ్రోజన్, పునరుత్పాదక ఇంధనం, లాజిస్టిక్స్, వేర్‌హౌసింగ్, ట్రేడ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఫుడ్ ప్రాసెసింగ్, ఆగ్రో ఎగుమతులు, ఏరోస్పేస్, డిఫెన్స్ తయారీ, ఎలక్ట్రిక్ వాహనాలు, స్మార్ట్ మొబిలిటీ, పర్యాటకం, వెల్‌నెస్, మెడికల్ తదితర రంగాల్లో మంచి అవకాశాలు ఉన్నాయి. తెలంగాణలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని ఈ వేదిక ద్వారా మరోసారి యూఏఈ పారిశ్రామికవేత్తలను ఆహ్వానిస్తున్నా' అని అన్నారు. కార్యక్రమంలో యూఏఈ మినిస్టర్ ఆఫ్ ఎకానమీ, టూరిజం అబ్దుల్లా బిన్ తాక్ అల్ మర్రి, రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ స్పెషల్ సీఎస్ సంజయ్ కుమార్, టీజీఐఐసీ ఎండీ కె.శశాంక, అండర్ సెక్రటరీ ఆఫ్ ది యూఏఈ మినిస్ట్రీ ఆఫ్ ఇన్వెస్ట్ మెంట్ మహ్మద్ అల్వాహీ, యూఏఐ ఇంటర్నేషనల్ ఇన్వెస్టర్స్ కౌన్సిల్ సెక్రటరీ జనరల్ వాలిద్ హరేబ్ అల్ ఫలాహి, ఇన్వెస్టోపియా సీఈవో డా.జీన్ ఫారెస్ తదితరులు పాల్గొన్నారు.

# దేశానికి దిశ చూపేలా తెలంగాణ కులగణన

న్యూఢిల్లీ,జూలై24(నినాదం):



స్వాతంత్య్ర వచ్చిన తర్వాత దేశంలో ఇప్పటివరకు కులగణన జరగలేదని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. రాహుల్ లక్ష్యం మేరకు తెలంగాణలో సమగ్ర కులగణనను చేపట్టామని అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే దేశవ్యాప్తంగా కులగణన చేస్తామని పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ ప్రకటించారని గుర్తుచేశారు. రాహుల్ ఒత్తిడితోనేకేంద్రం దిగివచ్చిన జనగణనతో పాటు, కులగణనకు అంగీకరించిందని అన్నారు. రాహుల్ ఇచ్చిన హామీ మేరకు తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం కులగణన సర్వే చేసిందని చెప్పారు. రాష్ట్రంలో నిర్వహించిన కులగణన సర్వేపై దిల్లీలోని ఏఐసీసీ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీలు, నేతలకు సీఎం రేవంత్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంకా గాంధీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ.. తెలంగాణలో కులగణన సర్వే ప్రక్రియను 2024లో మేం ప్రారంభించాం. తెలంగాణలో సామాజిక, ఆర్థిక, కుల, రాజకీయ సర్వే సమగ్రంగా జరిగింది. ఇది 88 కోట్ల పేజీల్లో నిక్షిప్తమైంది. ప్రధాని మోదీకి బీసీలపై నిజమైన ప్రేమ లేదు. కొన్ని విషయాల్లో మోదీ సర్కార్ దిగివచ్చేలా రాహుల్‌గాంధీ పోరాటం చేశారు. ఆయన పోరాడినందువల్లే మూడు రైతు చట్టాలను కేంద్ర ప్రభుత్వం రద్దు చేసింది. కులగణన చేసేందుకు కూడా దిగి వచ్చిందని అన్నారు. ఈ సందర్భంగా ప్రధాని మోడీపై సీఎం రేవంత్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ప్రధాని మోడీ బీసీ కాదని.. ఆయన కన్వర్టెడ్ ఓబీసీ అంటూ కామెంట్స్ చేశారు. కన్వర్టెడ్ అయిన మోడీ బీసీల కోసం ఏం చేయరని విమర్శించారు. బీజేపీ మాతృసంస్థ ఆర్ఎస్ఎస్ కుల గణనకు వ్యతిరేకమని ఆరోపించారు. భారత్ జోడో యాత్రలో కుల గణన చేస్తామని రాహుల్ గాంధీ హామీ ఇచ్చారని.. ఆయన మాట ప్రకారం తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కుల గణన సర్వే విజయవంతంగా నిర్వహించామన్నారు. రాహుల్ గాంధీ మాటే తమకు లక్ష్మణ రేఖ అని స్పష్టం చేశారు. దేశానికి ఒక దిశను చూపించేలా కులగణన సర్వే చేశామని.. తద్వారా కుల గణనపై కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకొచ్చామన్నారు. మొదటి నుంచి క్యాస్ట్ సెన్సస్‌కు వ్యతిరేకంగా ఉన్న బీజేపీని తెలంగాణలో విజయవంతంగా కుల గణన పూర్తి చేసి మన దారిలోకి తీసుకొచ్చామని చెప్పారు. చివరకు జనగణనలో కుల గణన చేసేలా ప్రధాని మోడీ అంగీకరించక తప్పని పరిస్థితి తెచ్చామన్నారు. మొత్తానికి మోడీని రాహుల్ గాంధీ రూట్లోకి తీసుకురాగలిగామని.. కేంద్ర ప్రభుత్వం దేశవ్యాప్త జనగణనలో కుల గణన చేయాలని నిర్ణయించడం రాహుల్ గాంధీ సక్సెస్ అని అన్నారు.

తెలంగాణ మోడల్ ను వివిధ రాష్ట్రాల్లో ఎంపీలు చెప్పాలనదే మా ఆలోచన అని.. అందుకోసమే ఈ పవర్ పాయింట్ ప్రజంటేషన్ అన్నారు.

కులగణన కేవలం సర్వేనే కాదని.. ఇది సొసైటి మెగా హెల్త్ చెకప్ అని అభివర్ణించారు. కుల గణన సర్వే ఆధారంగా తెలంగాణలో బీసీలకు విద్య, ఉద్యోగ, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని నిర్ణయించామని.. ఇందుకు ఉద్దేశించిన మూడు బిల్లులను అసెంబ్లీలో ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపించామని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. పార్లమెంట్ ఉభయ సభల్లో ఈ బిల్లుల ఆమోదం కోసం కేంద్ర ప్రభుత్వాన్ని మీరే ఒప్పించాలని సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. కేంద్ర ప్రభుత్వంపై పార్లమెంట్లో మీరు కొట్లాడండి.. బయట జంతర్ మంతర్ దగ్గర మేం కొట్లాడుతామన్నారు. కులగణనపై సోనియా గాంధీ ఇచ్చిన లేఖ నాకు సర్వస్వమని అన్నారు. కుల గణన సర్వేలో కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వివరాలు ఇవ్వలేదని.. వారి ముగ్గురిని తెలంగాణ జనభా నుంచి తీసేశామన్నారు. అంతకు ముందు తెలంగాణ డిప్యూటీ– సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం కులగణన సర్వే ఇవాళ దేశానికి దిక్సూచిగా మారిందని అన్నారు. రాహుల్ గాంధీ హామీ మేరకు రాష్ట్రం అధికారంలోకి రాగానే కులగణన చేపట్టామని చెప్పారు. రాష్ట్రంలోని ప్రతి 150 ఇళ్లను ఒక బ్లాక్‌గా విభజించి సమగ్రమైన సర్వే నిర్వహించినట్లు– వివరించారు. కాంగ్రెస్ ఒత్తిడితో దేశవ్యాప్తంగా కులగణన చేసేందుకు కేంద్రం దిగి వచ్చిందని తెలిపారు.

# కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమం

న్యూఢిల్లీ,జూలై24(నినాదం):

తెలంగాణలో శాస్త్రీయంగా నిర్వహించిన సామాజిక, ఆర్థిక సర్వే దేశానికి ఆదర్శం కావాలని ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఉద్ఘాటించారు. తెలంగాణ సర్వే ఆధారంగా స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యాసంస్థల్లో ఓబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు సిఫారసు చేస్తోందని తెలిపారు. బీసీ బిల్లు ప్రస్తుతం రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తోందని వెల్లడిరచారు. ఈ చారిత్రాత్మక ప్రయత్నంలో కృషి చేసిన విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ బి. సుదర్శన్‌రెడ్డి నేతృత్వంలోని బృందానికి మల్లికార్జున ఖర్గే కృతజ్ఞతలు తెలిపారు. తెలంగాణ సీఎం, డిప్యూటీ–సీఎం, మంత్రిమండలి, ఎంపీలకు ఖర్గే ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ఎక్స్‌లో మల్లికార్జున ఖర్గే పోస్ట్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ సామాజిక న్యాయం 2.0 ఉద్యమాన్ని ప్రారంభించిందని చెప్పుకొచ్చారు. బలహీన వర్గాల కోసమే ఈ న్యాయ పోరాటమని నొక్కిచెప్పారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతర పోరాటం చేస్తోందని ఉద్ఘాటించారు. దశాబ్దాలుగా పక్కకు నెట్టివేయబడిన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గళంగా కాంగ్రెస్ పనిచేస్తోందని మల్లికార్జున ఖర్గే స్పష్టం చేశారు. దేశ జనాభాలో మెజార్టీ సంఖ్య అయినా... కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యాసంస్థల్లో వర్ణహీనత కొనసాగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లో కూడా అన్యాయం జరుగుతోందని.. ఈ విషయాన్ని పార్లమెంట్‌లో ప్రస్తావించారని గుర్తుచేశారు. 80 శాతం ఓబీసీ ప్రొఫెసర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని.. అలాగే 83 శాతం ఎస్టీ పోస్టులు ఖాళీగా ఉన్నాయని వివరించారు. దేశవ్యా



ప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని డిమాండ్ చేశారు. ప్రజల ఒత్తిడికి లోనై కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని... కానీ 50 శాతం రిజర్వేషన్ పరిమితిని ఎందుకు తొలగించలేదని మల్లికార్జున ఖర్గే ప్రశ్నించారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో సామాజిక న్యాయం కోసం కాంగ్రెస్ నిరంతరం పోరాటం చేస్తుందని చెప్పారు. దశాబ్దాలుగా అణచివేతకు గురైన ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాల ప్రజల గొంతుకగా కాంగ్రెస్ పార్టీ పని చేస్తుందని పేర్కొన్నారు. దేశ జనాభాలో మెజారిటీ–గా ఉన్నా.. కార్పొరేట్ బోర్డులు, న్యాయవ్యవస్థ, బ్యూరోక్రసీ, ఉన్నత విద్యా సంస్థల్లో వివక్ష కొనసాగుతోందన్నారు. కేంద్ర విశ్వవిద్యాలయాల్లోనూ అన్యాయం జరుగుతోందన్నారు. దేశవ్యాప్తంగా జాతీయ కుల గణాంకాల సమీక్ష జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. ప్రజల ఒత్తిడితోనే కులగణనకు మోదీ ప్రభుత్వం అంగీకారం తెలిపింది. కానీ, 50 శాతం రిజర్వేషన్ పరిమితిని తొలగించలేదు. ఢల్లీలో ఏఐసీసీ నేత మల్లికార్జున ఖర్గే నివాసంలో ఆయనతోపాటు– రాహుల్ గాంధీని తెలంగాణ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో పలు అంశాలపై చర్చలు చేపట్టారు. అంతేకాకుండా 50శాతం రిజర్వేషన్ నిబంధనను తొలగించాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ప్రజల ఒత్తిడికి లోనై కుల గణన నిర్వహించేందుకు అంగీకరించినా, 50 శాతం పరిమితిని తొలగించడానికి సిద్ధంగా లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలు, విద్యా సంస్థలలో ఓబీసీలకు 42శాతం రిజర్వేషన్లు సిఫారసు చేసిందని.. ప్రస్తుతం ఈ బిల్లు రాష్ట్రపతి ఆమోదం కోసం ఎదురు చూస్తున్నదని ఆయన గుర్తు చేశారు.

# యువత, విద్యార్థులకు సమగ్ర శిక్షణ

హైదరాబాద్,జూలై24(నినాదం):

తెలంగాణలో రాజకీయ, సామాజిక చైతన్యాన్ని మరింత పెంచేందుకు బిఆర్ఎస్,జాగృతి సంస్థలు వేర్వేరు కార్యక్రమాలకు శ్రీకారం చుట్టబోతున్నారు ఈ నెల 26న రెండు కీలక కార్యక్రమాలు జరగనున్నాయి. ఎమ్మెల్సీ కవిత ఆధ్వర్యంలో తెలంగాణ జాగృతి సంస్థ యువత, మహిళలను నాయకులుగా తీర్చిదిద్దే లక్ష్యంతో కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో లీడర్ శిక్షణ తరగతులను నిర్వహిస్తోంది. అదే రోజు, భారత రాష్ట్ర సమితి విద్యార్థి విభాగం నాచారంలోని ఓ కన్వెన్షన్‌లో రాష్ట్ర స్థాయి సమావేశాన్ని ఏర్పాటు చేస్తోంది. ఈ రెండు కార్యక్రమాలు రాష్ట్రంలో యువ నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు దోహదపడనున్నాయి. తెలంగాణ జాగృతి సంస్థ, ఎమ్మెల్సీ కవిత నాయకత్వంలో యువత, మహిళలను బలమైన నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. కొంపల్లిలోని శ్రీ కన్వెన్షన్‌లో జరిగే ఈ కార్యక్రమం ద్వారా నాయకత్వ లక్షణాలను, సామాజిక సమస్యలపై అవగాహన, నిర్ణయాధికార నైపుణ్యాలను పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది. తెలంగాణ సమాజంలో మార్పు తీసుకురావాలంటే, యువత, మహిళలు నాయకత్వ బాధ్యతలు తీసుకోవాలని కవిత పేర్కొన్నారు. ఈ శిక్షణలో పాల్గొనే వారికి నాయకత్వం, కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలపై శిక్షణ ఇవ్వడం తో పాటు, తెలంగాణ సంస్కృతి, చరిత్ర, రాజకీయాలపై అవగాహన కల్పిస్తారు. ఈ కార్యక్రమం రాష్ట్రంలోని యువతకు స్ఫూర్తినిచ్చే వేదికగా ఉంటుందని నిర్వాహకులు ఆశిస్తున్నారు. అదే రోజు నాచారంలోని కన్వెన్షన్‌లో బీఆర్ఎస్ విద్యార్థి విభాగం రాష్ట్ర స్థాయి సమావేశం జరగనుంది. ఈ సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు కేటీఆర్, హరీష్ రావు ప్రధాన వక్తలుగా పాల్గొననున్నారు. యువ విద్యార్థులను రాజకీయంగా చైతన్యవంతం చేయడం, వారి సమస్యలను అర్థం చేసుకోవడం, రాష్ట్ర అభివృద్ధిలో వారి పాత్రను బలోపేతం చేయడమే ఈ సమావేశం లక్ష్యం. విద్య, ఉపాధి, సామాజిక న్యాయంపై చర్చలు జరపడంతో పాటు–, విద్యార్థుల ఆలోచనలు, ఆవిష్కరణలకు ప్రాధాన్యత ఇస్తారు.

# ఏ నిమిషం కూడా మిమ్మల్ని మర్చిపోను... విస్మరించను

వైరా, నినాదం:

ఏ నిమిషం కూడా జర్నలిస్టులను మర్చిపోను... విస్మరించనని... ఇందిరమ్మ ప్రభుత్వ ఏర్పడ్డంలో జర్నలిస్టుల పాత్ర కూడా కీలకమని.... గత 18నెలలుగా ప్రజాపాలన సజావుగా సాగడంలో వారి సహకరం ఉందని... వారి న్యాయపరమైన కోరికలు తీర్చడానికి ఇందిరమ్మ ప్రభుత్వం ఎప్పుడూ ముందే ఉంటుందని తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి పేర్కొన్నారు. వైరాలోని శబరి గార్డెన్స్లో గురువారం జరిగిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) 4వ జిల్లా మహాసభకు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సభను ఉద్దేశించి మంత్రి ప్రసంగించారు. ఆ వివరాలు ఆయన మాటల్లోనే... రంగ రంగ వైభవంగా వైరా పట్టణంలో ఏర్పాటు చేసుకున్న ఐజేయూ మహాసభకు నేను రావడం ఆనందంగా ఉంది. పదేండ్ల పాటు అధికారంలో





ఉన్న ఆనాటి ప్రభుత్వంలో నేనూ కొంతకాలం ఉన్నప్పటికీ మీకోసం ఏమి చేయలేని నిస్సహాయక స్థితిలో కొనసాగాను. ఈ సమాజంలో జరుగుతున్న అన్యాయాలను, అక్రమాలను, నిజాన్ని వెలికితీయడంలో మీరు పడ్డ బాధలు నాకు తెలుసు. ఈ జిల్లాలోనే కాదు... రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఇబ్బందులు పడ్డ జర్నలిస్టులు ఉన్నారు. మీరు కోరుకున్న మూడు కోరికల్లో ఒకటి ఇండ్ల స్థలాల కేటాయింపు సుప్రీం కోర్టు పరిధిలో ఉంది. ఎలా చేస్తే జర్నలిస్టులకు మేలు చేకూరుతుందో.... న్యాయ నిపుణుల సలహా తీసుకుంటున్నాం. నూతన అక్రిడేషన్ జారీ విధివిధానాలపై సోమ లేదా మంగళవారాల్లో చర్చించి ఎలా చేస్తే బాగుంటుందో ఓ నిర్ణయం తీసుకుందాం. దీనిపై ఓ స్పష్టత వస్తే హెల్త్ కార్డులు ఇవ్వడమనేది పెద్ద ఇబ్బంది కాదు. ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చేదాంట్లో జర్నలిస్టులు కూడా ప్రధాన పాత్ర పోషించారు. ఎట్టి పరిస్థితుల్లో నేను కానీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానీ మీ న్యాయమైన కోరికలను నెరవేర్చే దాంట్లో పాజిటివ్ దృక్పథంతో ముందుంటామని మరోమారు స్పష్టంగా చెప్పదల్చుకున్నాను. ఏదైనా ఓ నిర్ణయం తీసుకుంటే అది కాంప్లికేటెడ్ కావొద్దని... ఏ ఒక్కరూ కూడా వేలెత్తి చూపొద్దని ఉద్దేశ్యంతో మీడియా మిత్రుల కోరికల అమలుకు కాస్తా జాప్యం జరుగుతుంది. ఆచరణ సాధ్యం కానీ హామీలు ఈ ప్రభుత్వం ఇవ్వదని పేర్కొంటూ ఈ సభకు ఆహ్వానించిన సభ్యులకు పేరు పేరునా ధన్యవాదాలు తెలుపుతూ మంత్రి పొంగులేటి తన ప్రసంగాన్ని ముగించారు.



## గోదావరి వద్ద పెరుగుతున్న నీటిమట్టం

భద్రాచలం, నినాదం:

తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో పాటు ఎగువ నుంచి వస్తున్న ప్రవాహంతో భద్రాచలం వద్ద గోదావరి నీటిమట్టం పెరుగుతోంది. భద్రాచలం వద్ద గురువారం ఉదయం గోదావరి నీటిమట్టం 21 అడుగుల వద్ద ప్రవహిస్తోంది. నీటిమట్టం పెరగడంతో దుమ్ముగూడెం మండలం పర్ణశాల వద్ద నార చీరల ప్రాంతం వరద నీటిలో మునిగింది. సీతమ్మ వాగులోకి నీరు చేరడంతో నార చీరల ప్రాంతానికి పర్యాటకులను ఆపివేశారు. చర్ల మండలంలోని తాలిపేరు ప్రాజెక్టుకు వరద నీరు వచ్చి చేరుతోంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో నీటిమట్టం పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. మరోవైపు గోదావరి తీరంలో ప్రజలను అప్రమత్తం చేశారు.

## ఆ ఒక్క పథకంతో విప్లవాత్మకమార్పు

హైదరాబాద్, నినాదం:

ఒక సంక్షేమ పథకం అనేక విప్లవాత్మక మార్పులకు కారణమైందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆర్టీసీలో ఉచిత ప్రయాణం ఆడబిడ్డలకు ఆర్థిక భారాన్ని తగ్గించిందన్నారు. ఆరోగ్య రక్షణకు ఆసరాగా నిలిచిందని పేర్కొన్నారు. ఒక్క పథకం వల్ల ఆర్టీసీ సంస్థ అప్పుల నుంచి గట్టెక్కిందని తెలిపారు. 200 కోట్ల జీరో టికెట్లతో సరికొత్త రికార్డుకు చేరుకుందని వివరించారు. ఆర్టీసీకి ప్రాణం పోసిన ప్రతి ఉద్యోగి, సిబ్బంది, కార్మికులకు సీఎం శుభాకాంక్షలు తెలిపారు. సంస్థ యాజమాన్యానికి, మంత్రి పొన్నం ప్రభాకర్‌కు అభినందనలు తెలిపారు. ఈ ఒక్క పథకం వల్ల ఆర్టీసీలో ఆడబిడ్డల ఆక్యుపెన్సీ 35 నుంచి 60 శాతానికి పెరిగింది. ప్రజాపాలన ప్రారంభమయ్యే నాటికి ..ఇక ఆర్టీసీ కథ కంచికే అన్నట్లు–గా పరిస్థితి ఉండేది. పేదవాడి ప్రగతి రథ చక్రం ఇక చరిత్ర పుటల్లోకి జారి పోతుందనే విధంగా ఉండేది. అక్కడ నుంచి మొదలైన ప్రయాణం నేడు 200 కోట్ల జీరో టికెట్లతో ఆడబిడ్డలకు సాయం చేసిందని రేవంత్‌రెడ్డి తెలిపారు.

## భారత టెక్కీలను దూరం పెట్టండి

మొదటిపేజీ తరువాయి

చైనాలో ఫాక్టరీలు నిర్మించడం కానీ, భారతీయ టెకీ ఉద్యోగులను రిక్రూట్ చేయడం లాంటివి వద్దన్నారు. టెకీ కంపెనీలు ప్రదర్శిస్తున్న గ్లోబల్ మైండ్‌సెట్‌ను ఆయన విమర్శించారు. ఇలాంటి విధానం వల్ల అనేక మంది అమెరికన్లు ఇబ్బంది పడుతున్నట్లు– చెప్పారు. అమెరికా స్వేచ్ఛను వాడుకుని కొన్ని టాప్ కంపెనీలు అధిక లాభాలు గడిరచినట్లు– తెలిపారు. ఆ కంపెనీలు విదేశాల్లో ఎక్కువగా పెట్టు–బడి పెట్టాయన్నారు. ట్రంప్ అధ్యక్ష హయంలో ఇక రోజులు ఉండవని ఆయన అన్నారు. అమెరికాలో ఉదారమైన ప్రయోజనాలను పొందుతూ చైనాలో కర్మాగారాలను నిర్మిస్తున్నాయని అమెరికా దిగ్గజ కంపెనీలపై ట్రంప్ మండిపడ్డారు. గూగుల్, మైక్రోసాఫ్ట్ సహా కొన్ని కంపెనీలు అక్కడ భారత్ నుంచి ఉద్యోగులను నియమించుకుంటున్నాయని ట్రంప్ ఆగ్రహం వ్యక్తం చేశారు. చైనాలో తమ పరిశ్రమలను నిర్మించడం, అక్కడ భారత్ కు చెందిన కార్మికులను నియమించుకోవడం ద్వారా సదరు అమెరికా కంపెనీలు అమెరికన్ల విశ్వాసాన్ని కోల్పోయాయని అన్నారు. తన హయాంలో ఇక ఆ రోజులు ముగిసిపోయినట్టేనని చెప్పిన ట్రంప్.. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో గెలవడానికి దేశభక్తి కావాలన్నారు. ఏఐ రంగంలో అమెరికాను మొదటి స్థానంలో ఉంచాలని టెక్ కంపెనీలను ట్రంప్ కోరారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేసులో విజయం సాధించడానికి సిలికాన్ వ్యాలీ లోపల, వెలుపల కొత్త దేశభక్తి, జాతీయ విధేయత అవసరమని ట్రంప్ సూచించారు. అమెరికా టెక్ పరిశ్రమ చాలా కాలం వరకు రాడికల్ గ్లోబలిజాన్ని అనుసరించిందని.. ఇది మిలియన్ల మంది అమెరికన్లకు అపనమ్మకాన్ని కలిగించిందన్నారు. ఈ సందర్భంగా వైట్ హౌస్ యాక్షన్ ప్లాన్ సహా కృత్రిమ మేధకు సంబంధించిన మూడు కార్యనిర్వాహక ఉత్తర్వులపై ట్రంప్ సంతకం చేశారు. ఈ సందర్భంగా డోనాల్డ్ ట్రంప్ అమెరికా కొత్త ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ బ్లూప్రింట్ ను విడుదల చేశారు. కీలక సాంకేతిక పరిజ్ఞానంలో చైనాపై అమెరికా ఆధిపత్యాన్ని కొనసాగించే ప్రయత్నంలో పర్యావరణ నిబంధనలను సడలించడం, మిత్రదేశాలకు కృత్రిమ మేధ ఎగుమతులను విస్తరించడం లక్ష్యంగా ఈ కొత్త కృత్రిమ మేధ బ్లూప్రింట్ ను ట్రంప్ విడుదల చేశారు. 21వ శతాబ్దాన్ని.. ఏఐ నిర్వచించే పోరాటంగా అభివర్ణించిన ట్రంప్.. చైనాతో సాంకేతిక ఆయుధ పోటీని వివరిస్తూ ఈ ప్రణాళికను విడుదల చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు

### అప్రమత్తంగా ఉండాలని ఆదేశాలు ఢిల్లీ నుంచే కలెక్టర్లతో సీఎం రేవంత్ సమీక్ష

న్యూఢిల్లీ, నినాదం:

రాష్ట్రవ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అన్ని జిల్లాల కలెక్టర్లు అప్రమత్తంగా ఉండాలని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఢిల్లీలో ఉన్న ముఖ్యమంత్రి సీఎంవో అధికారులతో మాట్లాడారు. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగాన్ని సీఎం రేవంత్‌రెడ్డి అప్రమత్తం చేశారు. దిల్లీ నుంచే సీఎంవో అధికారులతో మాట్లాడారు. అన్ని జిల్లా కలెక్టర్లు, వివిధ విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేసేలా దిశానిర్దేశం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలి. నీటి ఉద్ధృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలి. ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ఎలాంటి పరిస్థితులు వచ్చినా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలి. ప్రజలకు సాయం చేసేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటులో ఉండాలని సీఎం రేవంత్ ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన ప్రాంతాల్లో ప్రజలకు ఇబ్బంది లేకుండా అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని, లోతట్టు– ప్రాంతాల్లో తగిన సహాయక చర్యలు చేపట్టాలని ఆదేశించారు. గ్రేటర్ హైదరాబాద్‌తో పాటు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో వర్షాలు కురుస్తున్నందున చెర్వులు, కుంటలు నిండి వరద నీటి ఉదృతి ఉన్న ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని ఆదేశించారు. భారీ వర్ష సూచన ఉన్న జిల్లాల్లో కలెక్టర్లు అన్ని విభాగాలతో ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షించాలని సీఎం ఆదేశించారు. ఎక్కడ కూడా ఆస్తి, ప్రాణ నష్టం లేకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.వర్షాలు, వరదలతో ఎటువంటి పరిస్థితి వచ్చినా ఎదుర్కొనేందుకు, ఎలాంటి సహాయమైనా అందించేందుకు అధికారులు జిల్లాల్లోనే అందుబాటు–లో ఉండాలని ఆదేశించారు.

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరు పత్రాలను పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి

**ఖమ్మం, జూలై24 (నినాదం):**అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు అందించనున్నట్లు రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంత్రివర్యులు గురువారం ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 60 వ డివిజన్ రామన్నపేటలో రూ. 96 లక్షలతో, 59వ డివిజన్ దానవాయిగూడెం లో రూ. 100 లక్షలతో నిర్మించనున్న సిసి రోడ్, డ్రెయిన్ ల నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేసి, కార్తికేయ ఫంక్షన్ లో 1, 59, 60 డివిజన్ల లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ,ప్రజల దీవెనలతో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చి ఒక్కటిన్నర సంవత్సరాలు అయిందని అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం పేదల కోసం అనేక కార్యక్రమాలు చేపడుతోందని అన్నారు. 200 యూనిట్ల ఉచిత కరంట్, 500 రూపాయలకే గ్యాస్ సిలండర్, క్రొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, హాస్టల్ పిల్లలకు 40 శాతం మెస్, 200 శాతం కాస్మొటిక్ ఛార్జీల పెంపు, ఉగాది నుండి పెద్దోళ్ళు తినే సన్న బియ్యం రేషన్ కార్డు పేదలందరికి ఇవ్వడం, రేషన్ కార్డుల్లో కొత్త పేర్లు చేర్చడం, అర్హులైన వారికి పెన్షన్లు మంజూరు వంటివి అనేకం ఉన్నాయన్నారు. నగరపాలక సంస్థ పరిధిలోని ఈ మూడు డివిజన్లలో అత్యధికంగా నిరుపేదలు ఉన్నారన్నారు. అర్హులైన ప్రతి పేదవారికి నిస్వార్థంగా, కమీషన్ ఒక్క రూపాయి లేకుండా పథకాలు అందజేస్తున్నామన్నారు. మూడు డివిజన్లలో ఇప్పటివరకు 19 కోట్ల తో రోడ్లు నిర్మాణం చేసుకున్నట్లు, ప్రస్తుతం మరో 2 కోట్లతో పనులు చేపట్టినట్లు, మరో 3 కోట్ల పనులు టెండర్ దశలో ఉన్నట్లు, మొత్తంగా 3 డివిజన్లలో 24 కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ఖర్చు చేసినట్లు తెలిపారు. రాబోయే రోజుల్లో వంద శాతం రోడ్లు, డ్రెయిన్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు.పేద ప్రజల చిరకాల కోరిక ఇందిరమ్మ ఇల్లు అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మొదటి విడతలో నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసుకున్నామని, త్వరలో రెండో విడత మంజూరు ఉంటుందని తెలిపారు. 1, 59, 60 డివిజన్ల పరిధిలో 150 మందికి ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందిస్తున్నట్లు, ఇండ్లు ఈ విడతలో రాని వారు నిరుత్సాహ పడవద్దని, అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఇండ్లు ఇస్తుందని అన్నారు.



ఇండ్ల మంజూరు అయిన వారు, వెంటనే నిర్మాణం చేపట్టాలని, పునాది పూర్తి చేస్తే ఒక లక్ష, స్లాబ్ వరకు ఒక లక్ష, స్లాబ్ వేస్తే 2 లక్షలు, గృహ ప్రవేశంవరకు ఒక లక్ష వెంట వెంటనే అందజేస్తామన్నారు. పావలా కూడా ఎవరికీ ఇవ్వకుండానే రాబోయే మూడు విడతల్లో మిగిలిన వారందరికీ కూడా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఇచ్చిన ప్రతి హామీని ఇందిరమ్మ ప్రభుత్వం నెరవేరుస్తుందని మంత్రి అన్నారు.కార్యక్రమంలో రాష్ట్ర నీటిపారుదల అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు మాట్లాడుతూ,ఈ ప్రాంత ప్రజల పన్నులు, డబ్బు, ఈ ప్రాంత అభివృద్ధి కే ఇస్తున్నామన్నారు. అవసరమున్న ప్రతి చోట సిసి రోడ్ల నిర్మాణం పూర్తి చేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్లు రాని వారు బాధపడవద్దని, అర్హులైన అందరికి అందజేస్తామని, పేద వారందరికీ న్యాయం చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ, మంత్రివర్యుల మార్గదర్శకాల మేరకు పాలేరు నియోజకవర్గంలోని 3 డివిజన్లలో రూల్స్ ప్రకారం, న్యాయంగా ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు చేశామన్నారు. మంజూరు పత్రాలు పొందిన వారు వెంటనే పనులు ప్రారంభించాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిరంతర ప్రక్రియ అని, మొదటి విడతలో రాని వారికి, తదుపరి విడతల్లో వస్తాయని, ఎవ్వరు ఆందోళన చెందకుండా సహకరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, హౌజింగ్ పిడి భూక్యా శ్రీనివాస్, మునిసిపల్ ఇ ఇ కృష్ణ లాల్, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, ఆర్ అండ్ బి ఇఇ పవార్, స్థానికకార్పొరేటర్లు,ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.


**Muthoot Money**

MUTHOOT MONEY LIMITED
CIN: U65910KL1994PLC008454,
41 4108 A 18, Opp. Saritha Theatre,
Banerji Road, Ernakulam,
Kerala, India, 682018

**GENERAL NOTICE FOR RELOCATION/ SHIFTING OF REGISTERED OFFICE OF THE COMPANY**

This is to notify the General public, Customers, vendors and all stakeholders of Muthoot Money Limited ("the Company"), that the registered office of the Company presently situated at "**41 4108 A 18, OPP. Saritha Theatre, Banerji Road, Ernakulam, Kerala, India, 682018**" will be shifted or relocated to "**Muthoot Chambers, Opp. Saritha Theatre, Banerji Road, Ernakulam, Kerala, India - 682018**" upon completion of 90 days of this intimation and subject to receipt of approval of the Board of Directors of the Company.

Please disregard the General Notice dated March 21st, 2025, concerning the shifting of our registered office. This notice supersedes all previous communications and should be considered final regarding the location of our registered office.

For Muthoot Money Limited
Sd/-
Vishnu K N
Company Secretary

Place : Ernakulam
Date : 18/07/2025



**IN THE COURT OF HON'BLE JUNIOR CIVIL JUDGE CUM VII METROPOLITAN MAGISTRATE, RR DIST, AT: HAYATHNAGAR**
O.S.No. 565 OF 2025
**Between:**
Smt K.Malliswari & another
...Plaintiffs
AND
All concerned & 2 others
...Defendants
**PUBLIC NOTICE**
The above named plaintiffs have filed suit for declaration to declare them the legal heirs of Late Sri Kunchala Lakshmi Narayana (Deceased) died on 28-04-2025, he was absolute owner and possessor of half share of west part (1/2 share) of the open plot bearing No.30 in Sy.no.214 part, admeasuring 125 Sq.yards or equivalent to 104.5 Sq.mtrs, situated at Anmagal Hayathnagar village, Hayathnagar revenue mandal, RR Dist, TS and is bounded by NORTH: 25 feet wide road, SOUTH: Plot No.60, EAST: Plot.no.30 (East part), WEST: 25 feet wide road. The above said suit is posted on 12-08-2025 for appearance. If any person or persons having any objection or claim over the above said suit scheduled property may appear through person or with pleader with relevant documents if any before the above said court at 10.30 am on 12-08-2025 or else the matter will be decided based on the material papers in the court records.
**// BY ORDER OF THE COURT//**
**MUDDAM RAMESH**
**Advocate**
H.No.4-7-170/24, Plot No.24,
Sai Padmavathi colony,
Hayathnagar,R.R.District



**BRANCH SHIFTING**

మా విలువైన కస్టమర్ల కోసం, మా
**MAHABOOB NAGAR**
బ్రాంచ్ నూతన ప్రాంగణం లోనికి
**25.10.2025** నుండి మార్చబడుతుంది. నూతన చిరునామా క్రింద ఇవ్వబడినది;

**Muthoot Finance Ltd**
Ground Floor, H No 1-6-67/3, Subash Nagar, Palasab Gutta, Near Sri Guru Raghavendra Mega Store, Railway Station Road, Telanagana Chowrasta, Mahaboob Nagar, Mahaboob Nagar District, Telangana State, Pin – 509001.
Phone No - 08542243366, 09188903066, 08138911989.
Email id: mgmah2213@muthootgroup.com

"ఏదైనా ఫిర్యాదు ఉంటే దయచేసి 0484 4804074 కు కాల్ చేయండి".

మీ నిరంతర చేయూత మరియు మద్దతును కోరుతున్నాము.

Muthoot Finance
A Muthoot M George Enterprise



**HFS** Hiranandani Financial Services

**హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: 514, దలమల్ టవర్స్, 211 ఫ్రీ ప్రెస్ జర్నల్ మార్గ్, నారిమన్ పాయింట్, ముంబయి-400021. CIN No.: U65999MH2017PTC291060

**డిమాండ్ నోటీసు**

[illegible]

| | | |
|---|---|---|
| LAN : 4375070101024965 ... | తేదీ: 23.07.2025 ... 16.07.2025 ... రూ.27,32,490/- ... 03.07.2025 | [illegible] |
| LAN : 4375070101029888 ... | తేదీ: 23.07.2025 ... రూ.36,66,556/- ... 03.07.2025 | [illegible] |

[illegible] చేయుటకు మరియు/లేదా సీలు వేయుటకు కూడా HFS సాధికారత కలిగియున్నారు. సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం తరువాత HFSకు చెల్లించబడే బకాయిలను కవర్ చేయుటకు తనఖా పెట్టిన ఆస్తుల విలువ తగినంతగా లేనట్లయితే మిగిలిన బకాయిలను రాబట్టుకొనేందుకు విడి చట్టపరమైన ప్రొసీడింగ్స్ చేపట్టే హక్కు కూడా HFS కలిగి ఉన్నారు. ఏదేని చట్టం క్రింద HFSకు లభించే అన్ని ఇతర పరిష్కారాలకు ఈ పరిష్కారం అదనంగా మరియు ఇండిపెండెంట్‌గా ఉంటుంది.
సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనేందుకు లభించే సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8)ను మరియు తదుపరి చట్టంలోని సెక్షన్ 13(13)ను గమనించవల్సిందిగా రుణగ్రహీత(ల)ను కోరడమైనది. దీని ద్వారా HFS యొక్క ముందస్తు వ్రాత పూర్వక సమ్మతి లేకుండా ఏవేని సెక్యూర్డ్ ఆస్తి(ల) అమ్మకం, లీజ్ లేదా ఇతరత్ర (సాధారణ వ్యాపార కార్యకలాపాలు కాకుండా) బదిలీ చేయుట లేదా సెక్యూర్డ్ ఆస్తి(ల)ను అమ్మకం లేదా వ్యవహారం నుండి రుణగ్రహీత(లు) నిరోధించబడినారు/నిషేధించబడినారు మరియు పైన తెలిపిన వాటిని పాటించకపోతే అది సదరు చట్టంలోని సెక్షన్ 29 క్రింద శిక్షార్హమైన నేరమవుతుంది. డిమాండ్ నోటీసు కాపీ దిగువ సంతకందారు వద్ద లభిస్తుంది మరియు రుణగ్రహీత(లు) వారు కోరుకుంటే దానిని దిగువ సంతకందారు నుండి ఏ పని రోజునైన సాధారణ కార్యాలయ పని వేళలలో పొందవచ్చును.

సం/-
అధీకృత అధికారి
హీరనందని ఫైనాన్షియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్
ప్రదేశం: సూర్యాపేట్, హైదరాబాద్, తెలంగాణ
తేది : 25.07.2025



**HDB FINANCIAL SERVICES** **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్ : శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616 .1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ - 500016.

**వేలం అమ్మకం నోటీసు సహిత ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద) (రుణగ్రహీత/సహ-దరఖాస్తుదారు/సాధారణ ప్రజానీకానికి)

హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్ యొక్క అధీకృత అధికారి అయిన ఈ క్రింది సంతకముదారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద, దిగువ తెలిపిన రుణ ఖాతాలలో బకాయిలను రాబట్టుకొనుటకు "ఎక్కడ ఎలా ఉన్నది అక్కడ అలా మరియు ఏది ఎలా ఉన్నది అది అలా" ప్రాతిపదికన దిగువ ఆస్తిని విక్రయించు హక్కుతో స్వాధీనము చేసుకున్నారు.

దరఖాస్తుదారు & సహ-దరఖాస్తుదారు పేరు మరియు చిరునామా: 1) సాయి దినేష్ ఏజెన్సీస్, డి.నెం. 11-125, సితారామపురం, మిర్యాలగూడ, నల్గొండ-508207, తెలంగాణ. మరియు 2) అకుతోట నిర్మల, డి.నెం. 11-125, సితారామపురం, మిర్యాలగూడ, నల్గొండ-508207, తెలంగాణ. 3) అకుతోట వెంకటేశ్వర్లు డి.నెం. 11-125, సితారామపురం, మిర్యాలగూడ, నల్గొండ-508207, తెలంగాణ.
రుణ ఖాతా నెం. 8907381, 15028468, రావలసిన బకాయి మొత్తం: 09.02.2024 నాటికి రూ.58,31,164.49 [illegible]

| రిజర్వ్ ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేదీ & సమయం | బయానా జమకు చివరి తేదీ & సమయం |
|---|---|---|---|---|
| రూ.97,83,315 | రూ.9,78,331/- | రూ.1,00,000/- | 28.08.2025 [illegible] | 27.08.2025 సా.06.00 గం.ల వరకు |

వేలంకి-సహిత-వేలం అమ్మకం నియమ నిబంధనలు: [illegible] https://www.bankeauctions.com [illegible] sales@bankeauctions.com, 7291981129 [illegible]

ప్రదేశం: హైదరాబాద్, తేది: 24.07.2025
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్



**HDB FINANCIAL SERVICES** **హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్**

రిజిస్టర్డ్ ఆఫీస్: రాధిక, 2వ అంతస్తు, లా గార్డెన్ రోడ్, నవరంగ్‌పుర, అహ్మదాబాద్-09.
బ్రాంచ్ ఆఫీస్: మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్, చిరునామా: శ్రీ బాలాజీ పిఎస్ఆర్ టవర్, 1వ అంతస్తు, ఇ.నెం. 1-8-616 .1, ప్రకాష్ నగర్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

**ఇ-వేలం అమ్మకపు ప్రకటన**
(SARFAESI యాక్ట్, 2002లోని రూల్ 9(1)తో చదువబడు రూల్ 8(6) క్రింద)

[illegible]

| రిజర్వ్ ధర | బయానా | బిడ్డు పెంపుదల మొత్తం | వేలం తేదీ & సమయం | బయానా జమకు చివరి తేదీ & సమయం |
|---|---|---|---|---|
| రూ.40,56,946/- | రూ.4,05,695/- | రూ.1,00,000/- | 03/09/2025 ఉ.11.00 గం.ల నుండి మ.12.00 గం.ల వరకు | 02/09/2025 సా.6.00 గం.ల వరకు |

వేలంకి-సహిత-వేలం అమ్మకం నియమనిబంధనలు: [illegible] https://www.bankeauctions.com [illegible]


ప్రదేశం: హైదరాబాద్, తేది: 24/07/2025
సం/- అధీకృత అధికారి, మెస్సర్స్ హెచ్‌డిబి ఫైనాన్షియల్ సర్వీసెస్ లిమిటెడ్




## మేడిగడ్డ వద్ద పెరుగుతున్న నీటిమట్టం


**మహాదేవపూర్ జిల్లా 24, ( నినాదం):** రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాలకు మేడిగడ్డ బ్యారేజ్ వద్ద క్రమంగా నీటిమట్టం పెరుగుతుంది. గురువారం ఇరిగేషన్ శాఖ అధికారులు తెలిపిన వివరాల ప్రకారం 2,30,890 క్యూసెక్కుల వరద నీరు బ్యారేజ్ లోకి వస్తుందని అదే స్థాయిలో 85 గేట్లు ఎత్తి నీటిని దిగువకు వదులుతున్నట్లు వారు తెలిపారు.

## శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రత్యేక పూజలు



**మహాదేవపూర్ జులై 24,( నినాదం):** పవిత్ర పుణ్యక్షేత్రమైన కాలేశ్వరం క్షేత్రంలోని శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామికి జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రధాన న్యాయమూర్తి సిహెచ్ రమేష్ బాబు గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయనకు ఆలయ పూజారులు పూర్ణకుంభ స్వాగతం పలికారు. శ్రీ కాళే శ్వర ముక్తేశ్వర స్వామికి అభిషేకం, శుభానంద దేవి ఆలయం లో అర్చనచేశారు.అనంతరం స్వామి వారి శేష వస్త్రాలతో సన్మానించి తీర్థప్రసాదాలు అందించి మహాదాశీర్వాదాన్ని అందించారు.

## విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందించాలి



**కమలాపూర్:** కమలాపూర్ మండలంలోని అంబాల గ్రామంలోగల ఎస్సీ హాస్టల్ ను గురువారం మండల అభివృద్ధి అధికారి జి బాబు ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందించే ఆహార పదార్థాలు, బియ్యం, కూరగాయల నాణ్యతను పరిశీలించారు. అదేవిధంగా వసతి గృహంలోని గదులను, పరిసర ప్రాంతాల పరిశుభ్రతను పరిశీలించారు.వసతి గృహం పరిసరాల పరిశుభ్రత పాటించాలని, విద్యార్థులకు అందిస్తున్న భోజనం నాణ్యతను మెరుగుపరచాలని సిబ్బందికి సూచించారు.విద్యార్థులకు అందించే మెనూను ప్రతి రోజు కచ్చితంగా పాటించాలని, విద్యార్థులకు వేడి వేడిగా, తాజాగా ఉండేలా చూడి చూడాలని అన్నారు. ఆహార నాణ్యతను మెరుగుపరిచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని హాస్టల్ వార్డెన్ కు సూచించారు. విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించ డానికి కట్టుబడి ఉన్నామని, ఈ దిశగా అందరూ కృషి చేయాలని అన్నారు.

# ప్రభుత్వ ఆసుపత్రులలో సాధారణ ప్రసవాలను పెంచాలి

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి

**నల్లగొండ ప్రతినిధి జులై 24 (నినాదం)**

ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాల ద్వారా సాధారణ ప్రసవాలను పెంచాలని జిల్లా కలెక్టర్ జిల్లా త్రిపాఠి అన్నారు. గురువారం ఆమె శాలిగౌరారం మండల కేంద్రంలో వివిధ ప్రభుత్వ సంస్థలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి వైద్యులు, సిబ్బందితో మాట్లాడారు. ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం ద్వారా అందిస్తున్న సేవల పట్ల ఆమె సంతృప్తి వ్యక్తం చేశారు. పీహెచ్ సిల లో ప్రసవాల సంఖ్య పెంచాలని, ముఖ్యంగా సాధారణ ప్రసవాలు నిర్వహించాలని, వర్షాలు వస్తున్నందున సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో భాగంగా 70% లోపు గ్రౌండింగ్ ఉన్న చోట వేగవంతం చేసి 3 రోజుల్లో పురోగతి తీసుకువచ్చేలా చూడాలని ఆదేశించారు. మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాన్ని తనిఖీ చేసి గోదాంలో ఉన్న స్టాకును, విక్రయాలను రిజిస్టర్లను, బిల్లులు, రసీదులు




పరిశీలించారు. అనంతరం ఎంపీడీవో కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్లు, ప్రధానమంత్రి ఆవాస్ యోజన, వనమహోత్సవం తదితర అంశాలపై సమీక్షించారు. కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి తరగతి గదుల్లోకి వెళ్లి విద్యార్థుల విద్యా సామర్థ్యాలను పరిశీలించారు. తరగతి గదులు, టాయిలెట్ల మరమ్మతుకు అంచనాలను పంపించాలని ఆదేశించారు. అదేవిధంగా ఎంపీడీవో కార్యాలయంలో విద్యుత్ మరమ్మతులకు గాను అవసరమైన నిధులు మంజూరు చేస్తామని తెలిపారు. నల్గొండ ఆర్డిఓ వై అశోక్ రెడ్డి, గృహ నిర్మాణ శాఖ పిడి రాజ్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్, స్థానిక అధికారులు, తదితరులు ఉన్నారు.

# కార్మికుడి కుటుంబానికి అండగా నిలిచిన ఎమ్మెల్యే జిఎంఆర్

## అగర్వాల్ పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందిన కార్మికుడికి 55 లక్షల రూపాయల నష్టపరిహారం అందించిన : ఎమ్మెల్యే

## యాజమాన్యంతో చర్చించి మెరుగైన నష్టపరిహారం



**జిన్నారం జూలై 24 (నినాదం):** కార్మిక రంగం నుండి రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కార్మిక రంగానికి అండగా నిలుస్తూ వారి కష్టనష్టాల్లో ముందుంటున్నారు. తాజాగా బీహార్ రాష్ట్రానికి చెందిన సురేష్ సింగ్ యాదవ్ (34) పటాన్ చెరు డివిజన్ పరిధిలోని అగర్వాల్ రబ్బర్స్ పరిశ్రమలో గత 12 సంవత్సరాలుగా కాంట్రాక్ట్ కార్మికుడిగా విధులు నిర్వర్తిస్తున్నాడు. ఈ నేపథ్యంలో గురువారం మధ్యాహ్నం పరిశ్రమలో ప్రమాదవశాత్తు మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ యాజమాన్యాన్ని సంప్రదించగా నామమాత్రపు నష్టపరిహారం చెల్లిస్తామని సమాధానం ఇచ్చారు. ఈ విషయాన్ని స్థానిక కార్మిక నాయకులు ఎమ్మెల్యే జిఎంఆర్ దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఎమ్మెల్యే జిఎంఆర్ కంపెనీ ఎండి అమిత్ అగర్వాల్ తో చర్చించారు. మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి 55 లక్షల రూపాయలతో పాటు అంత్యక్రియల ఖర్చు నిమిత్తం లక్ష రూపాయలు అందించేలా యాజమాన్యాన్ని ఒప్పించారు. అనంతరం బంధువుల సమక్షంలో పరిశ్రమ ప్రతినిధులతో అంగీకార పత్రాన్ని అందించారు. రెండు రోజుల్లో నష్టపరిహారానికి సంబంధించిన పూర్తి డబ్బులు అందిస్తామని యాజమాన్యం హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు. సేఫ్టీ నిబంధనలు పాటించకుండా పరిశ్రమల యాజమాన్యాలు కార్మికుల జీవితాలను ప్రమాదాల్లోకి నెట్టి వేస్తున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని పరిశ్రమలలో పనిచేస్తున్న క్యాజువల్, కాంట్రాక్ట్ కార్మికులకు పని ప్రదేశాల వద్ద పూర్తి స్థాయి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ నిమిషాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్లనున్నట్లు తెలిపారు. ఇదిలా ఉండగా మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలు కుమారుడు ఉన్నారు. ఈ సమావేశంలో కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, చంద్ర శేఖర్, ఉత్తర భారతీయ సంక్షేమ సంఘం ప్రతినిధులు పాల్గొన్నారు.

## తూప్రాన్ తహసిల్దార్ కు ఉపాధ్యాయ సంఘాల పోరాట

# కమిటీ ఆధ్వర్యంలో మెమోరాండం అందజేత

**తూప్రాన్, (నినాదం):** అపరిష్కృతంగా ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని తూప్రాన్ మండల ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యూఎస్ పిసి) నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ, మండల తహసిల్దార్ కు మెమోరాండం అందజేశారు. ఈ సందర్భంగా యూఎస్ పి సి భాగస్వామ్య సంఘమైన టిపిటిఎఫ్ మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వెంకట్ స్వామి మరియు రమేష్ చారి మాట్లాడుతూ.. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం దశల వారిగా ఉద్యమం చేపడుతున్నట్లు తెలియజేశారు. అందులో భాగంగా నేడు తహసిల్దారు గారికి వినతిపత్రం అందజేసినట్లు తెలిపారు. సత్వరమే ఉపాధ్యాయుల బదిలీలు నిర్వహించి జిహెచ్ఎం మరియు పిఎస్ హెచ్ఎం, స్కూల్ అసిస్టెంట్ పోస్టులను భర్తీ చేయాలన్నారు. జీవో నెంబర్ 25 ను సవరించి ప్రతిపాఠశాలకు ఇద్దరు ఉపాధ్యాయులను నియమించాలన్నారు. 40 మంది విద్యార్థులు ఉన్న పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుని నియమించాలన్నారు. అన్ని మండలాల్లో శాశ్వత ఎంఈఓ లను నియమించాలని, కార్పొరేట్ ఆసుపత్రిలో ఉద్యోగుల ఆరోగ్య కార్డులు పనిచేసేలా చర్యలు తీసుకోవాలని, సిపిఎస్ ను వెంటనే రద్దుచేసి ఓపిఎస్ ను పునరుద్ధరించాలని, పెండింగ్ లో ఉన్న డిఏలు చెల్లించాలని మరియు పిఆర్సి ని అమలు చేయాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగ ఉపాధ్యాయులకు ఆర్థిక ప్రయోజనాలను సకాలంలో అందించాలని, 317 జీవో కారణంగా నష్టపోయిన ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని, సమగ్ర శిక్ష



కాంట్రాక్టు ఉద్యోగులకు బేసిక్ పే అమలు చేయాలని. స్థానిక పరిస్థితులకు అనుగుణంగా విద్య బోధనలో అధికారుల ఒత్తిడి లేకుండా ఉపాధ్యాయులకు స్వేచ్ఛ ఉండాలని, రెసిడెన్షియల్ పాఠశాలల టైంటేబుల్ మార్చాలని, కేజీబీవీ ఉపాధ్యాయులకు సమ్మె కాలపు వేతనం ఇవ్వాలని, బేసిక్ పే ప్రకటించాలని, మోడల్ స్కూల్ టీచర్ 010 హెడ్ కింద జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి సమస్యలను పరిష్కరించాలని లేనిపక్షంలో రాష్ట్ర శాఖ పిలుపు మేరకు ఆగస్టు 1న జిల్లా కేంద్రాలలో ధర్నా నిర్వహిస్తామని, అప్పటికి స్పందించిన పక్షంలో ఆగస్టు 23న రాష్ట్రస్థాయిలో రాష్ట్ర రాజధానిలో ఉపాధ్యాయులతో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘా ల పోరాట కమిటీ నాయకులు టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మ, జిల్లా కౌన్సిలర్లు పరమేశ్వర చారి, సుధాకర్, కిష్టయ్య, మండల ఉపాధ్యక్షులు ప్రవీణ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## భూ భారతి దరఖాస్తులను ఆన్లైన్‌లో నమోదు చేయాలి

### -అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి.



**ఖమ్మం, జూలై24(నినాదం):** భూ భారతి క్రింద భూ సమస్యల పరిష్కారానికి స్వీకరించిన దరఖాస్తుల ఆన్లైన్ నమోదు ప్రక్రియ వేగవంతం చేయాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.అదనపు కలెక్టర్ కొనిజర్ల తహసీల్దార్ కార్యాలయాన్ని గురువారం తనిఖీ చేసి, రెవెన్యూ సదస్సుల్లో స్వీకరించిన దరఖాస్తులను పరిశీలించారు. స్వీకరించిన ప్రతి దరఖాస్తు పరిష్కారానికి చర్యలు చేపట్టాలని అన్నారు. దరఖాస్తులకు సంబంధించి భూ భారతి ఆన్లైన్ పోర్టల్ లో నోటీసుల జారీ చేయాలన్నారు. భూ భారతి పోర్టల్ నియమ నిబంధనల మేరకు దరఖాస్తులపై పరిష్కార చర్యలు చేపట్టాలన్నారు. దరఖాస్తులకు నోటీసులు జారీ, ఆన్లైన్ నమోదు ప్రక్రియ పై అదనపు కలెక్టర్, అధికారులకు సూచనలు చేశారు. అదనపు కలెక్టర్ తనిఖీ సందర్భంగా కొనిజర్ల మండల తహసీల్దార్ ఎన్. అరుణ, అధికారులు, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

## పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు..

### -కారేపల్లి మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన యోగితా రాణా



**ఖమ్మం, జూలై24(నినాదం):** మోడల్ స్కూల్స్ లో చదివే పిల్లల సమగ్ర అభివృద్ధికి కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా అన్నారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ. నవీన్ నికోలస్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి గురువారం సింగరేణి మండలం, కారేపల్లి మోడల్ స్కూల్, హాస్టల్ ను ఆకస్మికంగా తనిఖీ చేసారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూలి మోడల్ స్కూల్స్ నిర్వహణలో పూర్తి పారదర్శకత ఉండాలని అన్నారు. పిల్లలను ఇంటారాక్ట్ చేస్తూ వారి సమగ్ర అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు చేతులు కడగటం వంటి వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. మోడల్ స్కూల్ పరిసరాల్లో పిచ్చి మొక్కల తొలగింపు రెగ్యులర్ గా జరగాలని అన్నారు. పీఎం శ్రీ మోడల్ స్కూల్స్ క్రింద రాష్ట్రంలో 116 పాఠశాలలు ఎంపిక చేయడం జరిగిందని అన్నారు. పీఎం శ్రీ పథకం క్రింద లైబ్రరీ గ్రాంట్స్ తో ప్రతి పాఠశాలలో గ్రంథాలయాల ఏర్పాటు, అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని, పాఠ్యాంశాలకు సంబంధించిన పుస్తకాలతో పాటు చిన్న పిల్లల నీతి కథల పుస్తకాలు, చందమామ, బాల మిత్ర వంటి మ్యాగజైన్ లు అందుబాటులో పెట్టాలని, పిల్లలకు రీడింగ్ హ్యాబిట్ పెంచాలని అన్నారు. గ్రంథాలయంలో స్టూడెంట్ రికార్డు పక్కాగా మెయింటైన్ చేయాలని, లైబ్రరీ నుంచి పుస్తకాలు తీసుకొని చదివి రిటర్న్ చేసే పద్ధతి పిల్లలకు అలవాటు చేయాలని అన్నారు.

## జాలు వారుతున్న అందాల జలపాతం



**మణుగూరు జూలై 24 (నినాదం న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలో రథం గుట్టపై జాలు వారుతున్న అందాల జలపాతం , మిరిమిట్లు కొలిపే అందాలతో సందర్శకులను ఆకర్షిస్తున్న జలపాతం. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు రథం గుడ్డపై జలపాతం ఉరుకులు పరుగులు పెడుతూ ఎత్తైన బండలు పైనుంచి భూమి పైకి పడుతూ తన అందాలను మెరిమెట్లు కొలువుతుంది. ఈ చూడ చక్కని అందాలకు ఆకర్షితులైన సందర్శకుల తాకిడి ముమ్మరంగా పెరిగిపోయింది. మానవుడు ప్రయత్నం లేకుండా సృష్టి లో అందాలజలపాతం రూపంలో భూమి పైకి రావడం కనువిందు చేస్తుంది. ఈ జలపాతాన్ని చూసేందుకు మణుగూరు చుట్టుపక్కల గ్రామాలు వందలాది మంది తరలివచ్చి జలపాతంలో తడిసి ముద్దవుతున్నారు. పచ్చని చెట్లు ఎత్తైన కొండలు మధ్యలో పక్షుల కిలకిల రాగాలతో మిళితమై ఉన్న రథము గుట్ట జలపాతం జాలువారు అందాలు వర్ణించ లేకుండా ఉన్నాయి. ఎత్తయిన పర్వతం నుండి చెట్లు శ్యామల నుండి జాలువారే జలపాతానికి పిల్లలు మహిళలు యువకులు వృద్ధులు సైతం తడిసి ముద్దవటం పలువురిని ఆశ్చర్యానికి గురిచేస్తుంది.

### నిర్దిష్ట గడువు లోగా డైట్ కళాశాల

## భవన నిర్మాణ పనులు పూర్తి చేయాలి



**ఖమ్మం, జూలై 24(నినాదం):** నిర్దిష్ట గడువులోగా డైట్ కళాశాల భవన నిర్మాణ, ఆధునికీకరణ అదనపు సదుపాయాల పనులు పూర్తి చేయాలని విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా సంబంధిత అధికారులను ఆదేశించారు. విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా విద్యా శాఖ సంచాలకులు డాక్టర్ ఈ.నవీన్ నికోలస్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి.శ్రీజ లతో కలిసి గురువారం ఖమ్మం డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ, ఆధునీకరణ అదనపు సదుపాయాల పనులను పరిశీలించారు.విద్యా శాఖ కార్యదర్శి డాక్టర్ యోగితా రాణా మాట్లాడుతూలి డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణ పనులు, ఆధునీకరణ పనులు సకాలంలో పూర్తి చేయాలని, ప్రస్తుతం చేసే పనులు చాలా కాలం వరకు ఉపయోగపడేలా ఉండాలని అన్నారు. డైట్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ భవన నిర్మాణం, ఆధునీకరణ పనుల పెండింగ్ బిల్లులు త్వరగా చెల్లింపులు పూర్తి చేయాలని అన్నారు. పనులలో నాణ్యతను పరిశీలించిన తర్వాతే పూర్తి స్థాయి బిల్లు పేమెంట్ జరుగుతుందని స్పష్టం చేశారు. అవసరమైన ఫర్నీచర్ ఏర్పాటుకు ప్రతిపాదనలు తయారు చేయాలని అన్నారు. నిర్మాణ పనులను రెండు నెలల్లో పూర్తి చేసి ప్రారంభించేలా సిద్ధం చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను అదనపు కలెక్టర్ రెగ్యులర్ గా మానిటర్ చేయాలని విద్యా శాఖ కార్యదర్శి సూచించారు.ప్లాస్టరింగ్ పనులు ప్రాధాన్యతతో పూర్తి చేయాలని అన్నారు. డైట్ కళాశాల పనులను పర్యవేక్షించే ఇంజనీరింగ్ అధికారులకు ఫీల్డ్ లెవల్ లో బయోమెట్రిక్ పెట్టాలని, ఇంజనీరింగ్ అధికారులు అదనపు కలెక్టర్ కు రిపోర్ట్ చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డైరెక్టర్ రాజీవ్, ఆర్.జె.డి. సత్యనారాయణ రెడ్డి, జెడిఎస్ మదన్ మోహన్, సమగ్ర శిక్ష జెడి వెంకట నర్సమ్మ, కెజిబివి రాష్ట్ర కో ఆర్డినేటర్ డాక్టర్ హెచ్. హరీష్, మోడల్ స్కూల్స్ రాష్ట్ర ఏ.ఎం.ఓ. బిడిఆర్ఎస్ మంజరి,సి.ఎస్.ఎఫ్. అసోసియేట్ డైరెక్టర్ జి.సురేష్, పి - జామ్ కో ఫౌండర్ ప్రాంజలి పాఠక్, స్టేట్ జిసిడిఓ. శిరీష, ఈడబ్ల్యుఐడిసి షఫీమియా, జిల్లా విద్యా శాఖ అధికారి సత్యనారాయణ, ప్లానింగ్ కో ఆర్డినేటర్ రామకృష్ణ, సీఎంఓ రాజశేఖర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పివైఎల్ జిల్లా అధ్యక్షుడిగా పూనెం మంగయ్య ఎన్నిక



**గుండాల జులై 24(నినాదం):** ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ కౌన్సిల్ మంగళవారం పాల్వంచ పట్టణంలోని వరలక్ష్మి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ జనరల్ కౌన్సిల్లో గుండాల మండలం నడిమిగూడెం గ్రామానికి చెందిన పూనెం మంగయ్యను ప్రగతిశీల యువజన సంఘం యొక్క జిల్లా అధ్యక్షుడి గా ప్రతినిధులు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా పూనెం మంగయ్య మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో విఫలమవుతున్నాయని అన్నారు. రాష్ట్రంలో 40 శాతానికి పైన ఉన్నటువంటి యువత ఉద్యోగ ఉపాధ అవకాశాలు లేక ఇబ్బందులు పడుతుంటే రాష్ట్ర ప్రభుత్వం మాత్రం నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తుందని వారు అన్నారు. ఎంతోమంది యువకులు ఉన్నతమైనటువంటి విద్యను అభ్యసించి నోటిఫికేషన్ల కోసం ఎదురు చూస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. అలాగే వైద్యం పేదవారికి అందని ద్రాక్షలా ఉందని వర్షాకాలం సంభవించడంతో అనేక వ్యాధుల బారిన పడి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ప్రభుత్వ ఆసుపత్రులను బలోపేతం చేస్తూ అన్ని సౌకర్యాలు పేద ప్రజలకు కల్పించాలని వారు కోరారు. ఈనెల 27న హైదరాబాద్ పట్టణంలో జరిగే పివైఎల్ రాష్ట్ర జనరల్ కౌన్సిల్ జయప్రదం చేయాలని యువతకు పిలుపునిచ్చారు.

## వికలాంగుల పెన్షన్లు 13 లోపు పెంచాలి



**ఖమ్మం,జులై 24(నినాదం):** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకారం వికలాంగుల పెన్షన్లు పెంచాలని ఎమ్మార్పీఎస్ వస్థాపకుడు మందకృష్ణ మాదిగ అన్నారు. గురువారం విహెచ్పిఎస్ జిల్లా అధ్యక్షుడు బొజ్జ జీవరత్నం అధ్యక్షతన స్థానిక టీఎన్జీవో ఫంక్షన్ హాల్లో వికలాంగులకు 6000 రూపాయలు పెంచాలని, చేయూత పెన్షన్ దారులకు 4000 రూపాయలు పెంచాలని ప్రధాన డిమాండ్తో పెద్ద ఎత్తున వేలాదిమందితో చేయూత పెన్షన్దారుల సన్నాహక మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన మందకృష్ణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కాంగ్రెస్ ప్రభుత్వం తన ఎన్నికల మేనిఫెస్టోలో మేము అధికారంలోకి రాగానే వికలాంగులకు 6000 రూపాయలు పెన్షన్ ఇస్తామని, వృద్ధులు వితంతువులకు, నేత గీత, బీడీ కార్మికులకు సమస్త ఆసరా, చేయూత పెన్షన్ దారులకు, 4000 రూపాయలు ఇస్తానని నమ్మబలికి అధికారంలోకి రాగానే ఎన్నికల మేనిఫెస్టోని తుంగలో తొక్కి సమస్త చేయూత పెన్షన్ దారులని నట్టేట ముంచారని తెలియజేశారు.... తెలంగాణ రాష్ట్రంలో తక్షణమే పెన్షన్ల పెంపు విషయమై మాట ఇచ్చి అధికారంలోకి వచ్చా రో తక్షణమే పెన్షన్ పెంచాలని లేకపోతే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు ఆగస్టు 13 లోపు వికలాంగులకు, సమస్త చేయూత పెన్షన్ దారులకు పెన్షన్ పెంచకపోతే ఆగస్టు 13న లక్షలాదిమంది వికలాంగులు, చేయూత పెన్షన్దారుల మహా గర్జన హైదరాబాద్ ఎల్బి స్టేడియంలో నిర్వహిస్తామని అందుకు ఖమ్మం జిల్లాలో ఉన్న చేయూత పెన్షన్దారుల మొత్తం సిద్ధపడి హైదరాబాద్ కు తరలిరావాలని వారి పిలుపునిచ్చా ఈ రోజు జరిగిన చేయూత పెన్షన్ దారుల సన్నాక మహాసభ వేలాది మందితో జరిగిందని ఇక్కడికి రావడానికి కష్టపడి పని చేసిన ఎం ఎస్ పి, ఎం ఆర్ పి ఎస్, వి హెచ్ పి ఎస్ నాయకత్వానికి మందకృష్ణ మాదిగ అభినందనలు తెలియజేశారు.

## ఖమ్మంలో కొలువుతీరనున్న కలియుగ దైవం



**ఖమ్మం,జులై 24(నినాదం):** ఖమ్మం నగరంలో త్వరలో కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణానికి సన్నాలు చేస్తున్నారు. టిటిడి చైర్మన్ బి.ఆర్ నాయుడుకు ఖమ్మం నగరంలో ఆలయ నిర్మాణానికి రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రతిపాదన చేశారు. దీనిలో భాగంగా గురువారం వేంకటేశ్వర స్వామి ఆలయం నిర్మాణం.. భారీ కళ్యాణ మండపం నిర్మాణం కు ఖమ్మం నియోజకవర్గ పరిధిలోని అల్లిపురం, రఘునాధపాలెం గ్రామంలో ఉన్న ప్రభుత్వ భూములను పరిశీలన చేసిన ఆలయ స్థపతి రవి కాంత్ బృందం. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా అభివృద్ధిలో నాలుగు దశాబ్దాలుగా భద్రాద్రి శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి ఆశీస్సులు తో ప్రజాసేవ చేస్తానని అన్నారు. ప్రజల ఆశీస్సులతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారామ ప్రాజెక్ట్.,ఎన్టీఆర్ వరద కాలువ...భక్త రామదాసు లిఫ్ట్... మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్ట్ లతో భూములు సస్య శ్యామలం అవుతాయని అన్నారు. అదేవిధంగా జాతీయ రహదారులు తో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రగతి బాటలు వేస్తున్నాయని అన్నారు. జిల్లాలోఆయిల్ పామ్ సాగు విస్తరణ తో లక్షలాది రైతుల కుటుంబాల్లో సంతోషం నింపేలా బాటలు పడుతున్నాయని అన్నారు.ఖమ్మం నగరానికి మున్నేరు పై హై లెవల్ బ్రిడ్జి లతో పాటు, ఖమ్మం నగరానికి ఐకాన్ గా ముందు తరాలకు గుర్తుండేలా టీ.టీ. డీ ఆధ్వర్యంలో శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ నిర్మాణం కు శ్రీకారం చుట్టబోతున్నామని అన్నారు.

### 16న ఇందూరు మీదుగా

## భారత్ గౌరవ్ ప్రత్యేక రైలు యాత్ర ప్రారంభం



**నిజామాబాద్ ప్రతినిధి, జులై 24 (నినాదం) :** ఇందూరు మీదుగా ఆగస్టు 16న భారత్ గౌరవ్ ప్రత్యేక యాత్ర రైలు ప్రారంభమవుతుందని ఐఆర్సీటిసి టూర్ అసిస్టెంట్ మేనేజర్ పి.వి.వెంకటేశ్ తెలిపారు. నగరంలోని రైల్వే స్టేషన్లో గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆగస్టు 16న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి భారత్ గౌరవ్ స్పెషల్ టూరిస్ట్ ట్రైన్ పంచ జ్యోతిర్లింగ దర్శన్ యాత్ర ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ప్యాకేజీని బక్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ యాత్రలో మహా కాళేశ్వర్, ఓంకారేశ్వర్ , త్రయంభకేశ్వర్, భీమశంకర్, గ్రివనేశ్వర్, పంచ జ్యోతిర్లింగ దర్శనంతో పాటు అంబేద్కర్ దీక్షా భూమి, జన్మభూమి కూడా దర్శించుకోవచ్చని తెలిపారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి మధ్యాహ్నం 2గంటలకు ప్రారంభమై కామారెడ్డి, నిజామాబాద్, ధర్మాబాద్, ముథ్కేడ్,నాందేడ్, పూర్ణా మీదుగా ఉజ్జయని చేరుతుందని తెలిపారు. ఈ ప్రత్యేక ట్రైన్ యాత్రలో ఛార్జీలు పెద్దలకు ఒక్కరికి స్లీపర్ రూ.14,700, 3ఏసి రూ.22.900లు, 2ఏసి రూ.22,900 చొప్పున ఉంటుందని ఆయన వెల్లడించారు. ఈ యాత్ర ప్యాకేజీలో ప్రయాణంలో రోజు మూడు పూటలా భోజన వసతి, రవాణా సౌకర్యాలు , ప్రతి కోచ్ లో ఐఆర్సిటి సిబ్బంది అందుబాటులో ఉంటారని తెలిపారు. ఈ ప్రత్యేక గౌరవ్ రైల్ యాత్ర ప్రయాణానికి సంబందించి ఇతర సమాచారం కోసం97013 60701, 92810 030711 ఫోన్ నంబర్లను సంప్రదించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో నరేష్ బాబు ఓర్సు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఏమిటీ దుష్ప్రచారం.. ఎందుకింత కక్ష

### ఆంజనేయులుపై అసత్య ఆరోపణలు ఎందుకోసం.. మొగళ్ళపల్లి ఇసుక క్వారీ సొసైటీ మహిళల ఆవేదన







**భద్రాద్రి కొత్తగూడెం ప్రతినిధి (నినాదం):** మొగళ్ళపల్లి, చింతకుంట ఇసుక ర్యాంపులపై కొంతమంది పనిగట్టుకొని తప్పుడు రాతలు రాస్తూ దుష్ప్రచారం చేస్తున్నారని మొగళ్ళపల్లి పంచాయతీ పరిధిలోని భూమిపుత్ర ట్రైబల్ ఇసుక క్వారీ కమిటీ సభ్యులు ఆరోపించారు. భూమిపుత్ర ఇసుక ర్యాంపు కమిటీ అధ్యక్షురాలు వర్సా వరలక్ష్మి, ఉపాధ్యక్షురాలు శ్యామల ధనలక్ష్మి, కార్యదర్శి సబకా మంగ వేణి, డైరెక్టర్లు సులోచన, సోయం ధనమ్మసహా కమిటీ సభ్యులు గురువారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తమ రెండు ఇసుక ర్యాంపులు సక్రమంగా నడవకుండా మీడియా పేరుతో కొంతమంది బయట ప్రాంతాల నుంచి వచ్చి రేజింగ్ కాంట్రాక్టర్పై అక్కసుతో అవాస్తవాలు రాసి అల్లరిపాలు చేస్తున్నారని వాపోయారు. పంటలు సరిగా పండక, పండిన పంటలకు గిట్టుబాటు ధరలురాక ఆర్థిక కష్టాలు ఎదుర్కొంటున్న రైతులు, వ్యవసాయ కూలీల కుటుంబాలను ఇసుక ర్యాంపులే ఆదుకుంటున్నాయని తెలిపారు. ఉపాధి అవకాశాలుగా ఉన్న తమ ర్యాంపులపై కక్ష గట్టినట్లు అబద్ధాల రాతలు రాసి అధికారులను తప్పదోవ పట్టిస్తే ఏమి వస్తుందన్నారు. రేజింగ్ కాంట్రాక్టర్ కొత్తపల్లి రామాంజనేయులుసహా వారి పార్టనర్స్ తమకు అన్నివిధాల అండగా నిలిచి వ్యాపారం చేయిస్తూ లాభాల బాటలో నడిపిస్తున్నారని వెల్లడించారు. వారు ఆదివాసీలను మోసం చేస్తున్నారని ఆరోపించడంలో అర్థంలేదన్నారు. తమ ఇసుక ర్యాంపుల రేజింగ్ కాంట్రాక్టర్స్ జోలికి వచ్చినా, వారిపై దుష్ప్రచారం చేసినా కమిటీ చూస్తూ ఊరుకోదన్నారు. ఆంజనేయులు నాయకత్వంలోని రేజింగ్ టీమ్ సంపూర్ణ సహకారం వల్లనే తామంతా డబ్బులు సంపాదించుకొని ఆర్థికంగా బలపడుతున్నామన్నారు. తమ ఇసుకరాంపు సొసైటీలో మొగళ్ళపల్లి, చింతకుంట, ఆనంద కాలనీల నుంచి 76 మంది సభ్యులు ఉన్నారని తెలిపారు. సుమారు 300 మంది ఇసుకరాంపుల్లో వివిధ పనులు చేస్తూ డబ్బు సంపాదిస్తున్నారని తెలిపారు. ఇసుక ర్యాంపు వల్లనే తాము ఒక్కొక్కరం వారం పది రోజుల్లో సుమారు 30 నుంచి 40 వేల రూపాయలు సంపాదిస్తున్నట్లుగా తెలిపారు. అందరం కలిసి లారీలకు పట్టా కట్టడం వల్లనే ఇప్పటివరకు సుమారుగా రెండు కోట్ల 70 లక్షల రూపాయలు సంపాదించినట్లు తెలిపారు. అంతేగాక ఇప్పటివరకు ఒక్కో కుటుంబానికి లక్ష పదివేల రూపాయల బోనస్ లభించిందని ఆనందంగా చెప్పారు. దుర్బుద్ధితో తమ రెండు ఇసుక ర్యాంపులపై చేస్తున్న అసత్య ప్రచారాలు, కల్పిత కథనాలు ఇకనైనా మానుకుంటే మంచిదని హితవు పలికారు. లేదంటే అలాంటి వారికి న్యాయపరంగా బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఎక్కడో ఉండి తప్పుడు కథనాలు రాసేవారు ర్యాంపులకు వస్తే నిజాలు, కూలీలుగా తాము పడుతున్న కష్టాలు తెలుస్తాయని చెప్పారు. సభ్యుల మధ్య చిచ్చుపెట్టే ప్రయత్నాలు మానుకుంటే మంచిదని హితవు పలికారు. ఊరి కోసం తామంతా ఉమ్మడిగానే ఉంటామని వెల్లడించారు

## జర్నలిస్టుల ప్రధాన సమస్యలను పరిష్కరిస్తాం




**వైరా జూలై 24 (నినాదం న్యూస్) :** వైరా నియోజకవర్గ కేంద్రం లో టి యు డబ్ల్యూ జే (ఐజేయూ) నాల్గవ జిల్లా మహాసభలో రాష్ట్ర ,సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి. రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు. ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా జరిగిన సభలో పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న జర్నలిస్టులకు సంబంధించి కీలకమైన మూడు ప్రధాన సమస్యలను ఒక్కొక్కటిగా కొద్దిరోజుల్లో పరిష్కారం చేస్తామని అన్నారు రాష్ట్రవ్యాప్తంగా త్వరలోనే జర్నలిస్ట్ లకు కొత్త అక్రిడేషన్లు ఇస్తామని వచ్చేవారంలో అక్రిడేషన్ కార్డుల మంజూరు విషయంలో యూనియన్ నాయకులతో చర్చించి ఫైనల్ చేస్తాం అన్నారు. అక్రిడేషన్ కార్డులు ఇచ్చిన తర్వాత వెంటనే హెల్త్ కార్డు లు ఇళ్ల స్థలాలకు సంబంధించి సుప్రీం కోర్టులో ఉన్నందువల్ల న్యాయ నిపుణులతో చర్చించి ఎలాంటి ఆటంకం కలగకుండా ఇళ్ల స్థలాలు పంపిణీ చేస్తామని అన్నారు. జర్నలిస్టుల సంక్షేమమే మా ప్రభుత్వ ధ్యేయం అని అన్నారు. జర్నలిస్టులకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సంక్షేమ కోసం పని చేస్తుందని అన్నారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం కోసం కృషి చేస్తానని జర్నలిస్టులో రాసి వార్తలు వలన ప్రజా సమస్యల పరిష్కారం అవుతున్నాయని ఆయన అన్నారు. ప్రజాహితం కోసం పని చేసేటప్పుడు కొంత ఇబ్బంది ఉంటుంది అయినా సరే వాటికి భరించక తప్పదని ఆయన అన్నారు. రాజకీయాల్లో నాకు సంతృప్తి ఉంది తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు వల్లనే నేను రాజకీయాల్లోకి వచ్చాను జిల్లా అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తానని ఆయన అన్నారు. నేను సీఎంల తో దెబ్బలాడి అభివృద్ధి చేస్తాను అని అన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సీతారాం ప్రాజెక్టు ద్వారా సాగునీరు అందించి లక్షలాది ఎకరాలు సాగులోకి తీసుకొస్తానని అన్నారు. ఇంకా జిల్లాలో ఉన్నటువంటి సమస్యలను పరిష్కరిస్తానని తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ.కాంగ్రెస్ పార్టీ ఇప్పుడు ఎప్పుడు జర్నలిస్టుల సంక్షేమం కోసం పనిచేస్తుందని గతంలో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో. హైదరాబాదులో ఇళ్ల స్థలాలుఇచ్చింది కాంగ్రెస్ ప్రభుత్వమే గుర్తు చేశారు. గత ప్రభుత్వం ఈ పదేళ్లలో మీడియాని వాడుకుంది కానీ వాళ్ల సంక్షేమానికి ఈసెంతైనా మేలు చేయకపోగా కీడు ఎక్కువగా చేసిందని కానీ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు జర్నలిస్టుల కోసం వారి సంక్షేమ కోసం పని చేస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యూ జే ఐ జే యు యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాం నారాయణ. జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర్లు రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు తదితర జర్నలిస్టులు పాల్గొన్నారు.

### మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**మిర్యాలగూడ, జూలై జూలై 24( నినాదం):** మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ గురువారం మిర్యాలగూడ సబ్ కలెక్టరేట్ పరిపాలన అధికారి శ్రీనివాస్ శర్మకు ఏఐటీయూసీ అనుబంధ వర్కర్ యూనియన్ వినతి పత్రం అందజేశారు.



### ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

## హామీ నిలబెట్టుకోవాలి

**నిజామాబాద్ ప్రతినిధి,జులై 24 (నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి రాగానే నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందజేస్తామని నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లతో పాటు డబుల్ ఇండ్లు మరమ్మతు చేసి పంపిణి చేస్తామని సిఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని చేయకపోతే నిరుపేద లబ్ధిదారులతో కలిసి నిరాహార దీక్షకు దిగుతామని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ ప్రభుత్వానికి డెడ్ లైన్ విధించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో గురువారం నిర్వహించిన పత్రిక విలేకరుల సమావేశంలో అర్బన్ శాసనసభ్యుడు ధన్ పాల్ సూర్యనారాయణ మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యంగా హౌసింగ్ మంత్రి పొంగులేటి వైఖరి దున్నపోతు మీద వర్షం పడ్డట్టు ఉందని ఏద్దేవా చేసారు. పొంగులేటి "మీరు సమీక్షలు మాత్రమే చేస్తారా? గరిబోనికి నిజంగా ఇల్లు ఇవ్వాలనే ఉద్దేశం ఏమైనా ఉందా అని ప్రశ్నించారు. ఎందుకంటే గత కొంతకాలంగా చూస్తుంటే, మంత్రి సమీక్షలు నిర్వహిస్తూ మాటలు కోటలు దాటుతున్నాయి కానీ చేతలు గడప దాటడం లేదని అన్నారు. అసెంబ్లీ సాక్షిగా ప్రస్థావించిన ఇందిరమ్మ ఇండ్లు, డబుల్ బెడ్ రూమ్ లకు పొంగులేటి ఇచ్చిన హామీలను గుర్తు చేసారు. గత ఏడాది కలెక్టర్, అధికారులతో సమీక్ష చేసి "దసరాకే ఇళ్లు ఇస్తాం" అన్నారు. అయితే ఇప్పుడు గడువు దాటి మరో దసరా దాటుతోందని అయినా నిరుపేదల ఎదురుచూపులు తప్పడంలేదని ఇళ్లకు మాత్రం మోక్షం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు "ఏటా 3,500 ఇళ్లు" ఇస్తామని చెప్పారని, ప్రభుత్వం ఏర్పడి దాదాపు రెండు సంవత్సరాలు అవుతుందని ఎన్ని ఇందిరమ్మ ఇండ్లకు గృహప్రవేశాలు జరిగాయో సమాధానం చెప్పాలని అన్నారు. ప్రభుత్వం "సొంత జాగా ఉన్నవాళ్లకే ఇల్లు" అంటున్నారు. అర్బన్ ఏరియాలో ఒక కార్మికుడికి, ఒక ఆటో డ్రైవర్‌కి గజం జాగా దొరుకుతుందా? దొరకదనే విషయం ప్రభుత్వం అంగీకరించాలన్నారు. మీ పార్టీకి మిత్రపక్షమైన బిఆర్ఎస్ నేతలు, ప్రభుత్వ భూములు కబ్జా చేశారని, చివరికి చెరువులు కూడా వదిలిపెట్టలేదని, అయితే గరిబోళ్లు ఇప్పుడు గజం జాగా ఎక్కడి నుంచి తేవాలని ప్రశ్నించారు. మొదటి విడతలో జాగా ఉన్నవాళ్లతో పాటు లేనివాళ్లకు ఇళ్ళు నిర్మించి 3500 భర్తీ చేయాలన్నారు. ఇళ్లు ఇస్తే %-% రెండో విడతలో జాగా లేని అర్హులకు ప్రభుత్వం కట్టించి ఇళ్లు ఇవ్వాలని, ఇప్పటికే నిర్మాణం పూర్తయిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లపై ప్రభుత్వం వెంటనే స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడునెలల్లో ఇండ్ల మరమ్మతులు పూర్తి చేసి, లబ్ధిదారులను గుర్తించి కేటాయించాలని, లేకపోతే లబ్ధిదారులతో కలిసి తాను ఉద్యమానికి దిగుతామని అన్నారు.

## క్వాంటం వాలీలో కూపీఐఏఐ భాగస్వామ్యం

**అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటు**

**చంద్రబాబుతో సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం**


**అమరావతిలో ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటుకు చంద్రబాబు సూచన**



**అమరావతి, జులై 24(నినాదం):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అమరావతి క్వాంటం వాలీలో క్యూపిఐఏఐ భాగస్వామ్యం కానుంది. నేషనల్ క్వాంటం మిషన్‌లో భాగంగా దేశంలోనే తొలిసారిగా అమరావతిలో ఏర్పాటు చేస్తున్న క్వాంటం వ్యాలీలో క్యూపిఐఏఐ కూడా భాగస్వామ్యం వహించనుంది. దీనిలో అధునాతన 8 క్యూబిట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకు వచ్చింది. ఈ క్రమంలో అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు చేయాలని సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అధికారులకు సూచించారు. సిఎం చంద్రబాబుతో క్యూపిఐఏఐ సంస్థ వ్యవస్థాపకుడు నాగేంద్ర నాగరాజన్ సమావేశం అయ్యారు. అమరా వతిలో ఏర్పాటు- చేస్తున్న క్వాంటం వ్యాలీ క్యూపిఐఏఐ సంస్థ భాగస్వామ్యం అయ్యారు. విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని, అమరావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని అధికారులకు సిఎం ఆదేశాలిచ్చారు. అధునాతన 8 క్యూబినేట్ క్వాంటం కంప్యూటర్ ఏర్పాటుకు క్యూపిఐఏఐ సంస్థ ముందుకొచ్చిందని చంద్ర బాబు తెలియజేశారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆ సంస్థ వ్యవ స్థాపకులు నాగేంద్ర నాగరాజన్‌తో చర్చించారు. ప్రజల ప్రయోజనాల కోసం ఉపకరించే ఆవిష్కరణలు, అలాగే, విద్యార్థుల పరిశోధనలకు ఉపయోగపడేలా ఈ కేంద్రాన్ని ఏర్పాటు- చేయాలని సిఎం అన్నారు. దీనితో పాటు- అమ రావతిలో సెంటర్ ఆఫ్ ఎక్స్ లెన్స్ కేంద్రాన్ని కూడా ఏర్పాటు- చేయాలని ముఖ్యమంత్రి క్యూపిఐఏఐను కోరారు. తద్వారా విద్యార్థులు, పరిశోధకులు, స్టార్టప్‌లు క్వాంటం అల్గారిథంలు, అప్లికేషన్‌లను రూపొందించుకునేందుకు అవకాశం ఏర్పడుతుందని ముఖ్యమంత్రి అభిప్రాయం వ్యక్తం చేశారు. రాష్ట్రం లో వివిధ పంటల సాగులో కచ్చితత్వం, తెగుళ్లకు సంబంధించిన అంశాలను అంచనా వేసేందుకు క్వాంటం కంప్యూటింగ్ ఉపకరించాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. అదే సమయంలో వ్యవసాయ ఉత్పత్తి పెరిగేలా సూచనలు, సలహాలను సకాలంలో ఇవ్వటం ద్వారా రైతుల ఆదాయాలను మెరుగు పడేందుకు ఈ సాంకేతికత దోహద పడాలని సీఎం పేర్కొన్నారు. రాష్ట్రంలో నీటి వనరులను సమర్థంగా నిర్వహించేందుకు వీలుగా క్వాంటం టెక్నాలజీని వాడాలన్నారు. వ్యాధుల నిర్ధారణ, మెడికల్ లాజిస్టిక్స్ తదితర అంశాల్లోనూ క్వాంటం సిమ్యులేషన్‌ను సమర్థంగా వినియోగించవచ్చని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. యువతకు నైపుణ్యాలను కల్పించే అంశంలోనూ క్వాంటం టెక్నాలజీ సహకారాన్ని తీసుకునేలా ప్రభుత్వం యోచన చేస్తోంది. క్వాంటం లాంటి ఆధునిక సాంకేతికత ద్వారా సామాన్య ప్రజల సామాజిక, ఆర్థిక పరిస్థితుల్ని మెరుగు పర్చేలా ప్రభుత్వం కార్యాచరణ చేస్తోంది. విద్య, పరిశోధన, ఇన్నోవేషన్ రంగాల్లో డీప్ -టె-క్ ద్వారా సమాజానికి విస్తృత ప్రయోజనాలు కల్పించటమే లక్ష్యంగా క్యూపిఐఏఐ, నేషనల్ క్వాంటం మిషన్, అమరావతి క్వాంటం వ్యాలీ పనిచేస్తుందని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టం చేశారు.

## 26 నుంచి సింగపూర్ పర్యటనకు చంద్రబాబు

**పెట్టుబడులే లక్ష్యంగా సీఎం పర్యటన**



**అమరావతి,జులై 24(నినాదం):** ఆంధ్రప్రదేశ్‌కు పెట్టుబడులను ఆకర్షించ టమే లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సింగపూర్ లో పర్య టించనున్నారు. ఈ నెల 26 నుంచి 31 తేదీ వరకు 6 రోజుల పాటు- ఆయన ఆ దేశంలో పర్యటించి వివిధ సంస్థల ప్రతినిధులు, యాజమాన్యాలు, ప్రముఖులు, పారిశ్రామిక వేత్తలతో భేటీ కానున్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత బ్రాండ్ ఏపీని ... సిఎం...రెండో విదేశీ పర్యటనగా సింగపూర్ కు వెళుతున్నారు. బ్రాండ్ ఏపీ ప్రమోషన్ తో రాష్ట్రానికి పెట్టు-బడులను సాధించేందుకు ఈ పర్యటనను వేదిక చేసుకోనున్నారు. ప్రభుత్వం తీసుకు వచ్చిన నూతన పారిశ్రామిక పాలసీలు, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్ విధానాలను వివరించి పెట్టు-బడులను ఆహ్వానించనున్నారు. పోర్టులు, ఎయిర్ పోర్టులు, హైవేలు, హార్బర్లు, భూముల లభ్యత, కనెక్టివిటీ- 1053 కి.మీ. తీర ప్రాంతం, నిపుణులైన మానవ వనరుల గురించి వివరించను న్నారు. అలాగే పారిశ్రామిక వేత్తలను పెట్టు-బడులు పెట్టాల్సిందిగా కోరను న్నారు. 6 రోజుల పర్యటనలో సీఈఓలు, కంపెనీల ప్రతినిధులతో భేటీ- కాను న్నారు. మొదటి రోజు సింగపూర్ సహా పరిసర దేశాల్లో నివసిస్తున్న ప్రవా సాంధ్రుల సంఘం నిర్వహించే తెలుగు డయాస్పోరా సమావేశంలో ముఖ్య మంత్రి పాల్గొననున్నారు. ఏపీలో పెట్టుబడులకు ఆయా దేశాల వారిని ఆహ్వానిం చనున్నారు. పేదరిక నిర్మూలనకు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన P4 కార్యక్రమంలో భాగ స్వాములు కావాలని సింగపూర్ లో పారిశ్రామిక వేత్తలను కోరనున్నారు. పోర్టు ఆధారిత ప్రాజెక్టులు, సెమి కండక్టర్లు, ఏఐ, డేటా సెంటర్ల ఏర్పాటుకు సం బంధించిన పెట్టుబడులపై ముఖ్యమంత్రి చర్చించనున్నారు. ఈ ఏడాది నవంబరులో విశాఖలో నిర్వహించే పెట్టు-బడుల సదస్సుకు సింగపూర్ పారిశ్రామిక వేత్తలను ఆహ్వానించేందుకు గానూ ఆ దేశానికి చెందిన ప్రముఖులతోనూ ముఖ్యమంత్రి భేటీ- కానున్నారు. డిజిటల్ ఎకానమీ, ఫిన్‌టెక్‌పై నిర్వహించే బిజినెస్ రౌండ్ టేబుల్ సమావేశాల్లో కూడా ముఖ్యమంత్రి పాల్గొంటారు. అలాగే సింగపూర్‌లో నిర్వహించే బిజినెస్ రోడ్ షోకు హాజర వుతారు. ఆ దేశంలోని వివిధ మౌలిక సదుపాయాలు, లాజిస్టిక్ కేంద్రాలను కూడా సీఎం సందర్శించనున్నారు.


## హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

కార్పొరేట్ ఆఫీస్: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై 600015
CIN U65922TN2015PLC10093, www.hindujahousingfinanace.com

**అనుబంధం- IV-A (రూల్ 8 (6)కి సంబంధించిన నిబంధనను చూడండి) ఇ-వేలం సహిత అమ్మకం కొరకు పబ్లిక్ నోటీసు (అనుబంధం - IV-A) (రూల్ 8(6))**

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకపై "చట్టం") క్రింద హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHF), కార్పొరేట్ కార్యాలయం: 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట్, చెన్నై- 600 015 మరియు ప్రాంతీయ కార్యాలయం:- హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్- డోర్ నెం. 54-20-10/1ఎ, 3వ అంతస్తు, గురునానక్ కాలనీ మెయిన్ రోడ్, ఎదురుగా. ఎస్‌బిఐ బ్యాంక్, విజయవాడ, కృష్ణా జిల్లా, ఆంధ్రప్రదేశ్-520008కు తనఖా పెట్టిన స్థిరాస్తి అమ్మకం. అయితే HHF యొక్క అధీకృత అధికారి ("AO") క్రింద తెలిపిన రుణ ఖాతాలు/ప్రాస్పెక్ట్ నంబర్లలో చట్టం యొక్క సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా దిగువ ఆస్తి/లను స్వాధీనం చేసుకున్నారు. బకాయి రూ. 24,68,195/- కి సంబంధించి "ఎక్కడ ఎలా ఉన్నదో అక్కడ అలానే & అక్కడ ఏమున్నదో అదే ప్రాతిపదికన విక్రయించెదరు. వెబ్‌సైట్: www.bankeauctions.comలో అందించబడిన ఇ-వేలం ప్లాట్‌ఫారమ్ ద్వారా దిగువ సంతకందారుచే విక్రయించబడును.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/ హామీదారు(లు) | డిమాండ్ నోటీస్ తేది & మొత్తం | లాంఛనప్రాయ స్వాధీనత తేది | రిజర్వు ధర | ఆస్తి తనిఖీ తేది |
|---|---|---|---|---|---|
| 1 | 1. కె. ఈశ్వరి కృష్ణ, భర్త. కె.కృష్ణా రెడ్డి ...రుణగ్రహీత 2. కె.కృష్ణా రెడ్డి, తండ్రి కె. గంగి రెడ్డి, ...సహ-రుణగ్రహీత 3.కె.సురేష్ తండ్రి కృష్ణా రెడ్డి, ...సహ-రుణగ్రహీత 4. కె.సతీష్ కుమార్, తండ్రి కె.కృష్ణా రెడ్డి, ...సహ-రుణగ్రహీత, అందరి నివాసం: డి.నెం. 5-13, చిప్పరపల్లె, పెనుమూరు మండలం, చిత్తూరు జిల్లా, ఆంధ్రప్రదేశ్, పిన్‌కోడ్: 517126. | 29.04.2024 Rs. 22,21,490. | 14-08-2024 | Rs.28,69,080 | 25-ఆగస్టు-2025 11.00 గం.లు-14.00 గం.లు |
| | | బిడ్ పెంపుదల మొత్తం Rs. 10,000/- | రావలసిన బకాయి మొత్తం 10-07-2025 Rs. 24,68,195 | బయానా (ఇఎండి) Rs. 2,86,908 | బయానా ఆఖరి తేది: 03-సెప్టెంబర్-2025న సా.5 గం.ల వరకు ఇ-వేలం తేది /సమయం: 04-సెప్టెంబర్-2025న 11.00 గం.లు-13.00 గం.లు |

స్థిరాస్తి/సెక్యూర్డ్ ఆస్తి వివరణ: శ్రీ బాలాజీ రిజిస్ట్రేషన్ జిల్లా, తిరుపతి, పాకాల సబ్ జిల్లా, పెనుమూరు మండలం, చిప్పరాపల్లి పంచాయతీ, పెనుమూరు గ్రామ మేజర చిప్పరాపల్లి రెవెన్యూ [illegible]


[illegible]

ప్రదేశం: కర్నూల్, తేదీ: 25.07.2025 సం/- అధీకృత అధికారి, హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## టీడీపీ అధ్యక్షుడు పల్లాకు ఊరట

**విశాఖలో భవన నిర్మాణాల కూల్చివేతలో చర్యలు**

**ఆనాటి అధికారులు ఉల్లంఘనలపై సస్పెన్షన్లు**



**విశాఖపట్టణం, జులై 24(నినాదం):** టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు, గాజువాక ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్‌కు ఊరట లభించింది. గాజువాక మెయిన్ రోడ్‌లో కమర్షియల్ కాంప్లెక్స్ కూల్చివేతకు బాధ్యులపై వేటు పడింది. టౌన్ ప్లానింగ్ డిప్యూటీ డైరెక్టర్ విద్యుల్లత, జీవీఎంసీ చీఫ్ సిటీ ప్లానర్ (ప్రభుత్వానికి సరెండర్) ప్రభాకర్ రావు...నోటీసులు జారీ అయ్యాయి. ప్రత్యక్షంగా నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడినట్టు నిర్ధారణ కావడంతో అప్పటి డిప్యూటీ- సిటీ ప్లానర్ నరేందర్ రెడ్డి, ప్లానింగ్ సూపర్ వైజర్ వరప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ వినయ్ ప్రసాద్‌లను సస్పెండ్ చేస్తూ పురపాలకశాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ సురేష్ కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలోనే భవన నిర్మాణం కోసం పల్లా శ్రీనివాస్ అనుమతులు పొందారు. 2021 ఏప్రిల్ 25న అర్ధరాత్రి వేళ జీవీఎంసీ సిబ్బంది వెళ్లి భవనాన్ని కూల్చివేశారు. ఇది పూర్తిగా రాజకీయ కక్ష సాధింపు చర్యలో భాగ మేనని పల్లా శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించారు. నోటీసులు ఇవ్వకుండా, నిబంధ న లు పాటించ కుండా వ్యవహరించారని పేర్కొన్నారు. కూటమి ప్రభు త్వం అధికా రంలోకి వచ్చిన తర్వాత పల్లా శ్రీనివాస కమర్షియల్ బిల్డింగ్ కూల్చివేత ఘటనపై విచారణ జరిగింది. ఏడాది తర్వాత రాజకీయ దురుద్దేశంతో తీసుకున్న నిర్ణయాలను అమలు చేసినందుకు బాధ్యు లైన అధికారులపై వేటు పడిరది. అప్పటి జీవీఎంసీ కమిషనర్ సృజన కూడా బాధ్యవహించాల్సిందేనని పల్లా శ్రీనివాస రావు అన్నారు.


## హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

HINDUJA HOUSING FINANCE

CIN U65922TN2015PLC10093
నమోదిత కార్యాలయం: నెం. 167-169, 2వ అంతస్తు, లిటిల్ మౌంట్, సైదాపేట, చెన్నై- 600015, తమిళనాడు, భారతదేశం. www.hindujahousingfinanace.com

**అనుబంధం-4 స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు)**

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3 హిందూజా హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (HHFL) యొక్క అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ అధీకృత అధికారి రుణగ్రహీత(లు) / హామీదారు(లు)కి నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు నోటీసులో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించాలని డిమాండ్ నోటీసు(లు) జారీ చేశారు. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమైనందున, దిగువ సంతకందారుడు సెక్యూరిటీ ఇంటరెస్ట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ నియమాలు, 2002లోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (4)తో పాటు చదవబడిన నియమం 8 కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను ఉపయోగించి క్రింద వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నారని రుణగ్రహీత(లు) / హామీదారు(లు) మరియు సాధారణ ప్రజలకు తెలియజేయడమైనది. సెక్యూర్డ్ ఆస్తులను విడిపించుకొనుటకు అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి, చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలకు రుణగ్రహీత దృష్టికి తేవడమైనది. ముఖ్యంగా రుణగ్రహీతను మరియు సాధారణంగా ప్రజలును హెచ్చరించడమేమనగా ఆస్తితో వ్యవహరించవద్దని మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు HHFL వారికి దిగువ పేర్కొన్న మొత్తానికి మరియు దానిపై వడ్డీతో & ఛార్జీకి లోబడి ఉంటాయి.

| క్ర. సం. | రుణగ్రహీత(లు)/సహ-రుణగ్రహీత(లు)/హామీదారు(లు)/ రుణ ఖాతా నెం. | డిమాండ్ నోటీస్ తేదీ & మొత్తం | స్వాధీనత తేది |
|---|---|---|---|
| 1 | 1. శ్రీ సెమన్ బొగ్గవరపు ...రుణగ్రహీత 2. శ్రీమతి నళిని బొగ్గవరపు ...సహ-రుణగ్రహీత, నివాసం: డోర్ నెం: 1-170, గొట్టిపాడు, గుంటూరు, ఆంధ్ర ప్రదేశ్-522616. LAN NO. AP/VWD/VJDA/A000000740 | 03-02-2025, రూ.9,80,992/- (రూపాయలు తొమ్మిది లక్షల ఎనభై వేల తొమ్మిది వందల తొంభై రెండు మాత్రమే) | 23-07-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., చిలకలూరిపేట సబ్-డి, చిలకలూరిపేట మండలం, గొట్టిపాడు గ్రామం మరియు గ్రామ పంచాయతీ, డోర్ నెం. 1-170లో ఉన్న ఆర్ఎస్ నెం. 133 (ఎల్‌పిఎం నెం. 316), అస్సెస్‌మెంట్ నెం. 175లో ఉన్న 570 చ.అ.ల ఆర్‌సిసి దాబా భవనముతో పాటు 187 చ.గ.లు లేదా 156.35 చ.మీ.ల విస్తీర్ణము మరియు అన్ని అనుభోగ హక్కులతో పాటు యావదాస్తి. సరిహద్దులు: తూర్పు: పంచాయతీ బజార్ - 33 అడుగులు, దక్షిణం: పారెల్ల మహేష్ ఆస్తి - 51 అడుగులు, పశ్చిమం: నాగండ్ల చిన్న నరసింహారావు ఆస్తి -33 అడుగులు, ఉత్తరం: తుమ్మలగుంట భూషణం ఆస్తి 51 అడుగులు విస్తీర్ణం: 187 చ.గజాలు లేదా 56.35 చదరపు మీటర్ల స్థలం మరియు 570 చదరపు అడుగుల ఆర్‌సిసి దాబా మాత్రమే. | | |
| 2–10 | [illegible] | [illegible] | 23-07-2025 |
| 11 | 1. శ్రీ వేణుబాబు అద్దూరి ...(రుణగ్రహీత) 2. శ్రీమతి రాజేశ్వరి అద్దూరి ...(సహ-రుణగ్రహీత) నివాసం: డి.నెం:4-96, తన్నేరు వారి పాలెం, చిలకలూరిపేట చిలకలూరిపేట, ఆంధ్రప్రదేశ్- 523171. LAN NO. AP/VWD/VJDA/A000000810. | 27-02-2025, రూ.7,88,900/- (రూపాయలు ఏడు లక్షల ఎనభై ఎనిమిది వేల తొమ్మిది వందల మాత్రమే) | 23-07-2025 |
| | కల్పించబడిన ఇంటరెస్ట్‌కు సంబంధించి సెక్యూర్డ్ ఆస్తి వివరణ:- బాపట్ల జిల్లా, పర్చూర్ ఉప జిల్లా, ఇనగల్లు శివారు, తన్నీరువారిపాలెం గ్రామ పంచాయతీ, తన్నీరువారిపాలెం గ్రామం, సర్వే నం. 375/5లో, 96.11 చదరపు గజాల స్థలం. సరిహద్దులు: తూర్పు: ఇందేటికోటేశ్వరరావు ఇంటి స్థలం -20.00 అడుగులు, దక్షిణం: చౌటూరి ఏడుకొండలు ఇల్లు -43.3 అడుగులు, పశ్చిమం: పంచాయతీ బజార్ -20.00 అడుగులు, ఉత్తరం: అద్దూరి శివ కృష్ణ ఇంటి స్థలం -43.3 అడుగులు. | | |

ప్రదేశం: ఆంధ్ర ప్రదేశ్, తేది: 25.07.2025, (అధీకృత అధికారి), హిందూజ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్


## సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలకు రక్షణ

**సైబర్ సెక్యూరిటీపై అవగాహన సదస్సులు**

**టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ**

**విజయవాడ, జులై 24(నినాదం):** సైబర్ నేరగాళ్ల నుంచి ప్రజలను రక్షించేందుకు ఏపీటీఎస్ ఆధ్వర్యంలో సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలిపారు. గురువారం విజయవాడ ఆర్ అండ్ బీ బిల్డింగ్ లోని ఆంధ్రప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలోమన్నవ మాట్లాడుతూ రాష్ట్రంలో 24 గంటలూ ఐటీ- ఇన్ ఫ్రాస్టక్చర్ ను పర్యవేక్షిస్తూ ముందస్తు హెచ్చరికలు అందిస్తూ ఆంధప్రదేశ్ టెక్నాలజీ సర్వీసెస్ (ఏపీటీఎస్) కీలక భూమి పోషిస్తుందన్నారు. సైబర్ మోసాలపై ప్రజల్లో అవగాహన, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై రాష్ట్రవ్యాప్తంగా సైబర్ సెక్యూరిటీ- అవగాహన సదస్సులు నిర్వహిస్తామన్నారు. దీనివల్ల సైబర్ నేరాలకు నేరగాళ్లు ఏ విధంగా నేరాలకు పాల్పడుతున్నారు అనే విషయాలతోపాటు- మోసపోయిన అనంతరం ఎలా ఫిర్యాదు చేయాలి అనే విషయాలపై అవగాహన సదస్సుల్లో తెలియ జేస్తామన్నారు. ఇటీవల కాలంలో ప్రపంచవ్యాప్తంగా సైబర్ నేరాలు విపరీతంగా పెరిగిపోయాయని సాంకేతికత ద్వారా వీటిని అరికట్ట వలసిన అవసరం ఉందన్నారు. సైబర్ సెక్యూరిటీ రంగంపై ఆసక్తి ఉన్న గ్రాడ్యుయేషన్ పూర్తి అయిన విద్యార్థులు మరియు ఐటీ- నిపుణులకు శిక్షణ కోసం రాష్ట్రస్థాయి సైబర్ సెక్యూరిటీ- హ్యాకథాన్ ను నిర్వహించడం జరిగిందని, అందులో ఎంపికైన వారికి ఆరు నెలలపాటు- సైబర్ సెక్యూరిటీ లో శిక్షణ ఇచ్చామని, శిక్షణా కాలంలో నెలకు రూ. 10 వేల స్టయ్ ఫండ్ అందించామన్నారు. అనంతరం ఇంటర్న్ షిప్ పూర్తిచేసిన 30 మందికి సర్టిఫికెట్స్ ను అందించామన్నారు. సైబర్ సెక్యూరిటీ- లో నిపుణులుగా శిక్షణ పూర్తి చేసుకున్న వారికి దేశ, విదేశాల్లో అనేక ఐటీ- కంపెనీల్లో అవకాశాలున్నాయన్నారు. సైబర్ నేరగాళ్లు డేటాను దొంగిలించటం, బెట్టింగ్ యాప్ ల ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించి దోచుకుంటు-న్నారని అంతేకాకుండా వ్యాపార సంస్థల వ్యాపారాలపై దాడులు చేసి వారిన ఆర్థికంగా నష్టం కలిగిస్తున్నారన్నారు. సైబర్ నేరాలపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు సినీ ప్రముఖులతో పలు మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం చేయిస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ లు సైబర్ మోసాలపై చర్యలకు ఆదేశించారన్నారు. 2013 లో సైబర్ సెక్యూరిటీపై కేంద్ర ప్రభుత్వం చట్టం తీసుకొచ్చిందని ఆ చట్టానికి అనుగుణంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా 2017 లో సైబర్ సెక్యూరిటీ- పాలసీని తీసుకొచ్చిందని దానికి ఏపీటీ-ఎస్ నోడల్ ఏజెన్సీగా పనిచేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం 2018 లో ఏపీ సైబర్ సెక్యూరిటీ- ఆపరేషనల్ సెంటర్ (ఆఈ÷రీక్షఈ) ను ఏర్పాటు- చేశారన్నారు. ఈ సంస్థ ప్రభుత్వ విభాగాలకు సైబర్ సెక్యూరిటీ- ముప్పు రాకుండా నిరంతరం పర్యవేక్షించే ప్రత్యేక కేంద్రమన్నారు. ఏపీటీఎస్ తన సైబర్ సెక్యూరిటీ- ఆడిట్ సేవలను ప్రభుత్వ సెక్టార్ లోనే కాకుండా ప్రైవేట్ సెక్టార్ లోకి కూడా విస్తరించాలని అంతేకాకుండా దేశంలోని ఇతర రాష్ట్రాలకు విస్తరించాలని లక్ష్యంగా పెట్టు-కున్నామన్నారు. తద్వారా ఏపీకి సైబర్ సెక్యూరిటీ- ఆడిటింగ్ విరీద వచ్చే ఆదాయం గణనీయంగా పెరుగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ను సెక్యూర్డ్ డిజిటల్ ఫ్యూచర్ గా నిర్మించడానికి యువతను నడిపించే లక్ష్యంగా ఏపీటీఎస్ పనిచేస్తుందని చైర్మన్ మన్నవ మోహన కృష్ణ తెలియజేశారు.


## మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్

NEOGROWTH
Lending simplified. Growth amplified.

రిజిస్టర్డ్ ఆఫీస్: టైమ్స్ స్క్వేర్, టవర్ ఇ, 9వ అంతస్తు, అంధేరి కుర్లా రోడ్, మరోల్, అంధేరి ఈస్ట్ 400059

**డిమాండ్ నోటీసు**

కింద పేర్కొన్న రుణగ్రహీతలు/సహ-రుణగ్రహీతలు మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్ నుండి ఆర్థిక సహాయం వినియోగించుకున్నారని మేము తెలియజేస్తున్నాము. ఆర్థిక సహాయం పొందినప్పటికీ, రుణగ్రహీతలు/తనఖాదారులు గడువు తేదీల ప్రకారం వడ్డీ మరియు అసలు మొత్తాలను తిరిగి చెల్లించడంలో పలుమార్లు విఫలమైనారు, కావున రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మార్గదర్శకాల ప్రకారం ఈ ఖాతా క్రింద పేర్కొన్న తేదీలలో నిరర్థక ఆస్తిగా వర్గీకరించబడింది, అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్, 2002 (SARFAESI చట్టం) కింద మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు రూల్ 3తో చదవబడిన అధికారాలను వినియోగించుకుని, క్రింద పేర్కొన్న తేదీలలో డిమాండ్ నోటీసులు జారీ చేశారు, ఈ క్రింది రుణగ్రహీతలు/తనఖాదారులు నోటీసులలో పేర్కొన్న మొత్తాన్ని మరియు నోటీసులలో పేర్కొన్న మొత్తంపై ఒప్పంద రేటు ప్రకారం తదుపరి వడ్డీతో పాటు తిరిగి చెల్లించాలని మరియు నోటీసుల తేదీ నుండి 60 రోజులలోపు చెల్లింపు తేదీ వరకు నోటీసులు మరియు అనుషంగిక ఖర్చులు, వ్యయాలు, ఛార్జీలు మొదలైన వాటిని తిరిగి చెల్లించవల్సిందిగా కోరబడుతున్నారు.
**వారి చివరిగా తెలిసిన చిరునామాలలో వారికి జారీ చేయబడిన నోటీసులు అందించబడలేదు మరియు అందువల్ల వారికి వాటి గురించి బహిరంగ నోటీసు ద్వారా తెలియజేయబడుతుంది.**

| | |
|---|---|
| రుణగ్రహీత పేరు / చిరునామా & ట్రస్ట్ పేరు | 1. **జయంత్ ట్రేడర్స్ (వ్యాపారి),** (ఒక యాజమాన్య సంస్థ దాని యజమానులు/అధీకృత సంతకందారు), 9-111, భీమేశ్వరషాపింగ్, వుయ్యూరు మండలం, కాటూరు, కృష్ణా, ఆం.ప్ర. పిన్‌కోడ్: 521164, కృష్ణా - 521164, ఆంధ్ర ప్రదేశ్ మరియు డోర్ నం. 12-23, అస్సెస్‌మెంట్ నం.1287, ఆర్.ఎస్. నం.810/1ఎ7 వుయ్యూరు మండై కాటూరు గ్రామ, పంచాయతీ ఏరియా వుయ్యూరు సబ్ రిజిస్టర్ ఎల్లక, కృష్ణా జిల్లా: 521164. హై స్కూల్ రోడ్, విజయవాడ - 521164 ఆంధ్రప్రదేశ్, మొబైల్ నం.:- + 91-9989916189/ Satish.Kode161@Gmail.Com 2. **సతీష్ కోడే (రుణగ్రహీత/ప్రొప్రైటర్/అధీకృత సంతకందారు), తండ్రి శ్రీ కోడే పూర్ణచంద్రరావు,** నివాసం: డి.నెం.12-28, హై స్కూల్ రోడ్, కాటూరు కృష్ణ - 521164 ఆంధ్రప్రదేశ్, మరియు డోర్ నెం. 12-23, అస్సెస్‌మెంట్ నం. 1287, ఆర్.ఎస్. నం.810/1ఎ7 వుయ్యూరు మండై కాటూరు గ్రామ, పంచాయతీ ప్రాంతం వుయ్యూరు సబ్ రిజిస్టర్ ఎల్లక, కృష్ణా జిల్లా: 521164. హై స్కూల్ రోడ్, విజయవాడ-521164 ఆంధ్రప్రదేశ్ |
| నోటీసు & ఎన్‌పిఎ తేదీ | నోటీసు తేదీ: 29.05.2025 మరియు ఎన్‌పిఎ తేదీ: 10.04.2025 |
| నోటీసు మొత్తం | రూ. 47,50,065.42/- (రూపాయలు నలభై ఏడు లక్షల యాభై వేల అరవై ఐదు పైసలు నలభై రెండు మాత్రమే) |

సెక్యూర్డ్ ఆస్తుల వివరణ: రుణ ఖాతా/ఒప్పందం నం. 1266555-1276979

షెడ్యూల్ - 2: ఆంధ్ర ప్రదేశ్, విజయవాడ- 521164, కృష్ణా, వుయ్యూర్ సబ్ రిజిస్ట్రార్ అధికార పరిధిలోని కృష్ణా జిల్లా, వుయ్యూరు మండలం, కాటూరు [illegible] శ్రీరాములుకు చెందిన భూమి.

పైన పేర్కొన్న పరిస్థితులలో, పైన పేర్కొన్న రుణగ్రహీతలకు, సహ-రుణగ్రహీతలకు, పైన పేర్కొన్న విధంగా బకాయిలను భవిష్యత్తు వడ్డీ మరియు వర్తించే ఛార్జీలతో పాటు ఈ నోటీసు ప్రచురించబడిన తేదీ నుండి 60 రోజులలోపు చెల్లించమని ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడింది. లేనిచో ఈ నోటీసు గడువు ముగిసిన 60 రోజుల తర్వాత SARFAESI చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దాని కింద వర్తించే నియమాల ప్రకారం రుణగ్రహీతలు మరియు తనఖాదారుల యొక్క సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకోవడంతో సహా సెక్యూర్డ్ ఆస్తులపై తదుపరి చర్యలు తీసుకోబడతాయి. SARFAESI చట్టంలోని సెక్షన్ 13 (13) ప్రకారం, సెక్యూర్డ్ క్రెడిటార్ యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా, నోటీసులో సూచించబడిన అతని సెక్యూర్డ్ ఆస్తులను అమ్మకం, లీజు లేదా ఇతర విధముగా బదిలీ చేయరాదని గమనించగలరు.

సం/-
తేదీ: 25.07.2025 అధీకృత అధికారి
ప్రదేశం: విజయవాడ, ఆంధ్రప్రదేశ్ మెస్సర్స్ నియోగ్రోత్ క్రెడిట్ ప్రైవేట్ లిమిటెడ్


## ఏపీలో పెట్టుబడుల వెల్లువ

**రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం**

**ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో పెట్టుబడులు**

**స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం రాక**

**నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు, పట్టణాల్లో రెండు సెంట్లు**

**నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం**

**వివరాలను వెల్లడిరచిన మంత్రి పార్థసారథి**

**అమరావతి, జులై 24(నినాదం):** ముఖ్యమంత్రి నారా చంద్ర బాబు నాయుడు అధ్యక్షతన జరిగిన ఆంధ్రప్రదేశ్ కేబినెట్ సమావేశంలో కీలక నిర్ణయాలకు ఆమోదముద్ర పడిరది.. లిక్కర్ కేసు, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలకి కౌంటర్లు, సుపరిపాలన తొలి అడుగుపై చర్చించింది. మొత్తంగా 42 అజెండా అంశాలపై కేబినెట్‌లో చర్చ సాగింది.. ఎల్ఆర్ఎస్‌కు ఆమోదం తెలిపిన కేబినెట్.. ఎస్ఐపిబి ప్రతిపాదనలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. సీఆర్డీఏ ప్రతిపాదనలకు సంబంధించి చర్చించి ఆమోదం తెలిపింది మంత్రివర్గం.. నాలా చట్ట సవరణకు సంబంధించి చర్చించి.. ఆమోదం తెలిపారు.. ఇక, పలు సంస్థలకు భూ కేటాయింపుపై కేబినెట్‌లో నిర్ణయం తీసుకు న్నారు.. రెండు కొత్త పాలసీలకు సంబంధించి కేబినెట్‌లో చర్చించి.. ఆ తర్వాత ఆమోదముద్ర వేశారు.. ఏపీలో మొత్తం రూ.70వేల కోట్ల పెట్టుబడులకు కేబినెట్ ఆమోదం తెలిపింది. వీటన్నింటినీ గ్రౌండ్ చేయించిన పక్షంలో లక్షమందికి ఉద్యోగాలు వస్తాయని సీఎం తెలిపారు. వీటిని మనం వెంటబడి మరీ గ్రౌండ్ చేయించాలని సూచించారు. ఐటీ, రెన్యువబుల్ ఎనర్జీ, ఎలక్ట్రానిక్, డ్రోన్, ఆటోమొబైల్స్ రంగాల్లో ఈ పరిశ్రమలు వస్తున్నాయని ముఖ్యమంత్రి వివరించారు. త్వరలో ఇల్లు లేని నిరుపేదలకు గ్రామాల్లో మూడు సెంట్లు-, పట్టణాల్లో రెండు సెంట్లు- ఇచ్చే కార్యక్రమం వెంటనే చేపట్టాలని.. ఈ విషయంపై అందరూ దృష్టి సారించాలని మంత్రులకు మార్గనిర్దేశంచేశారు సీఎం చంద్రబాబు. క్వాంటమ్ వ్యాలీ మాదిరిగా మనం గ్రీన్ హైడ్రోజన్ వ్యాలీలో కూడా అందరి కంటే ముందు ఉండాలని.. దీనివల్ల మనకు ప్రయోజనం ఎక్కువగా ఉంటుందని చెప్పుకొచ్చారు. సింగపూర్‌తో సంబంధాలపై సీఎం చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విడిపోయినప్పుడు మన చూపించిన చొరవతో సింగపూర్ ప్రభుత్వం ముందుకు వచ్చి సహాయం చేసిందని గుర్తు చేశారు. సింగపూర్ ప్రభుత్వం కూడా అలానే సహాయం చేసిందనిసీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. గతంలో అమరావతి రాజధానిలో స్టార్టప్ ఏరియా అభివృద్ధికి సింగపూర్ కన్సార్టియం ముందుకు వచ్చిందని.. కానీ ప్రభుత్వం మారిన తర్వాత ఆ కంపెనీ నిర్వాహకులను అప్పటి సీఎం జగన్ వెళ్లగొట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఆ కంపెనీ నిర్వాహకులపై జగన్ ప్రభుత్వం అవినీతి ముద్ర వేసిందని ధ్వజమెత్తారు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులపై కేసు పెట్టేందుకు కూడా ప్రయత్నం చేశారని.. అందుకనే వాళ్లతో మళ్లీ మన సంబంధాలను పునరుద్ధరించుకోవాలని సూచించారు సీఎం చంద్రబాబు. సింగపూర్ కన్సార్టియం నిర్వాహకులు సీడ్ క్యాపిటల్ మినహా ఏ ప్రాజెక్ట్ అయినా చేపడతామని అంటున్నారని సీఎం గుర్తుచేశారు. 2024 నుంచి 2025 సంవత్సరానికి నీటి పన్నుపై వడ్డీని పూర్తిగా రద్దు చేయాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. అలాగే తిరుపతి తొక్కిసలాటపై జస్టిస్ సత్యనారాయణ మూర్తి ఇచ్చిన కమిషన్ నివేదికపై చర్చించారు. ఇరువురు అధికారులపై చర్యలు తీసుకోవాలని మంత్రిమండలి ఆదేశాలు జారీ చేసింది. గో సంరక్షణ అధికారి, మరో డీఎస్పీపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కేబినెట్ ఆదేశించింది.కాగా, అప్పటి తిరుపతి ఎస్పీ సుబ్బారాయుడుకి క్లీన్ చిట్ ఇచ్చింది ఏకసభ్య కమిషన్. తిరుపతిలో భవనాల క్రమబద్ధీకరణ విషయంలో మరోసారి చర్చించి నిర్ణయం తీసుకోవాలని, అలాగే తిరుపతిలో స్పష్టమైన చట్టం తేవాలని కేబినెట్ భావించింది. ఈ సారి క్రమబద్ధీకరణ చేసిన తర్వాత చట్టం తీసుకువచ్చి భవిష్యత్‌లో ఏలాంటి అక్రమ నిర్మాణాలు చేయకుండా చూడాలని నిర్ణయించింది కేబినెట్. ఇక, వ్యవసాయం, నీటి నిర్వహణ, ఆరోగ్య రంగాల్లో.. విప్లవాత్మక మార్పులు రాబోతున్నాయి.. అందుకు నేషనల్ క్వాంటం మిషన్‌కు కృతజ్ఞతలు తెలుపుతున్నట్టు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. వివరాలను మంత్రి పార్థసారిథి విరీడియాకు వెల్లడిరచారు. పెట్టుబడులకు గమ్యస్థానంగా ఆంధ్రప్రదేశ్ నిలిచేలా రాష్ట్ర ప్రభుత్వం పాలసీలను రూపొందిస్తోందని మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు. ఏపీ ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీకి మంత్రివర్గం ఆమోదం తెలిపిందని చెప్పారు. దీని ద్వారా పరిశ్రమలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ప్రోత్సాహకాలు లభిస్తాయని తెలిపారు. ఎలక్ట్రానిక్స్ తయారీ పాలసీ ద్వారా యూపీ, గుజరాత్, తమిళనాడు లబ్ధిపొందాయి. ప్రత్యేకమైన పాలసీ లేకపోవడంతో పరిశ్రమలకు ప్రోత్సాహకాలు రాని పరిస్థితి నెలకొంది. రాష్ట్రంలో దాదాపు 150 బిలియన్ డాలర్ల వ్యాపారమే లక్ష్యంగా విధానాన్ని రూపొందించాం. పెట్టుబడులు పెట్టేందుకు ఎలక్ట్రానిక్స్ పరిశ్రమలు ఆసక్తి చూపుతున్నాయి. విశాఖలో ఐటీ- సేవల కోసం పలు కంపెనీలు ప్రతిపాదనలు ఇచ్చాయి. రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలికి వచ్చిన ప్రతిపాదనలకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖలో సిఫి సంస్థ రూ.16,466 కోట్లతో డేటా సెంటర్ ఏర్పాటు- చేయనుంది. మధురవాడలో ఆ సంస్థకు 3.6 ఎకరాలు ఇచ్చేందుకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసిందని మంత్రి పార్థసారథి తెలిపారు

## డబుల్ ఇంజన్ లేకుంటే

# పట్టించుకోరా?

ఎడిటోరియల్

రాష్ట్రాల్లో బిజెపి ప్రభుత్వం లేకుంటే...అక్కడ అభివృద్ధి పనులు సాగవా? అక్కడి ప్రజలను దేశప్రజలుగా బిజెపి చూడడం లేదా...రాష్ట్రం ఏదైనా బిజెపి అధికారంలో ఉండి డబుల్ ఇంజిన్ సర్కార్ ఉంటేనే సహకారం అందిస్తారా? ఇప్పుడు తెలంగాణ విషయంలో అదే కనిపిస్తోంది. ఎపితో పోలిస్తే తెలంగాణ పట్ల నిర్లక్ష్య వైఖరి కొట్టొచ్చినట్లుగా కనిపిస్తోంది. ఇక్కడ కాంగ్రెస్ ప్రభుత్వం ఉండొచ్చు గాక..ప్రజలనుపీడించడం ఎందుకు. పథకాలను ఆపడం ఎందుకు..నిధులను ఆపడం ఎందుకు... గత పదేళ్ల బిఆర్ఎస్ హయాంలోనూ... ఇప్పుడు కాంగ్రెస్ హయాం లోనూ ఇదే జరుగుతోంది.అవినీతి జరిగితే చర్యలు తీసుకోరు.కేవలం విమర్శలు చేసి ఊరుకుంటున్నారు. ఇలా చేయబట్టే కాళేశ్వరం విషయంలో లక్షకోట్లు తెలంగాణ ప్రజలు మునిగారు. ఇక ఎపిలో ఈ ఏడాదిలో నిధులు వరదలా పారుతున్నాయి. కేంద్రమంత్రులు ఎపికి క్యూ కట్టారు. వరాలు కోరుడు ఆలస్యం అన్నట్లుగా అన్నీ నెరవేరుస్తు న్నారు. అక్కడి కేంద్రమంత్రులు నిలబడి సమస్యలను ప్రస్తావిస్తూ.. పరిష్కారాలు వెదుకుతున్నారు. దీనికి ఎవరికీ అభ్యంతరం లేదు. అక్కడా అభివృద్ధి జరగాల్సిందే. కానీ తెలంగాణను వెనకేయడం మాత్రం సరికాదు. కానీ తెలంగాణలో మాత్రం ఇద్దరు కేంద్ర మంత్రులు దుమ మెత్తి పోయడానికే ఉన్నారు. నిరంతరాయంగా కాంగ్రెస్ ప్రభుత్వాన్ని తిట్టడానికే సరిపోతోంది. రాజకీయంగా తిట్టు ఎలా ఉన్నా...ఢిల్లీ స్థా యిలో నిలబడి తెలంగాణకు రావాల్సిన నిధులు, పనులను సాధించాల్సి ఉంది. కానీ బండి సంజయ్, కిషన్ రెడ్డిలు అలా చేయడం లేదు. నిస్సిగ్గుగా.. నిర్లజ్జగా తెలంగాణ పట్ల చూపిస్తున్న విక్ష గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. నిజంగానే మోడీ తెలంగాణ పట్ల కక్షసాధింపు చాటుకున్నారు. ఒక్క పైసా కూడా కేటాయింపులు లేకుండా కొన్ని రాష్ట్రాలను నిర్లక్ష్యం చేశారు. మొన్నటి బడ్జెట్లో తెలం గాణకు అన్యాయం చేశారు. ఇందులో నూటికినూరు శాతం నిజం. కేవలం ఎన్‌డిఎ భాగస్వామ్య రాష్ట్రాలకు మాత్రమే మేలు కలిగేలా తీసు కున్న నిర్ణయాలు సరికాదు. నిజానికి తెలంగాణ లేదా ఏ రాష్ట్రం అభి వృద్ధి చెందినా అది దేశం అభివృద్ధికిందకే లెక్క. కానీ అలాంటి ప్రతిపా దనలు తెలంగాణ విషయంలో ఏమీ జరగలేదు. సిఎం రేవంత్ రెడ్డి, మంత్రులు పలుమార్లు ఢిల్లీ చుట్టు తిరిగి వినతిపత్రాలు సమర్పించినా.. సున్నా చూపారు. తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం చుట్టూ తిరుతామని, అభివృద్ధి వేరు, రాజకీయాలు వేరని సిఎం రేవతం పదేపదే చెబుతున్నారు. ఏనాడు కూడా రాష్ట్రానికి సంబంధించిన పనులు, నిధులపై సిఎం రేవంత్‌తో ఇద్దరు కేంద్రమంత్రులు చర్చిం చలేదు. ఎన్నో ఆశలతో ఇచ్చిన వినతిపత్రాల ను చిత్తు కాగితాల కింద మార్చినట్లుగా కనిపిస్తోంది. తెలంగాణకే కాదు దేశం మొత్తం మీద బిజెపియేతర రాష్ట్రాల పరిస్థితి ఇలాగే ఉందేమో. అధికారంలో తాము లేకపోతే పట్టించు కోబోమనీ చెప్పకనే చెబుతున్నారు. అలాగే పేదలను గట్టెక్కించే ప్రయత్నాలు జరగలేదు. ధరలు ఎలా తగ్గించాలో చెప్పడంలేదు. ధరల పెరుగుదలకు కారణమై, సామా న్యుల దైనందిన జీవితాన్ని అతలాకుతలం చేస్తున్న ద్రవ్యోల్బణాన్ని అరికట్టడానికి ఎలాంటి చర్యలూ ప్రకటించలేదు. ఈ దశాబ్ది ఆఖరికి పదికోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామని ఘనంగా పేర్కొన్నా అందుకు తగిన కార్యాచరణ, నిధుల కేటాయింపూ కనపడ లేదు. ఉద్యోగాలు సృష్టిస్తామన్న మాట, గతంలో మోడీ ఇచ్చిన ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాల హామీలన్నీ డొల్లగా కనిపిస్తోంది. వ్యవసాయ రంగం మీద, ఉపాధి హామీ పథకం మీదా గతంలో మాదిరిగానే మోడీ ప్రభుత్వపు చిన్నచూపు కొనసాగింది. గ్రామీణ వ్యవసాయ కార్మికులకు, చిన్న రైతులకు, పేదలకు తోడ్పాటునిస్తున్న ఉపాధి హామీకి నిధులను తెగ్గో సింది. పాలమూరు-రంగారెడ్డి విషయం పేర్కొనలేదు. ట్రిపుల్ ఆర్ గురించి మాట్లాడడంలేదు. తెలంగాణ లోని ప్రాజెక్టులను జాతీయ హోదా ఇవ్వాలని 10 ఏళ్లుగా విజ్ఞప్తి చేస్తున్నా ఆ దిశగా కేంద్రం పట్టించుకో కపోవడం దారుణం. గత 10 ఏళ్లుగా ప్రతి బడ్జెట్‌లో తెలంగాణ కు కేంద్రం మొండిచేయి చూపడంతో పాటు, అనేక పనులను పెండింగ్‌లో పెడుతున్నారు. కంటోన్మెంట్ నుంచి కరీంనగర్,నిజామాబాద్ రోడ్ల విస్తరణ 12 ఏళ్లయినా ముందుకు సాగడం లేదు. విభజన సమస్యలకు చాప చుట్టేశారు. ప్రస్తుతం తెలంగాణ నుంచి బిజెపికి చెందిన ఎంపిలను ఎని మిది మంది గెలిపించినా రాష్ట్రానికి నరేంద్ర మోడీ నిధులు కేటాయిం చక పోవడం దారుణం కాక మరోటి కాదు. తెలంగాణలోని వెనుకబ డిన జిల్లాలకు నిధులు ఇవ్వాలని విజ్ఞప్తి చేసినా కేంద్రం మాత్రం కనీసం పట్టించుకోవడంలేదు. తెలంగాణ లోని ఏ ఒక్క ఇరిగేషన్ ప్రాజెక్టుకు నిధులు కేటాయించకపోగా పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టును ఏఐబిపి స్కీంలోకి తీసుకోకపోవడం విశేషం. తెలంగాణకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వం ఒక్క కొత్త ప్రాజెక్టును ప్రకటించలేకపోవడం విశేషం. సిరిసి ల్లకు మెగా పవర్ లూమ్ క్లస్టర్, వరంగల్ టెక్స్‌టైల్ పార్కుకు ఆర్థికసా యం, తెలంగాణలోని ఇండస్ట్రియల్ కారిడార్లకు నిధులు ఇవ్వడంలో కేంద్రం మొండిచేయి చూపింది.ఎపిరీ ఆర్గనైజేషన్ యాక్ట్‌లో హామీ ఇచ్చిన బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీలను పక్కన పడేశారు. తెలంగాణకు జాతీయ విద్యా సంస్థల కేటాయింపులకు సం బంధించి ఎలాంటి పురోగతి లేదు. తెలంగాణ కోసం ఏమి చేయదల్చు కున్నారో చెప్పాలి. అవసరమైతే కేంద్రంతో కొట్లాడి తెలంగాణ ఆత్మగౌరవం చాటడంలో కేంద్రమంత్రులు ముందు నిలబడాలి. తెలంగాణ ఫస్ట్..తరవాతే రాజకీయం అన్నది పంథా కొనసాగాలి. ఇక్కడ కాంగ్రెస్ ఉన్నా, రేపు బిజెపి వచ్చినా అభివృద్ధి జరగాలి.

# ముంబయి బాంబు పేలుళ్ల కేసు

## మహారాష్ట్ర హైకోర్టు తీర్పుపై సుప్రీం స్టే



**న్యూఢిల్లీ, (నినాదం):** 2006 ముంబయి బాంబు పేలుళ్ల కేసులో 12మంది నిందితులను నిర్దోషులుగా ప్రకటిస్తూ బాంబే హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీంకోర్టు గురువారం స్టే విధించింది. హైకోర్టు తీర్పును ఒక ఉదాహరణగా పరిగణించ రాదని జస్టిస్ ఎం.ఎం.సుందరేష్, జస్టిస్ ఎన్.కోటీశ్వర్ సింగ్‌లతో కూడిన ధర్మాసనం పేర్కొంది. ఈ కేసులోని నిందితులందరికీ నోటీసులసు జారీ చేసింది. అయితే నిందితులను జైలు నుండి విడుదల చేయడాన్ని నిలిపివేయలేదు. హైకోర్టు తీర్పును సవాలు చేస్తూ మహారాష్ట్ర ప్రభుత్వం ఈ పిటిషన్ దాఖలు చేసింది. 2006 జులై 11న ముంబయిలోని ప్రత్యేక లోకల్ ట్రైన్‌లో 11నిమిషాల వ్యవధిలో ఏడు బాంబు పేలుళ్లు జరిగాయి.ఈ ఘటనలో 180మందికి పైగా మరణించారు. ముంబై శివారు వెస్ట్రన్ లోకల్ రైళ్లలో జులై 11,2006న జరిగిన ఏడు పేలుళ్లు భారతదేశ చరిత్రలో అత్యంత ఘోరమైన ఉగ్రవాద దాడుల్లో ఒకటిగా నిలిచాయి. సాయంత్రం రద్దీ సమయంలో జరిగిన ఈ దాడుల్లో 189 మంది ప్రాణాలు కోల్పోగా, 820 మందికి పైగా గాయప డ్డారు. ఈ కేసులో 12 మంది నిందితులను మహారాష్ట్ర యాంటీ టెర్రరిజం స్క్వాడ్ అరెస్టు చేసి, స్పెషల్ కోర్టు వారిని దోషులుగా తేల్చింది. ఐదుగురికి మరణశిక్ష, మిగిలిన ఏడుగురికి జీవిత ఖైదు విధించారు. అయితే, బాంబే హైకోర్టు ఇటీవల ఈ తీర్పును రద్దు చేస్తూ, నిందితులందరినీ నిర్దోషులుగా ప్రకటించింది. ఈ నేపథ్యంలో సుప్రీంకోర్టు ఈ కేసును స్వీకరించి, బాంబే హైకోర్టు తీర్పును స్టే చేసింది. మహారాష్ట్ర ప్రభుత్వం తరపున సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా సుప్రీంకోర్టులో వాదనలు వినిపించారు. జస్టిస్ ఎం.ఎం. సుందరేష్, జస్టిస్ ఎన్.కె. సింగ్ బెంచ్ ముందు వాదిస్తూ, నిందితులను తిరిగి అరెస్టు చేయాలని కోరడం లేదని, కానీ బాంబే హైకోర్టు తీర్పులోని కొన్ని పరిశీలనలు మహారాష్ట్ర కంట్రోల్ ఆఫ్ ఆర్గనైజ్డ్ క్రైమ్ యాక్ట్ కింద పెండింగ్‌లో ఉన్న ఇతర కేసులపై ప్రభావం చూపవచ్చని వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న సుప్రీం కోర్టు, నిందితులను జైలుకు తిరిగి పంపాల్సిన అవసరం లేదని, అయితే హైకోర్టు తీర్పును ఇతర కేసులకు ప్రామాణికంగా పరిగణించరాదని ఆదేశించింది. దీని ప్రకారం, హైకోర్టు తీర్పు ప్రామాణిక విలువను మాత్రమే స్టే చేశారు. జూలై 21న, బాంబే హైకోర్టు జస్టిస్ అనిల్ కిలోర్, జస్టిస్ శ్యామ్ చందక్ బెంచ్, 12 మంది నిందితుల శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. ప్రాసిక్యూషన్ వారిని దోషులుగా నిరూపించడంలో విఫలమైందని కోర్టు తెలిపింది. అంతేకాక, మహారాష్ట్ర ఆ-ూ దర్యాప్తు పద్ధతులపై తీవ్ర విమర్శలు చేసింది. నిందితులు కస్టడీలో హింసకు గురయ్యారని, దర్యాప్తు అధికారులు ఫలితాల కోసం ఒత్తిడికి గురిచేశారని హైకోర్టు ప్రస్తావించింది. సుప్రీంకోర్టు ఇప్పుడు ఈ కేసును విచారణకు స్వీకరించడంతో, బాంబే హైకోర్టు సమర్పించిన ఆధారాలు, న్యాయపరమైన తీర్మానాలపై తుది నిర్ణయం ఆధారపడి ఉంటు-ంది. ఈ కేసు భారత న్యాయ వ్యవస్థలో ఉగ్రవాద ఆరోపణలు, దర్యాప్తు పద్ధతులపై మరింత చర్చకు దారితీసే అవకాశం ఉంది.

# రష్యాలో ఘోర విమాన ప్రమాదం

## గమ్యస్థానానికి దగ్గరలో కుప్పకూలిన అంగార విమానం

### 49మందితో వెలుతున్నట్లు గుర్తించిన అధికారులు

**మాస్కో:** రష్యాలో ఘోర విమాన ప్రమాదం చోటుచేసుకుంది. 49 మందితో వెళ్తున్న ఓ ప్రయాణికుల విమానం అమూర్ ప్రాంతంలో కుప్పకూలింది. తొలుత ఈ విమానం అదృశ్యమైనట్లు- వార్తలు రాగా.. కాసేపటికే అది కూలిపోయినట్లు- అధికారులు నిర్ధరిం చారు. ఎటిసి నుంచి సంబంధాలు తెగిపోగా ఎక్కడ అదృశ్యం అయ్యిందా అన్న ఆందోళన నెలకొంది. అంతలోనే కూలిపోయినట్లు సమాచారం అందింది.అంగారా ఎయిర్‌లైన్‌కు చెందిన ఏఎన్-24 విమానం గురువారం ఉదయం బ్లాగోవెష్‌చెన్స్క్ నుంచి చైనా సరిహ ద్దుల్లో ఉన్న టిండా ప్రాంతానికి బయల్దేరింది. మరికొద్ది సేపట్లో విమానం ల్యాండ్ కావాల్సి ఉండగా.. ఉన్నట్టుండి ఎయిర్ ట్రాఫిక్ కంట్రోలర్స్‌తో సంబంధాలు తెగిపోయాయి. దీంతో అప్రమత్తమైన అధికారులు ఎమర్జెన్సీ సర్వీసెస్‌ను సిద్ధం చేశారు. విమానం కోసం గాలించగా.. గమ్యస్థానానికి కేవలం 15 కిలోమీటర్ల దూరంలో అది కూలిపోయినట్లు గుర్తించారు. దీంతో అందులో ఉన్నవారంతా మరణజంచి ఉంటారని భావిస్తున్నారు. ఘటనా



స్థలంలో పెద్దఎత్తున మంటలు ఎగిసిపడుతు న్నాయి. రెస్క్యూ సిబ్బంది అక్కడికి చేరుకునేం దుకు యత్నిస్తున్నారు.

ఈ విమానం తొలుత ల్యాండింగ్‌కు ప్రయత్నిం చగా.. పరిస్థితులు అనుకూలించలేదని తెలిసింది. రెండోసారి ల్యాండింగ్ చేసేందుకు ప్రయత్నిస్తుండగా.. రాడార్ నుంచి సంబంధాలు తెగిపోయి గల్లంతై కూలినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో విమానంలో 43 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బంది ఉన్నారు. ప్రయాణికుల్లో ఐదుగురు చిన్నారులు ఉన్నట్లు రష్యన్ మీడి యా కథనాలు వెల్లడించాయి. ప్రాణనష్టంపై ఇంకా వివరాలు తెలియరాలేదు. అయితే ఎవరు కూడా బతికి ఉండరిన తెలుస్తోంది. ఈ ఘటనపై పూర్తి వివరాలు అందాల్సి ఉంది.

## అనిల్ అంబానీ కార్యాలయాల్లో సోదాలు

### ఆర్థిక అవతవకలపై ఫిర్యాదులతో చర్యలు



**ముంబయి,(నినాదం)** మనీలాండరింగ్ కేసుకు సంబంధించి ఢిల్లీ, ముంబయిలోని రిలయన్స్ గ్రూప్ చైర్మన్ అనిల్ అంబానీకి చెందిన సంస్థలపై ఇడి గురువారం దాడులు చేపట్టిందని అధికారులు తెలిపారు. భారీఆర్థిక అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ సిబిఐ రెండు ఎఫ్ఐఆర్‌లకు సంబంధించి ఈ సోదాలు జరుగుతున్నాయి. ఆపరే షన్‌లో భాగంగా ఈ కేసుతో సంబంధం ఉన్న 50కి పైగా సంస్థలపై ఇడి అధికారులు దాడులు చేసి రికార్డులను పరిశీలిస్తోంది. 25మందికి పైగా వ్యక్తులను ప్రశ్నిస్తోంది. సుమారు 35 ప్రదేశాల్లో దర్యాప్తు సంస్థ సోదాలు నిర్వహిస్తున్నట్లు ఆ వర్గాలు తెలిపాయి. ప్రణాళికాబద్ధంగా, ముందస్తు ఆలోచనతో రూపొందించిన పథకంతో బ్యాంకులు, వాటాదారులు, పెట్టుబడి దారులు మరియు ప్రభుత్వ సంస్థలను మోసం చేసి ప్రజా ధనాన్ని స్వాహా చేసినట్లు ఇడి ప్రాథమిక దర్యాప్తులో వెల్లడైన సంగతి తెలిసిందే. రుణాలను సులభతరం చేయడానికి యెస్ బ్యాంక్ లిమిటెడ్ మాజీ ప్రమోటర్లు సహా సీనియర్ బ్యాంక్ అధికారులకు లంచం ఇచ్చినట్లు- తెలిపింది. 2017-2019 మధ్య, యెస్ బ్యాంక్ రిలయన్స్ అనిల్ అంబానీ గ్రూప్ కింద ఉన్న ఆర్ఎఎజిఎ కంపెనీలకు సుమారు రూ.3,000 కోట్ల రుణాలను మంజూరు చేశారని పేర్కొంది. యెస్ బ్యాంక్ ప్రమోటర్లు రుణాలు మంజూరు చేయడానికి ముందు వారి ప్రైవేట్ ఆధీనంలో ఉన్న కంపెనీల్లో చెల్లింపులను తీసుకునేందుకు వీలుగా చట్టవిరుద్ధమైన క్విడ్ ప్రోకో జరిగినట్లు ఇడి స్పష్టం చేసింది.

## ప్రముఖ నేత్ర వైద్యుడు నాం పెరుమాళ్ కన్నుమూత

**మధురై,(నినాదం):** మధురైకి చెందిన అరవింద్ కంటి ఆసుపత్రి చైర్మన్ పి.నాంపెరుమాళ్ సామి(85) గురు వారం మరణించారు.1940 జూలై 9న తేని జిల్లాలోని వ్యవసాయ నేపథ్యం ఉన్న ఒక చిన్న కుగ్రామం లో జన్మించిన ఆయన మధురై మెడికల్ కాలేజీ నుండి ఎంబిబిఎస్ పూర్తి చేసి ఉన్నత విద్యను అభ్యసిం చడానికి అమెరికాలోని బోస్టన్‌కు వెళ్లారు. ఆయన దేశంలోనే మొట్టమొదటి రెటీనా నిపుణుడు. ఆయన సొంత వెంచర్‌ను ప్రారంభించే ముందు మధురైలోని ఎర్స్కిన్ హాస్పిటల్ (ప్రస్తుతం ప్రభుత్వ రాజాజీ హాస్పిటల్ అని పిలుస్తారు)లో ప్రాక్టీస్ చేశారని ఆయన పెద్ద కుమారుడు ఎన్.వెంకటేష్ ప్రజ్ఞ అన్నారు. డాక్టర్ నాంపెరుమాళ్ సామి నేత్ర వైద్య రంగంలో చేసిన అపారమైన కృషికి 2007లో పద్మశ్రీని అందుకున్నారు. ఆయన తన విశిష్టమైన మరియు సుదీర్ఘ కెరీర్‌లో అనేక అవార్డులను అందుకున్నారు. జూలై 25(శుక్రవారం) తేని జిల్లాలోని అంబసము ద్రంలో అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఆయనకు భార్య నాచియార్, ఇద్దరు కుమారులు వెంకటేష్ ప్రజ్ఞ, విష్ణు ప్రసాద్ ఉన్నారు.



# పరమ పవిత్రం... శ్రావణ మాసం

చైత్రాది మాస గణనలో శ్రావణం, అయిదవది ఉత్కృష్ట మైనది. విష్ణుమూర్తి జన్మ నక్షత్రం శ్రవణ నక్షత్రం. ఈ నక్షత్ర యుక్త పూర్ణిమ కలది కావటం చేత ఈ మాసానికి శ్రవణము అనే పేరు వచ్చింది. శ్రీకృష్ణ భగవానుడు పుట్టిన మాసమిది హయగ్రీవ ఉత్పత్తి కూడా ఈ మాసంలోనే. గరుడుడు అమృత భాండాన్ని ఈ మాసంలోనే సాధించాడు.

"వాగర్థావివ సంపృక్తౌ వాగర్థ ప్రతిపత్తయే, జగత: పితరం వందే పార్వతీ పరమేశ్వరం "అని మహాకవి కాళిదాసు వాగర్థముల జ్ఞానానికై పార్వతీ పరమేశ్వరులను ప్రార్థించాడు. వాగర్థములవలె కూడియున్న పార్వతీ పరమేశ్వరులు జగజ్జననీ జనకులు.

ఈశానాం సర్వ విజ్ఞానం. ఎల్లవిద్యలకు ఈశ్వరుడు పార్వతీ పతియే. అందుకే వేదం 'ప్రథమో దైవ్యో భిషక్' అని స్తుతిస్తున్నది. "అంత్యజో విధిమోనిపివా మూరో?వా, పండితోవా, పంచాక్షరీం జపేన్నిష్టో ముచ్యతే పాప పంజరాత్ " అని శివపురాణం తెలుపుతున్నది. పూజా సంస్కారాలు తెలియని వారునూ, వేదం తెలియని వారైననూ, మూరు?లూ, పండితులూ ఎవరైననూ, ఓం నమఃశివాయ అని పంచాక్షరీ జపం పఠిస్తే, సర్వపాపాలూ, కష్టాలూ, దు:ఖాలూ పటాపంచల వుతాయని శివపురాణం స్పష్టం చేస్తున్నది. "నభోమా సేతుయో మర్త్య: లింగం శైవం సమర్చయేత్, పశ్యేద్యా పూజితం దేవం, సాయుజ్యం సోనిధి గచ్ఛతి". లోకేశ్వరుడు, అభయంకరుడైన శంకరుని శ్రావణమాసం అందునా ప్రత్యేకించి, సోమవారం మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో పూజిస్తే శివసాయుజ్యం పొందగలని పురాణాలు విశదీకరిస్తున్నాయి. న్యాసము అనగా ఐక్యము చేసుకోవడం. పూజకు పూర్వం రుద్రుడిని, లింగంలో నిలుపుకుని, తాను రుద్రుడై, ఆ రుద్రుడిని అభిషే కించాలి. అందులకే మహన్యాస పూర్వక రుద్రాభిషేకంతో, కనీసం శ్రావణ సోమ వారమైనా శివుని పూజించి, నిరాహారం, ఉపవాసం లేక ఏకభుక్తం చేయాలి. చంద్రమా మనసో జాతః అంటే చంద్రుడు మనస్సుకు కారకుడు. శివుడి తలపైన నెలవంక ఉంటుంది. సోమవారాలు



చంద్రునికి సంబంధించిన పాలు, బియ్యం, తెల్లని వస్త్రాలు దానం చేయడం వల్ల చిత్త చాంచల్యం నుంచి బయట పడ గలుగుతారు. మనస్సు ప్రశాంతంగా ఉంటుంది. బుద్ధిలో విశ్లేణశక్తి పెరుగు తుంది.

"సోమవారం వ్రతం కార్యం, శ్రావణీవై యధావిధి, శక్తేన్ పోషణం కార్యం, అధవా నిశి భోజనం". "సోమవారే చతుర్దశ్యాం, కృష్ణపక్షే విశేషిత:, శ్రావణే పూజయేర్లింగం, శ్రేయోర్థ" రాఘవార్చితం".

ద్వాదశ మాసాల్లో శ్రావణం అత్యంత శ్రేష్ఠమైన పవిత్ర మాసం. వేసవి తాపంతోనున్న జీవకోటికి వర్షాలతో సేద తీరి ప్రాణం లేచి వస్తుంది. పాడి పంటలు, కూరగాయలు సమృద్ధియై పుష్పాలు, వృక్షాలు పచ్చదనంతో కళకళలాడుతూ, వింతశోభలు కూర్చుకుంటాయి.

ఈకాలంలో. పూజాక్రతువులకు, దానధర్మాలకు, దాతలకు, భోక్తలకు అనువైన మాసమిది. సృష్టి, స్థితి, లయకారులైన జగజ్జననీ జనకులు పార్వతీ పరమేశ్వరులు ఈపరమపవిత్ర మాసంలోనే సృష్టికార్యాన్ని ప్రారంభించారని పెద్దల ఉవాచ. మానవ దంపతులుకూడా శ్రావణ మాసాన్ని శుభ దినాలుగా ఎంచుకుంటారు. అంతేగాక శ్రావణ మాసంలో, హిందూ పండుగలు అధికంగా ఉంటాయి. వారానికి ఉన్న ఏడు రోజులలో మాఘ మాసంలో ఆదివారాలు, కార్తీకమాసంలో సోమవారాలు, మార్గశిర మాసంలో లక్ష్మీ వారాలు మహిమాన్వితాలుగా ఉన్నాయి. ఆది, సోమ లక్ష్మీ వారాలు పోతే, ఇక మిగిలిన నాలుగు వారాల్లో మూడు వారాలు ఒక్క శ్రావణ మాసంలోనే మహత్తు కలవిగా ఎంచ బడుతున్నాయి. శ్రావణ మాసంలో శని వారాలు, మంగళ వారాలు, శుక్ర వారాలు ఎక్కువ నియమ నిష్టలను కోరేవిగా ఉన్నాయి. శ్రావణ సోమవారం శివారాధన, శ్రావణ మంగళవారం - గౌరీ పూజ, శుక్రవారం - వరలక్ష్మీ వ్రతం, శనివారం - విష్ణు పూజ, నాగుల చవితి, నాగపంచమి, గరుడ పంచమి, శ్రీకృష్ణ జన్మాష్టమి, పుత్రదైకాదశి, ఉపాకర్మ (యజ్ఞోపవీత ధారణం), రాఖీ పండుగ, హయగ్రీవ జయంతి, అజైకాదశి, పొలాల అమావాస్య, మొదలగు పండుగలు ఉండే శ్రావణమాసం లక్ష్మీపార్వతులకేగాక, హిందువులకు అత్యంత ఇష్టదాయకం. ప్రధానంగా ఈ మాసంలో మహిళలకు వరలక్ష్మీ వ్రతం, నూతన వివాహిత యువతులకు మంగళ గౌరీ వ్రతం ఆచరించే సాంప్రదాయం ఉంది. శ్రావణం దేవుడికి, భక్తుడికి అనుసంధానం కావించే మాసం. జలప్రియుడైన గంగాధరునికి దోసెడు నీటితో అభిషేకించి, పిడికెడు భస్మం పూసి, ఒకే ఒక్క మారేడు పత్రం సమర్పించి, కైమోడ్పులిడితే సంతుష్టుడై సర్వ భోగాలను సమకూర్చగలడని ప్రతీతి. బోలా శంకరుడు జల (గంగా) ప్రియుడు. ఈ నెల శుక్ర వారంతో శ్రావణ మాసారంభం కానుండగా, నెల రోజులపాటు వివిధ ఆలయాలలో, శివ పంచాయతనాలలో, ప్రత్యేక ధార్మిక కార్యక్రమాలు నిర్వ హించ నున్నారు. శివాలయాలలో అనునిత్యం మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సకృతావర్తన రుద్రాభిషేకాలు అష్టోత్తరాలు, లలిత సహస్రనామాలు పారాయణ కార్యక్రమాలను నిర్వహించ నున్నారు. శ్రావణ, భాద్రపద మాసాలు వర్షాకాలం. ఈ కాలంలో వర్షాలు పడతాయి. అన్ని రకాల ఆహార పదార్థాలు తినకుండా జాగ్రత్త వహించాలి. శరీరంలో వేడి పుట్టించే ఆహార పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి.

రామ కిష్టయ్య సంగనభట్ల.
9440595494

## తెలుగు సినిమాకు శోభను చేకూర్చిన నటరత్నం కైకాల

### కైకాల సత్యనారాయణ జయంతి



**తెలుగు వెండితెరపై నటనకు గౌరవాన్ని తీసుకొచ్చిన గొప్ప నటుల్లో కైకాల సత్యనారాయణ పేరు శాశ్వతంగా నిలిచి పోతుంది. పాత్రను ప్రాణంగా భావిం చిన ఆయన, విలక్షణ నటనకు, గంభీర స్వరానికి, ఆచరణాత్మక అభినయానికి నిలువెత్తు రూపం. ఆరు దశాబ్దాల సినీ జీవితం ద్వారా తెలుగు సినిమా వైభవానికి నిలువెత్తు రూపంగా నిలిచిన అద్భుత నటుడు. ఆయనకు "నవరస నటనా సార్వభౌముడు" అనే బిరుదు మరిచిపోలేని గౌరవం.**

1935 జూలై 25న కృష్ణా జిల్లా కౌతరం గ్రామంలో జన్మించిన కైకాల సత్యనారా యణ చిన్ననాటి నుంచే కళల పట్ల ఆకర్షణ కలిగినవారు. విజయవాడలో విద్యనభ్యాసం చేసిన ఆయన, నటుడిగా ఎదగాలనే ఆశయంతో మద్రాసు వెళ్లారు. తొలి చిత్రం "సిపాయి కూతురు" (1959) ఆయనను వెండితెరకు పరి చయం చేసింది. ఆ చిత్రం ఆశించిన విజయం సాధించక పోయినా, కళపై నిబ ద్ధత ఆయనను వెనక్కి తిప్పలేదు. ఎన్టీఆర్ రూప సారూప్యత ఉండటం వల్ల కొంత కాలం డూప్‌గా పని చేసిన ఆయన, ఆ అనుభవాన్ని తన శక్తిగా మలచు కున్నారు. చలన చిత్రాల్లో ప్రతినాయకుడిగా, సహాయ నటుడిగా, పాత్రల్లో ప్రతి భావాన్ని పండించే పాత్రధారుడిగా తనదైన ముద్ర వేసుకున్నారు. పాలు చిత్రాల్లో ఆయన పాత్రలు ప్రేక్షకుల హృదయాలను తాకే స్ఫూర్తిదాయక రూపాలు. పౌరాణిక చిత్రాల్లో యముడు, రావణాసురుడు, ఘటోత్కచుడు, భీముడు, దుర్యోధనుడు లాంటి పాత్రలు ఆయన చేతుల్లో సజీవంగా మారాయి. ప్రతి పాత్రలో రసాత్మకత, వ్యంగ్య బాణాలు, చతురత భరిత సంభాషణలతో జీవం పోశారు. జానపద చిత్రాల్లో మాంత్రికుడిగా, రాజుగా, పౌరాణిక పాత్రలలో దేవతల వ్యతిరేక శక్తిగా కనిపించినా, పాత్రను సజీవంగా చూపడంలో ఆయనకి సమానులు లేరు. కథానాయకుడిగా కూడా మంచి విజయాలు సాధించిన ఆయన పలు విజయవంతమైన చిత్రాలను నిర్మించారు.

1996లో మచిలీపట్నం నియోజకవర్గం నుండి తెలుగుదేశం పార్టీ తరఫున లోక్‌సభకు ఎన్నికై పార్లమెంటులో సేవలందించారు. సినీ రంగంలోనూ, రాజకీయాల్లోనూ స్పష్టత, చిత్తశుద్ధితో ప్రజలతో మమేకమయ్యారు. ఎన్టీఆర్ కు అత్యంత సన్నిహితుడిగా, నమ్మకమైన సహచరుడిగా ఆయన రాజకీయ చరిత్రలో చోటు సంపాదించారు.కైకాల ప్రత్యేక గొంతు ఆయుధంగా, నటన కవచంగా పనిచేసింది. అతిశయంగా కాకుండా, అర్థవంతంగా పలికే ఆయన గళం ప్రతి డైలాగ్‌ను తగిన బరువుతో ప్రేక్షకులకు అందించేది. "నన్ను పిలిచేది నీవేనా?" వంటి అనేక సంభాషణలు వెండితెరపై మోత మోగించినవి. డబ్బింగ్ కళాకారుడిగా కూడా తన గొంతుతో పాత్రలకు బలాన్నిచ్చారు.

మానవతా విలువలకు నిత్యం నిలబడిన కైకాల సత్యనారాయణ 2011లో "కైకాల సత్యనారాయణ ఫౌండేషన్"ను స్థాపించారు. దీని ద్వారా వృద్ధ కళాకారులకు, అశక్తులకు ఆర్థిక సహాయం అందించారు. కేవలం నటుడిగా కాకుండా సేవా దృక్పథంతో జీవించిన వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారు. 777కు పైగా చిత్రాల్లో నటించిన ఆయనకు "రఘుపతి వెంకయ్య" లైఫ్‌టైమ్ అచీవ్‌మెంట్ అవార్డు, నంది అవార్డులు, ఫిల్మ్‌ఫేర్ గౌరవాలు లభించాయి. ఇది, ఆయన శ్రమ, అంకితభావానికి గుర్తింపు. పౌరాణికం నుంచి ఆధునికం వరకు, సామాజికం నుంచి కుటుంబ కథా చిత్రాల వరకూ ప్రతి కోణంలో ఆయన నాటనా నైపుణ్యం మెరిపించింది. 2022 డిసెంబరు 23న ఈ మహా నటుడు పరమపదించారు. కానీ ఆయన నటన, గళం, గొప్పదనానికి మరణం లేదు. ఆయన జీవితానుభవం, నటనా అర్థవంతత, పాత్రల వైవిధ్యం తెలుగు సినీ చరిత్రలో చిరస్థాయిగా నిలిచి పోతాయి."నటించటం నా జీవం %-% భావాలే నా ఆయుధం" అన్నట్టు జీవించిన కైకాల సత్యనారాయణ తెలుగు సినిమాకు వరంగా వచ్చిన నటరత్నం. ఆయన నటనా స్ఫూర్తి తరతరాలకు మార్గదర్శకంగా మిగిలి పోతుంది.

రామ కిష్టయ్య సంగన భట్ల
సీనియర్ ఇండిపెండెంట్
జర్నలిస్ట్ కాలమిస్ట్...9440595494

# తెలుగు సాహిత్యానికి ఇంద్రగంటి ఎనలేని సేవలు

## ఇంద్రగంటి శ్రీకాంత శర్మ వర్ధంతి

**తెలుగు సాహితీ ప్రపంచంలో సుపరిచితులైన సాహితీవేత్త ఇంద్రగంటి శ్రీకాంతశర్మ. ఆయన స్పృశించని సాహితీ ప్రక్రియ దాదాపు లేదనే చెప్పాలి. పండిత వంశంలో జన్మించి, సాహితీ వారసత్వాన్ని పుణికి పుచ్చుకుని, సినిమా పాటలు రాసిన కవిగా, పండితునిగా, కథా రచయితగా, పత్రికా సంపాదకునిగా, ఇంద్రగంటి శ్రీకాంతశర్మ ప్రత్యేక గుర్తింపు పొందారు.తూర్పు గోదావరి జిల్లా, రామచంద్ర పురంలో శ్రీకాంత శర్మ మే 29 1944 న జన్మించారు. ఆయన తండ్రి ఇంద్రగంటి హనుమచ్ఛాస్త్రి కవి గొప్ప కవి. తెలుగు పొట్టి కథలకు "కథానిక" అనే అద్భుతమైన పేరు సూచించి, ఆ సాహితీ ప్రక్రియకు ఒక సమున్నత స్థానాన్ని కల్పించిన హనుమచ్ఛాస్త్రి గొప్ప కవి**


**కావడం మూలాన, చిన్ననాటి నుండే సాహిత్య వాతావరణంలో పెరిగిన శ్రీకాంత శర్మ, విద్యార్థి దశలోనే రచనా వ్యాసంగం చేపట్టారు. తెలుగులో ఎం. ఏ. పట్టభద్రులై, తర్వాత అభ్యుదయ కవిగా శర్మ పేరొందారు.**

అనేక? లలిత గేయాలు కవితలు, సాహిత్య వ్యాసాలతో పాటు రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలను రచించారు. జన్మనిచ్చిన పితృ దేవుల వారసత్వాన్ని నిలబెట్టడంతో పాటు, అర్థవంతమైన రచనలెన్నో చేసి, సాహితీ ప్రియుల హృదయాలలో చెరగని ముద్ర వేశారు శ్రీకాంత శర్మ. అపురూపమైన భావావేశం సొంతం చేసుకొని, ఆవేశాన్నైనా, ఆవేదననైనా అక్షరాల్లో లయబద్ధంగా అమర్చ గలగడం, పాఠకుల మనసులతో పాటు, మెదళ్ళనీ రచనల ద్వారా కదిలించ గలగడం శ్రీకాంత శర్మ ప్రత్యేకతలు.

పలు తెలుగు సినిమాల్లో ఆయన పాటలు రాశారు. 'కృష్ణావతారం', 'నెలవంక', 'రావుగోపాలరావు', 'రెండుజెళ్ల సీత', 'పుత్తడిబొమ్మ', 'చైతన్యరథం' వంటి చిత్రాల్లో శ్రీకాంత శర్మ పాటలు రాశారు. తన కుమారుడు ఇంద్రగంటి మోహనకృష్ణ తెరకెక్కించిన 'సమ్మోహనం' సినిమాలోనూ ఆయన పాటను రాశారు.

ఆంధ్రజ్యోతి వారపత్రికలో ఉప సంపాదకులుగా ఉద్యోగ జీవితం మొదలు పెట్టినా, కొంతకాలం సినిమా రంగంలో పని చేసినా, ఆలిండియా రేడియోలో అడుగు పెట్టాకనే శ్రీకాంతశర్మ సృజనాత్మకత పూర్తిగా రెక్కలు విప్పుకుంది. ఆయన రచించిన ఎన్నో సంగీత రూపకాలు జాతీయ స్థాయిలో బహుమతులు అందుకున్నాయి. ఆయన రచించిన లలిత గీతాలు ఈనాటికీ బహుళ ప్రాచుర్యంలో ఉన్నాయి. తెలుగు నాటక రంగానికీ, తెలుగు సాహిత్య రంగానికీ ఆయన చేసిన కృషి ఎన్నదగినది.

1976లో ఆకాశవాణి విజయవాడ కేంద్రంలా అసిస్టెంట్ ఎడిటర్ గా శర్మ చేరాడు. తెలుగు ప్రసంగాల శాఖకు ప్రముఖ ఆధ్యాత్మిక



ప్రాసంగికులు ఉషశ్రీకి సహాయకునిగా సంస్కృత కార్యక్రమాలు నిర్వహించారు. శర్మ వివిధ పత్రికలలో గేయాలు, కవితలు, సాహిత్యవ్యాసాలు వ్రాశారు. అనేక రేడియో నాటికలు, నాటకాలు, డాక్యుమెంటరీలు, సంగీత రూపకాలు రచించారు. రేడియో ప్రసంగాలు చేశాడు. 1994లో ప్రోగ్రాం ఎగ్జిక్యూటివ్ గా నిజామాబాద్ కేంద్రంలో పని చేశాడు. 1995లో స్వచ్ఛంద పదవీ విరమణ చేసి ఆంధ్రప్రభ సచిత్ర వారపత్రిక సంపాదకులుగా చేరారు.

1977లో అనుభూతి గీతాలు కవితా సంపుటికి ఫ్రీవర్స్ ఫ్రంట్ పురస్కారం, 1979లో నూతలపాటి సాహితీపురస్కారం, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో అమరామరం డాక్యుమెంటరీకి ప్రథమ బహుమతి, 1981లో ఆకాశవాణి వార్షిక పోటీలలో వర్షానందిని సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1986లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నేనుకాని నేను సృజనాత్మక రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మాటా - మౌనం సంగీత రూపకానికి ప్రథమ బహుమతి, 1988లో ఆకాశవాణి వార్షిక పోటీలలో నిశ్శబ్దగమ్యానికి ద్వితీయ బహుమతి, 1990లో ఆకాశవాణి వార్షిక పోటీలలో మెట్లకు ద్వితీయ బహుమతి, తదితరాలు సొంతం చేసుకున్నారు.ఆయన సతీమణి ఇంద్రగంటి జానకీబాల ప్రముఖ రచయిత్రి. నవలా రచయిత్రిగా, రేడియో కళాకారిణిగా, లఘు కథల రచయిత్రిగా, కవయిత్రిగా సుపరిచితులు.

కుమార్తె కిరణ్మయి కూడా లఘు చిత్రాలు తీస్తూ తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చు కున్నారు. కుమారుడు ఇంద్రకంటి మోహన కృష్ణ సినీ దర్శకునిగా మంచి గుర్తింపు పొందారు. దర్శకునిగా ఆయన తొలి చిత్రం 2004లో గ్రహణంకు భారత జాతీయ చలన చిత్ర పురస్కారం, ఉత్తమ నూతన దర్శకులుగా నంది పురస్కారంతో పాటు ఆ సినిమాకు 11 అవార్డులు దక్కడం విశేషం. 2006లో మాయాబజార్, 2008 లో అష్టా చమ్మా, 2011లో గోల్కొండ హైస్కూల్, 2013లో అంతకు ముందు ఆ తర్వాత ( ఉత్తమ కథా రచయిత గా నంది అవార్డు), 2015లో బందిపోటు, 2016లో జెంటిల్ మాన్, 2017 లో అమీతుమీ, 2018లో సమ్మోహనం, 2020లో వి. తదితర చిత్రాలలో తన ప్రతిభను చాటారు.

రామ కిష్టయ్య సంగన భట్ల సీనియర్
ఇండిపెండెంట్ జర్నలిస్ట్
కాలమిస్ట్...9440595494











# శ్రావణం... శుభ శోభితం

- పుణ్య స్నానాలు..ప్రత్యేక పూజారాధనలు
- ఇక ప్రతి ఇంట్లో ఆధ్యాత్మిక చింతన
- భక్తులతో కిటకిటలాడనున్న ఆలయాలు
- నేటి నుంచి శ్రావణ మాసం ఆరంభం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (నినాదం):** శ్రవణా నక్షత్ర ప్రవేశంతో ప్రారంభమయ్యే శ్రావణమాసం అంటే మహాశివుడికి అత్యంత ప్రీతిపాత్రమని భక్తుల నమ్మకం. ప్రకృతి రమణీయతకు, భక్తిభావనకు శ్రావణమాసం శుభప్రదం. చాంద్రమానం ప్రకారం ఏడాదిలో ఐదో మాసం శ్రావణం. ఈ మాసం ఎంతో గొప్పదిగా చెప్ప బడుతుంది. శివుడు, విష్ణువు, లక్ష్మీదేవిని ఈ నెలలో భక్తిశ్రద్ధలతో వేడుకున్న వారికి విశేష ఫలితాలు లభ్య మవుతాయి. శ్రావణ మాసంలో గృహ నిర్మాణాన్ని ఆరంభించడం మంచిదని మత్స్య పురాణం వివరిస్తోంది. శ్రావణం మహిళల మాసంగాను, పండుగల మాసంగాను పేరొందింది. నెలంతా ఇల్లు వాకిళ్లు నిత్య శోభితంగా సర్వంగా సుందరంగా భాసిల్లుతాయి. మహిళలు పవిత్ర మాసంగా ఆచరిస్తూ వరలక్ష్మీ వ్రతాలు, మంగళ గౌరీ వ్రతాలను నియమనిష్టలతో జరుపుకోవడం ఆనవాయితీ.

ప్రత్యేక ఉపవాస దీక్షలతో ఇష్ట దైవాలను వేడుకుంటూ సుఖమయ జీవితాన్ని గడిపేందుకు ఈ మాసం ఎంతో అనువైందిగా భావిస్తారు. లోకానికి భగవద్గీతను ప్రబోధించిన శ్రీకృష్ణ భగవానుడు ఈ మాసంలోనే జన్మించాడు. హయగ్రీవ జయంతి, శ్రీ వెంకటేశ్వర స్వామి జన్మదినోత్సవం కూడా ఈ మాసంలోనే వస్తుంది. అందుకే శైవక్షేత్రాలన్నీ వివిధ పూజలతో కిటకిట లాడుతుంటాయి. శివుడిని శ్రావణంలో కొలిస్తే లభించే ప్రతిఫలం ఏడాది పొడువునా కొలిచినంత సమానమని పురాణాలు ప్రవచిస్తున్నాయి. ఈ నెలలో ప్రతి సోమవారం మహా లింగార్చన ఉంటుంది. ఈ సమయంలో శ్రీ మహావిష్ణువును శివుడు కూడా పూజిస్తారని, భక్తులు మనసుతో ఆరాధిస్తే నవ గ్రహాలు శాంతిస్తాయని పండితులు చెబుతున్నారు. అందుకే ఈ మాసంలో అభిషేకాలు, గౌరీవ్రతాలు అధికంగా జరుగుతాయి.

**ఇండ్లన్నీ ఆధ్యాత్మికతో నిండుకుంటాయి**

శ్రావణ మాసంలో ఇండ్లన్నీంటికి ఆధ్యాత్మిక శోభ సంతరించుకుంటాయి. పూజా పునస్కారాలు, వ్రతాలతో మహిళలు బిజీగా మారనున్నారు. శ్రీ మహావిష్ణువు, ఆయన సతీమణి లక్ష్మీదేవికి శ్రావణ మాసంలో వ్రతాలు, పూజలు అంటే మహా ఇష్టమని చెబుతుంటారు. వీటిని ఆచరించే భక్తులు విశేష ఫలితాలు పొందుతారని ప్రతీతి. అందుకే ఈ నెలలో పూజలు, వ్రతాలు ఎక్కువ. చాంద్రమాసం ప్రకారం శ్రావణాన్ని ఐదో నెలగా పరిగణిస్తారు. ఈ నెల పౌర్ణమి రోజు చంద్రుడు శ్రావణ నక్షత్రం సమీపంలో సంచరిస్తుంటాడు. కనుక ఈ నెలకు శ్రావణ మాసం అనే పేరు వచ్చింది. శ్రీ మహావిష్ణువు జన్మ నక్షత్రం 'శ్రావణ నక్షత్రం'. ఈ పేరుతో ఏర్పడిన శ్రావణ మాసం విష్ణు పూజలకు ప్రసిద్ధి. ఈ నెలలో వచ్చే మంగళ, శుక్ర, శనివారాలు అత్యంత పుణ్య ప్రదమైన రోజులని చెబుతారు. ఈ పక్షంలోని ఒక్కో రోజు ఒక్కో దేవుడికి పూజ చేయాలని శాస్త్రాలు ప్రవచిస్తున్నాయి. పాఢ్యమి రోజు బ్రహ్మదేవుడు, విదియ- శ్రియపతి, తదియ-పార్వతిదేవి, చవితి- వినాయకుడు, పంచమి- శశి, షష్ఠి - నాగ దేవతలు, సప్తమి - సూర్యుడు, అష్టమి-దుర్గాదేవి, నవమి-మాతృదేవతలు, దశమి- ధర్మరాజు, ఏకాదశి-మహర్షులు, ద్వాదశి- శ్రీమహావిష్ణువు, త్రయోదశి- అనుంగుడు, చతుర్ద శి- పరమశివుడు, పూర్ణిమ- పితృదేవతలకు పూజలు చేస్తే ఎలాంటి సమస్యలు రావని, ఆయురారోగ్యాలు వృద్ధి చెందుతాయని పురాణాలు చెబుతున్నాయి. శ్రావణ మాసంలో కొత్తగా పెళ్లయిన యువతులు ఈ వ్రతాన్ని ఆచరించడం అన్ని విధాల మంచిదని పెద్దలు చెబుతారు.

**శాస్త్రీయతతో శుభ్రత..**

ఏడాది మొత్తంలో ఒక్క శ్రావణంలోనే సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉంటుంది. దీన్ని దృష్టిలో పెట్టుకుని శ్రావణ మాసాన్ని పవిత్రంగా గడిపేలా రూపొందించినట్లు తెలుస్తోంది. వర్షాలతో అతిసారా, డయేరియా, మలేరియా వంటి అంటు వ్యాధులు ప్రబలుతాయి. ఆధ్యాత్మికత మాటున పరిసరాలు పరిశుభ్రత పాటించడం, శాఖాహారం భుజించేలా శ్రావణ మాసాన్ని పేర్కొంటారు.



**పండుగలు..పర్వదినాలు**

**29న నాగుల పంచమి**

శ్రావణమాసం ప్రారంభమైన తర్వాత వచ్చే తొలి పండుగ నాగుల పంచమి. ఈ నెల 29న నాగుల పంచమి రోజున మహిళలు పుట్టల్లో పాలు పోస్తారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇంటి ఆడపడుచు గడప కడిగి బొట్టు పెట్టి హారతి ఇచ్చి ఆశీర్వది స్తుంది. పుట్టలో పాలు పోసి పసుపు కుంకుమలు చల్లి, కొబ్బరి కాయలు కొడుతారు. ఇంటిల్లిపాదిని చల్లంగా చూడాలని నాగదే వతను మొక్కుకుంటారు.

**ఆగస్టు 8న వరలక్ష్మీ వ్రతం..**

మహిళలు ఆచరించే అతి ప్రధానమైన వ్రతం శ్రీ వరలక్ష్మీ వ్రతం. పౌర్ణమికి ముందు వచ్చే శుక్రవారం శ్రావణంలో వచ్చే రెండో శుక్రవారం ఈ వ్రతాన్ని మహిళలు నిష్టగా ఆచరిస్తారు. కొబ్బరి కాయకు పసుపు పూసి అమ్మవారి ఆకారానికి పూజలు చేస్తారు. అనంతరం సామూహిక కుం కుమార్చన ఉంటుంది.

**ఆగస్టు 9న రాఖీపౌర్ణమి..**

అన్నా చెల్లెళ్ల అనుబంధానికి ప్రతీక అయిన రాఖీపౌర్ణమిని ఆగస్టు 9న జరుపుకోనున్నారు. కష్టసుఖాల్లో తోడు ఉండాలని సోదరి రాఖీ కడుతుంది. ఇదే రోజున బ్రాహ్మణ, క్షత్రియ, వైశ్యులు యజ్ఞోపవీతధారణ చేస్తారు. పాత జంధ్యం తీసి కొత్తది ధరిస్తారు.

**ఆగస్టు 16న శ్రీకృష్ణ జన్మాష్టమి**

శ్రీకృష్ణుడి జన్మదినం ఆగస్టు 16సందర్భంగా హిందువు లంతా కోలాహలంగా భక్తి శ్రద్ధలతో జరుపుకునే వేడుక ఇది. ఉట్టి కొట్టే కార్యక్రమంలో చిన్నా పెద్దా తేడా లేకుండా పాల్గొంటారు.

శుక్ల పక్ష పంచమి నాడు సోదరులున్న మహిళలు ఆచరించే వ్రతం ఇది. చతురస్రాకార మండపంలో బియ్యం పోసి ప్రతిమను దానిపై ఉంచి పాము పడగ కింద గౌరీదేవిని ప్రతిష్టించి భక్తితో పూజిస్తారు.

**అఖండ దీపారాధన..**

లక్ష్మీ కటాక్షం పొందాలనుకునే మహిళలు నెల రోజుల పాటు నిర్విరామంగా అఖండ దీపాన్ని వెలిగిస్తారు.

**మహాన్యాస పూర్వ రుద్రాభిషేకాలు..**

ఈ పూజను ప్రతీ సోమవారం 11మంది రుత్వికులు ఒక్కొక్కరు 11రుద్రాలు పఠిస్తూ పూజిస్తారు. శివలింగానికి ఫల, పంచామృత క్షీరాభిషేకాలు చేస్తారు.

**మహాలింగార్చన..**

సోమవారం సాయంత్రం ప్రదోష కాలపూజ సంద ర్భంగా మహాలింగార్చన ఉంటుంది. శివుని ఆల యాల్లో మొదటి, రెండు, నాలుగో సోమవారాల్లో, శ్రీ భీమేశ్వరాలయాల్లో మహాలిం గార్చన జరుగుతుంది.

**గౌరీవ్రతం..**

నూతన దంపతులు ప్రతీ సోమవారం రంగవల్లులతో గౌరీదే విని అలంకరిస్తారు. సౌభాగ్యం ప్రసాదించాలని అమ్మవారిని, ఐశ్వర్యం ఇవ్వాలని ఈశ్వరున్ని పూజిస్తారు.

ముత్తైదువల పూజ..

ప్రతీ శుక్రవారం కాళ్లకు పసుపు, పారాణి పూసి ముత్తైదువలను పూజిస్తారు. గోధూళి వేళ ఆలయాల్లో మహాలక్ష్మీ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తారు.

**సకల శుభాలు కల్గించేది శ్రావణ మాసం..**



శ్రావణ మాసం ఎంతో శుభకరం. ఉపవాస వ్రతా లు నిర్వహిస్తూ శివపూజ చేసుకుంటే సకల శుభాలు కలుగుతాయి. ఏకాగ్రతతో శివునిపైకి మనోవాక్కాయ కర్మలను ఏకోన్ముఖం చేస్తే పాపాలు తొలగి, మంగళ కరమైన సుఖాలు సంతృప్తికరమైన జీవితాన్ని ఈశ్వ రుడు ప్రసాదిస్తాడు. సంస్కృతీ, సంప్రదాయాలను పాటిస్తూ నియమ నిబంధనలతో విశేష పూజలు, అభిషేకార్చనలు నిర్వహిం చుకోవాలి. ఈ మాసంలో మహిళలు చేసే పూజలు పుణ్యప్రదమైనవి. ఈ నె లంతా ఆలయాల్లో ప్రతి రోజు పూజలు నిర్వహిస్తారు. శ్రావ ణమాసం శు భకార్యాలకు అనుకూలం. లక్షపత్రి పూజలు నిర్వహిస్తే మహాశివుడి కరుణతోపాటు ముక్తి లభిస్తుంది. భక్తులు ఎక్కువ లక్షపత్రి పూజలపై ఆసక్తి చూపుతారు. కాళేశ్వరం లో ద్విలింగాలకు లక్షపత్రి పూజచేస్తే స్వామివారి మోక్షం లభిస్తుంది.

– పనకంటి ఫణీంద్రశర్మ, ఉపప్రధాన అర్చకుడు, కాళేశ్వరం దేవస్థానం

---

నినాదం మార్కెట్

## మహిళలకు గుడ్‌న్యూస్.. భారీగా పతనమైన బంగారం ధర



ఆగకుండా పరుగులు పెడుతున్న బంగారం ధర లక్ష దాటేసింది. అయితే నిన్న తులం బంగారంపై రూ.1040 వరకు పెరిగిన విషయం తెలిసిందే. అయితే తాజాగా జూలై 24న మధ్యాహ్నం సమయానికి భారీగా తగ్గుముఖం పట్టింది. 24 క్యారెట్ల తులం బంగారం పై ఏకంగా 1360 రూపాయలు తగ్గింది. నిన్న తులం ధర లక్షా 2,330 రూపాయలు ఉండగా, ఈ రోజు లక్షా 970 రూపాయలకు దిగి వచ్చింది. ఇక 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారంపై 1250 రూపాయలు తగ్గి ప్రస్తుతం 92,550 రూపాయలకు చేరుకుంది. ఇక వెండి విషయానికొస్తే వెయ్యి రూపాయలు తగ్గి ప్రస్తుతం కిలో వెండి ధర లక్షా 18 వేల రూపాయలకు చేరుకుంది.

**ఇది కూడా :** అయితే ఇటీవల నుంచి బంగారం ధరలు భగ్గుమంటున్నాయి. ఇది సాధారణ కుటుంబాలకు పెద్ద తలనొప్పిగా మారింది. పెళ్లిళ్లు, ఇతర వేడుకలకు బంగారం కొనాలంటేనే సామాన్యులకు పెద్ద సవాలుగా మారిపోయింది. అయితే ఇప్పుడు కొంత ఊరట వచ్చింది. అయినా తులం ధర లక్ష రూపాయలకుపైనే ఉంది. గత కొద్ది రోజులుగా పెరుగుతూ వచ్చిన పసిడి ధరలు ఈ రోజు కాస్త తగ్గిపోయాయి.

**ఇప్పట్లో బంగారం కొనడం మంచిదేనా?**

మీరు పెళ్లిళ్లు, భవిష్యత్ పెట్టుబడి, ఉంగరాలు, గిఫ్ట్‌లు వంటి విషయాలకు బంగారం కొనాలని ప్లాన్ చేస్తే ప్రస్తుతం ఉన్న ధరలు మంచి అవకాశమే అని చెప్పొవచ్చు. ఎందుకంటే ఇవి తాత్కాలిక తగ్గుదలలు కావచ్చు. త్వరలోనే మరింత పెరిగే అవకాశం ఉందని బులియన్ మార్కెట్ నిపుణులు అంచనా వేస్తున్నారు.

**ధరల పెరుగుదలకు కారణాలు:**

ఈ ధరల పెరుగుదలకు అనేక కారణాలు ఉన్నాయి. అంతర్జాతీయ, దేశీయ కారణాలు ఉన్నాయి. అమెరికా డాలర్ బలపడటం, ఆసియా మార్కెట్లలో డిమాండ్ పెరగడం వంటి అంశాలు బంగారం ధరలను ప్రభావితం చేస్తున్నాయి. అదనంగా, కేంద్ర బ్యాంకుల బంగారం నిల్వలు, ద్రవ్యోల్బణం, వడ్డీ రేట్లలో హెచ్చుతగ్గులు కూడా ఈ ధరల పెరుగుదలకు దోహదం చేస్తున్నాయి. వెండి ధరల పెరుగుదలకు పారిశ్రామిక డిమాండ్, ముఖ్యంగా ఎలక్ట్రానిక్స్, సోలార్ ఎనర్జీ సెక్టార్లలో ఉపయోగం, ఒక ప్రధాన కారణంగా మారింది.



## భార్యాభర్తలకు గుడ్‌న్యూస్.. ఈ స్కీమ్‌లో డిపాజిట్ చేస్తే నెలకు రూ.9 వేలు

ఈ మధ్య చాలా మంది పోస్ట్ ఆఫీస్ పథకాల వైపు మళ్లుతున్నారు. పోస్టాఫీస్ స్కీమ్స్ రిస్క్ లేకుండా బెస్ట్‌గా ఉండడమే దీనికి కారణం. పోస్ట్ ఆఫీస్ పథకాలు దేశవ్యాప్తంగా బాగా పాపులర్ అవ్వగా..చాలా మంది పెట్టుబడులు పెడుతున్నారు. పోస్ట్ ఆఫీస్ నెలవారీ ఆదాయ పథకంతో మంచి ప్రయోజనాలు పొందొచ్చు. ఈ పథకంలో ఒకసారి డబ్బు పెట్టుబడి పెట్టడం ద్వారా.. ప్రతి నెలా మంచి ఇన్‌కమ్ లభిస్తుంది. దీంతో చాలా మంది ఈ స్కీమ్‌ను ఎంచుకుంటున్నారు.

**పోస్ట్ ఆఫీస్ మంత్లీ ఇన్‌కమ్ స్కీమ్ అంటే ఏమిటి?**

మీరు ఈ స్కీమ్‌లో కేవలం రూ. 1,000 తో ఖాతాను తెరవవచ్చు. ఇందులో సింగిల్, జాయింట్ అకౌంట్స్ తీసుకోవచ్చు. సింగిల్ ఖాతాలో గరిష్ఠంగా రూ. 9 లక్షలు జమ చేయవచ్చు. జాయింట్ ఖాతాలో రూ. 15 లక్షల వరకు డిపాజిట్ చేసుకోవచ్చు. ఇందులో ప్రతి నెలా వడ్డీ వస్తుంది. ప్రస్తుతం ఈ పథకంపై




7.4శాతం వార్షిక వడ్డీని అందిస్తుంది. ఈ పథకం యొక్క కాలవ్యవధి 5 ఏళ్లు ఉంటుంది. మీరు కోరుకుంటే మరో 5 ఏళ్లు పొడిగించవచ్చు.

**మీరు పిల్లల పేరుతోనూ అకౌంట్..**

మీరు ఈ పథకాన్ని 10ఏళ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న మీ పిల్లల పేరుతో కూడా తెరవొచ్చు. దీని నుండి ప్రతి నెలా వచ్చే వడ్డీని పిల్లల పాఠశాల ఫీజులు లేదా ఇతర ఖర్చులకు ఉపయోగించవచ్చు. వివాహం తర్వాత బలమైన ఆర్థిక ప్రణాళిక కావాలనుకునే జంటలకు కూడా ఈ పథకం బెస్ట్ ఆప్షన్.

**ఈ పథకం ఎలా పనిచేస్తుంది?**

ఈ పథకంలో డిపాజిట్ అమౌంట్‌పై వార్షిక వడ్డీని 12 భాగాలుగా విభజించి ప్రతి నెలా ఖాతాలో వేస్తారు. నెలవారీ వడ్డీని విత్ డ్రా చేసుకోకపోతే, అది మీ పోస్ట్ ఆఫీస్ పొదుపు ఖాతాలో డిపాజిట్ అవుతూనే ఉంటుంది. కాల వ్యవధి తర్వాత మొత్తం ప్రిన్సిపల్ అమౌంట్‌ను కూడా తిరిగి పొందుతారు.

**మీరు నెలకు ఎంత సంపాదిస్తారు?**

మీరు మీ జీవిత భాగస్వామితో కలిసి జాయింట్ అకౌంట్ తెరిచి రూ.15 లక్షలు పెట్టుబడి పెడితే.. మీకు సంవత్సరానికి దాదాపు రూ. లక్షా 11 వేల వడ్డీ లభిస్తుంది. అంటే ప్రతి నెలా దాదాపు రూ.9,250 స్థిర ఆదాయం ఉంటుంది. మీరు సింగిల్ అకౌంట్‌లో రూ.9 లక్షలు పెట్టుబడి పెడితే, మీకు వార్షిక వడ్డీ రూ.66,600 లభిస్తుంది. ప్రతి నెలా దాదాపు రూ.5,550 ఆదాయం లభిస్తుంది. మీ ఆర్థిక అవసరాలు మరియు లక్ష్యాలకు సరిపోయేలా పెట్టుబడి పెట్టాలి. ఖాతా తెరిచే ముందు అన్ని నిబంధనలను తెలుసుకోవాలి. ఈ పథకం తక్కువ రిస్క్‌తో స్థిరమైన ఆదాయాన్ని అందిస్తుంది.

## ఇకపై క్రెడిట్ కార్డ్స్ నుంచి నగదును టి వాలెట్‌కు ట్రాన్స్‌ఫర్ చేసుకోవచ్చు




తెలంగాణ ప్రభుత్వం డిజిటల్ పేమెంట్స్‌ను మరింత అందుబాటులోకి తెచ్చే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. ఇకపై టీ-వాలెట్ ఖాతాల్లోకి నేరుగా క్రెడిట్ కార్డులతో నగదు జమ చేసుకోవచ్చని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు ప్రకటించారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం.. క్రెడిట్ కార్డు ద్వారా టీ-వాలెట్‌కి నేరుగా డబ్బులు పంపించుకునే సౌలభ్యం కల్పించారు. దీన్ని ద్వారా అమలు చేయనున్నారు. దీంతో డబ్బులు వెంటనే క్రెడిట్ అయ్యే చాన్స్ ఉంటుంది. ఈ సదుపాయాన్ని ఉపయోగించుకునే వినియోగదారులపై భారం పడకూడదని ప్రభుత్వం నిర్ణయించింది. అందుకే క్రెడిట్ కార్డ్ ద్వారా జమ చేసే డబ్బుపై గరిష్ఠంగా 2 శాతం సర్వీస్ చార్జీ మాత్రమే ఉంటుందని మంత్రి తెలిపారు. టీ-వాలెట్ వినియోగం రాష్ట్రవ్యాప్తంగా వేగంగా పెరుగుతోందని మంత్రి వివరించారు. ఏడాదిలో ఈ ప్లాట్‌ఫామ్ ద్వారా జరిగిన లావాదేవీలు రూ.4,400 కోట్లు దాటినట్లు వివరించారు. ఇది రాష్ట్రంలో డిజిటల్ వ్యవస్థ ఎంత వేగంగా అభివృద్ధి చెందుతుందో వివరిస్తుందన్నారు. ఈ కొత్త సదుపాయం వల్ల ప్రజలు మరింతగా డిజిటల్ పేమెంట్స్ వైపు వెళ్లే అవకాశం ఉందని, క్రెడిట్ కార్డులను ఉపయోగించే వారికి ఇది బాగా యూజ్ అవుతుందని మంత్రి తెలిపారు. ఇకపై ఎటువంటి ఆలస్యం లేకుండా టీ-వాలెట్ ఖాతాలో డబ్బులు జమ చేసుకోవచ్చన్నారు.

## అంబానీ ఎంత అలసిపోయినా ఆ పని చేయందే నిద్రపోరట



ఆసియాలో అత్యంత ధనవంతుడైన ముఖేష్ అంబానీ లైఫ్ స్టైల్ గురించి తెలుసుకోవాలని చాలా మందికి ఆసక్తి ఉంటుంది. ఆయన దిచ చర్య ఏమిటి? ఎలాంటి ఆహారం తీసుకుంటారో తెలుసుకోవాలనే ఆసక్తి ఉంటుంది. అయితే రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్‌ను ఆయన విజయ రహస్యం ఏమిటని అడిగినప్పుడల్లా ఆయన తన లక్ష్యానికి కట్టుబడి ఉండటం గురించి మాట్లాడుతారు. జరగని విషయాల గురించి ఆలోచించే బదులు భవిష్యత్తు గురించి ఆలోచించాలని ఆయన నమ్ముతారు. అందుకే 68 సంవత్సరాల వయస్సులో ఆయన కోట్లాది మంది యువతకు ఒక ఆదర్శం. మీరు కూడా ముఖేష్ అంబానీ లాగా విజయం సాధించడం ఎలాగో తెలుసుకోవాలనుకుంటే ఈ ప్రశ్నకు సమాధానాన్ని ఆయన కుమారుడు ఆకాష్ అంబానీ స్వయంగా ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. జీవితంలో ముందుకు సాగడానికి తన తండ్రే అతిపెద్ద ప్రేరణ అని ఆకాష్ చెప్పాడు. ఆయన తన కుటుంబంతో పాటు తన పనిని కూడా సరైన రీతిలో నిర్వహిస్తారన్నారు.

**ముఖేష్ అంబానీ పడుకునే ముందు చేసే పని ఇదే..**

ముఖేష్ అంబానీ రాత్రి 2 గంటల వరకు నిద్రపోరని ఆకాష్ అంబానీ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు. గత 40 సంవత్సరాలుగా ప్రతి మెయిల్‌ను స్వయంగా చదివి స్వయంగా సమాధానం ఇస్తారని అన్నారు. ఈ అలవాటు కొన్నిసార్లు అతన్ని ఇబ్బంది పెడుతుంది. ఇంత వయసు వచ్చినప్పటికీ తన జీమెయిల్‌కు వచ్చిన మెయిల్స్ అన్ని కూడా చదివి రిప్లే ఇస్తారని అన్నారు. అతని షెడ్యూల్ ఎంత బిజీగా ఉన్నా, ఎంత అలసిపోయినా తన పని పూర్తి చేసే వరకు నిద్రపోరని అన్నారు.

**ముఖేష్ అంబానీ నికర విలువ:**

ఫోర్బ్స్ రియల్ టైమ్ బిలియనీర్ జాబితా ప్రకారం.. ముఖేష్ అంబానీ ప్రపంచంలోని 16వ ధనవంతుడు. అతని మొత్తం నికర విలువ 107.3 బిలియన్లు.

**నీతా అంబానీ గురించి..**


ఈ సమయంలో ఆకాష్ అంబానీ తన తల్లి నీతా అంబానీని ప్రశంసిస్తూ, ఆమె పని పట్ల ఎంతో మక్కువ చూపిస్తారని, వ్యాపారం అయినా, క్రికెట్ అయినా ప్రతిదీ పరిపూర్ణంగా ఉండాలని కోరుకుంటారని అన్నారు. మనం మ్యాచ్ చూస్తున్నప్పుడు కూడా అమ్మ ప్రతిదీ గమనిస్తుంది..

## నెలకు రూ.210 డిపాజిట్ చేస్తే రూ.5000 పెన్షన్ మీ సొంతం

### ఇదంటే అసలైన స్కీమ్!

వృద్ధాప్యంలో క్రమం తప్పకుండా ఆదాయం గురించి ఆందోళన చెందుతున్న వారికి అటల్ పెన్షన్ స్కీమ్ ఒక మద్దతుగా నిలుస్తుంది. కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం 60 సంవత్సరాల వయస్సు తర్వాత పేదలు, తక్కువ ఆదాయ పౌరులకు ప్రతి నెలా రూ.1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. 18-40 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న ఏ పౌరుడైనా ఈ పథకంలో చేరవచ్చు. ప్రతి నెలా స్థిర మొత్తాన్ని జమ చేయవచ్చు. ప్రభుత్వం కూడా దీనికి కొంత మొత్తాన్ని జమ చేస్తుంది. మీరు పదవీ విరమణ తర్వాత కూడా మీ ఆదాయాన్ని కొనసాగించాలనుకుంటే అటల్ పెన్షన్ యోజన ఒక గొప్ప ఎంపిక. ఈ పథకం ద్వారా 60 సంవత్సరాల వయస్సు తర్వాత మీకు ప్రతి నెలా రూ.1,000 నుండి రూ. 5,000 వరకు పెన్షన్ లభిస్తుంది. కానీ ఈ పెన్షన్ పథకంలో ఎంత మొత్తం జమ చేయబడిందనే దానిపై ఆధారపడి ఉంటుంది. ఒక చందాదారుడు మరణిస్తే ఈ పెన్షన్ అతని జీవిత భాగస్వామికి అందిస్తుంది. ఇది కాకుండా ఇద్దరూ మరణిస్తే మొత్తం డబ్బు నామినీకి అందుతుంది.

**నెలకు రూ. 5000 పెన్షన్ పొందడానికి సులభమైన మార్గం:** అటల్ పెన్షన్ యోజన లో ప్రతి నెలా ఒక చిన్న మొత్తాన్ని జమ చేయడం ద్వారా మీరు పదవీ విరమణ తర్వాత రూ.



5000 వరకు పెన్షన్ పొందవచ్చు. ఉదాహరణకు మీరు 18 సంవత్సరాల వయస్సులో ఉండి రోజుకు రూ. 7 మాత్రమే అంటే నెలకు రూ.210 పెట్టుబడి పెడితే 60 సంవత్సరాల వయస్సు తర్వాత మీరు ప్రతి నెలా రూ. 5000 పెన్షన్ పొందవచ్చు. మీరు నెలకు రూ. 42 మాత్రమే పెట్టుబడి పెడితే, మీరు రూ. 1000 పెన్షన్ ప్రయోజనాన్ని పొందవచ్చు. ఈ పథకంలో కనీసం 20 సంవత్సరాలు పెట్టుబడి పెట్టడం అవసరం. మీరు 40 సంవత్సరాల వయస్సులో పెట్టుబడి పెట్టడం ప్రారంభిస్తే మీరు 60 సంవత్సరాల వయస్సులో పెన్షన్ పొందడం ప్రారంభిస్తారు.

**ఈ పథకానికి అర్హత ఏమిటి? :** అటల్ పెన్షన్ పథకంలో చేరడానికి కొన్ని ముఖ్యమైన షరతులు నిర్ణయించింది కేంద్రం. ఈ పథకంలో దరఖాస్తు చేసుకోవడానికి వ్యక్తి వయస్సు కనీసం 18 సంవత్సరాలు, గరిష్టంగా 40 సంవత్సరాలు ఉండాలి. దీనితో పాటు, దరఖాస్తుదారుడు ఆధార్ కార్డు, కి అనుసంధానించబడిన యాక్టివ్ బ్యాంక్ ఖాతాను కలిగి ఉండాలి. భారతీయ పౌరులు మాత్రమే ఈ పథకం ప్రయోజనాలను పొందుతారని గుర్తించుకోండి.

**అటల్ పెన్షన్ యోజనకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి?:** మీరు అటల్ పెన్షన్ యోజనను సద్వినియోగం చేసుకోవాలనుకుంటే దాని ప్రక్రియ చాలా సులభం. ఈ దశలను అనుసరించండి. ముందుగా మీ సమీప బ్యాంకు శాఖకు వెళ్లి అటల్ పెన్షన్ యోజన ఫారమ్‌ను తీసుకొని దాన్ని పూరించండి. పేరు, వయస్సు, ఆధార్ నంబర్, బ్యాంక్ ఖాతా వివరాలు మొదలైన ఫారమ్‌లో అడిగిన సమాచారాన్ని పూరించండి. అవసరమైన పత్రాలను జత చేయండి. తరువాత ఫారమ్‌ను సమర్పించిన తర్వాత, బ్యాంక్ అధికారులు మీ సమాచారాన్ని ధృవీకరిస్తారు. ఈ సమయంలో మీరు రూ.1000 నుండి రూ.5000 వరకు ఏ పెన్షన్ పథకాన్ని ఎంచుకోవాలనుకుంటున్నారో అడుగుతారు. ప్రక్రియ విజయవంతంగా పూర్తయిన తర్వాత, మీ ఖాతా పథకానికి లింక్ చేయబడుతుంది.

## తండ్రికి తగ్గ తనయుడు కేటీఆర్ : కిరణ్ యాదవ్






**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం) :** తెలంగాణలో స్వరాష్ట్ర కాంక్షని రగిలించి సాధించిన ఉద్యమ ధీరుడు, తెలంగాణ జాతిపిత కేసీఆర్ అడుగుజాడల్లో ఆయన ఆశయాన్ని, ఆలోచనను సమర్థవంతంగా ఆచరణలో పెట్టగల ధీశాలి, తండ్రికి తగ్గ తనయుడు కేటీఆర్ అని మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ పేర్కొన్నారు. గురువారం బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటి మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదినం వేడుకలు బిఆర్ఎస్ పార్టీ మియాపూర్ డివిజన్ ప్రెసిడెంట్ బిఎస్ఎన్ కిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో విద్యా వికాస్ స్కూల్ లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యా వికాస్ స్కూల్ లోని పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి కేటీఆర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కేసీఆర్ లాంటి విజనరీ లీడర్ ఐడియాలజీని, ఆశయాలను, ఆలోచనలను సమర్థవంతంగా ఆచరణలో పెట్టగలిగిన ఏకైక నేత కేటీఆర్ మాత్రమేనని నిస్సందేహంగా చెప్పవచ్చునని అన్నారు. అభివృద్ధి, సంక్షేమమే ఆశయంగ నిరంతరం కృషి చేసే వారిని తెలిపారు. ఈ వేడుకల్లో బిఆర్ఎస్ నాయకులు కలిదిండి రోజా, గోపరాజు శ్రీనివాస్ రావు, రాజేష్, శ్రీశైలం, కాసాని శ్రీధర్, నర్సింగ్, గంగారం నర్సింగ్, రాజు, గంగు యాదవ్, సీమల రమేష్, హనుమంతు, ఎల్లేష్, రాజు వడ్డె రాజ్ బి ఆర్ ఎస్ వి మెడ్ ప్లస్ శీను, గోల్కొండ రవి, వసీం, తదితరులు పాల్గొన్నారు.

## పండుగలా కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు



**జవహర్ నగర్, జులై 24(నినాదం):** జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి లో కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు పండుగలా జరిపారు. కార్పొరేషన్ లోని అంబేద్కర్ ప్రధాన చౌరస్తాలో మాజీ మేయర్ మేకల కావ్య, పార్టీ అధ్యక్షుడు కొండల్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గురువారం కేటీఆర్ పుట్టినరోజును పురస్కరించుకొని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా కన్వీనర్ అహ్మద్ భాషా ఆధ్వర్యంలో బాలాజీనగర్ లోని ఆదర్శ ఓల్డేజ్ హోంలో వృద్ధులకు అల్పాహారం, పండ్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ సంగీతా రాజశేఖర్, నాయకులు భార్గవ్ రామ్ సుధాకరాచారి, మహేందర్ యాదవ్, నర్సింహా, శోభా, సంధ్య, ప్రశాంతి తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కేటిఆర్ జన్మదిన సందర్భంగా కేసీఆర్ కిట్లను అందజేసిన ఎమెల్సీ



**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం ) :** బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా "గిఫ్టే స్మైల్" కార్యక్రమంలో భాగంగా శంభీపూర్ లోని ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు కార్యాలయంలో కేసీఆర్ కిట్లను తల్లి బిడ్డలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు, తాజా మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


### దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి
## అన్నదానంలో పాల్గొన్న కార్పొరేటర్





**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం) :** కుత్బుల్లాపూర్ నియోజక వర్గం గాజుల రామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ (ఏ) లో గల శ్రీ ఎల్లమ్మ, పోచమ్మ, నాగదేవత ఆలయంలో, దేవేంద్ర నగర్ పెద్దమ్మ అమ్మవారి ఆలయంలో అంగరంగ వైభవంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ పూజా కార్యక్రమాలలో బిజెపి నేత గాజులరామారం డివిజన్ కార్పొరేటర్ రావుల శేషగిరి పాల్గొని ప్రత్యేక పూజలు జరిపిం చారు. అనంతరం అమావాస్య సందర్భంగా ఆలయాల వద్ద ఏర్పాటుచేసిన అన్న ప్రసాద వితరణలో కార్పొరేటర్ పాల్గొని భక్తులకు స్వయంగా అన్న ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో శ్రీరామ్నగర్ "ఏ" ఆలయ చైర్మన్ నేమూరి సతీష్ గౌడ్, వైస్ చైర్మన్ నేమూరి రమేష్ గౌడ్, ఆలయ ధర్మకర్త నేమూరి నరేష్ గౌడ్, సలహాదారులు ఈశ్వరయ్య, బాలయ్య, లక్ష్మణ్ గౌడ్, జనరల్ సెక్రెటరీ నేమూరీ శ్రీనివాస్ గౌడ్, వైస్ ప్రెసిడెంట్ బీవీ రమణయ్య, అగ్రస్ మహేష్ కుమార్, అమర్, దేవేందర్ నగర్ ఆలయ కమిటీ సభ్యులు దుర్గయ్య, మధు, స్వామి, రాజు, మహేష్, హేమంత్, శ్రీకాంత్, తిమ్మప్ప, సింహాద్రి పాల్గొన్నారు.

## బాధితులకు ఆర్థిక సాయం



**మహేశ్వరం, జులై 24 (నినాదం) :** కల్వకుర్తి నియోజకవర్గం కడతారు మండలం గట్టుఇప్పల పల్లి గ్రామానికి చెందిన ఏదుల అశోక్ గారు విఠాయిపల్లి దగ్గర రోడ్డు ప్రమాదంలో మరణించిన విషయం తెలుసుకున్న రాష్ట్ర మాజీ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ తలకొండపల్లి జెడ్పిటిసి ఉప్పల వెంకటేష్ గత నాలుగు రోజుల క్రితం విటాయిపల్లి దగ్గర రోడ్డు ప్రమాదంలో చనిపోయిన ఎదుల అశోక్ కుటుంబాన్ని ఓదార్చి మనోధైర్యం చెప్పడం జరిగింది మరియు ఆర్థిక రూ.5 వేలు సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నిర్మల శ్రీశైలం గౌడ్, మాజీ జడ్పిటిసి పద్మ నరసింహ, గోపాల్ నాయక్, నల్లపురం శ్రీనివాస్ రెడ్డి, జోతయ్య, మరియు మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపిటిసిలు మరియు నాయకులు గట్టు ఇప్పలపల్లి మాజీ సర్పంచ్ జయమ్మ వెంకటయ్య, మండల్ వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ వెంకటయ్య,ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు ముకరాల అశోక్ గౌడ్, కావాలి కృష్ణ, ఏదుల రాజు, కనుగుల జంగయ్య, ఆంజనేయులు గౌడ్, శరత్ చంద్ర, అనిల్, జినుకుంట్ల భాస్కర్, కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### ప్రజా అవసరాలకు అనుగుణంగా
# మౌలిక వసతుల కల్పనకు కృషి

**పీఏసీ చైర్మన్ ఆరెకపూడి గాంధీ**



**శేరిలింగంపల్లి, ప్రతినిధి, (నినాదం న్యూస్) :** ప్రజా సమస్యల పరిష్కారంతోపాటు ప్రజా అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తున్నామని పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ అన్నారు. గురువారం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్ మెహర్ కాలనీ వాసులు పలు సమస్యలు, చేపట్టవలసిన పలు అభివృద్ధి పనులపై పిఏసి చైర్మన్ ఆరెకపూడి గాంధీని వివేకానంద నగర్ లోని వారి కార్యాలయంలో కలిసి వినతిపత్రం సమర్పించడం జరిగినది. దీనిపై గాంధీ సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా గుల్ మెహర్ కాలనీ వాసులు మాట్లాడుతూ కాలనీలో మౌలిక వసతులు కల్పించినందుకు కృతజ్ఞతలు తెలియచేస్తున్నామని తెలిపారు. నల్లగండ్ల చౌరసాను విస్తరించాలని, అదేవిధంగా కాలనీలలో అంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపర్చాలని, అవసరమున్న చోట యూజీడీ పైప్ లైన్లు వేయాలని, విధి దీపాలను ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం గాంధీ మాట్లాడుతూ త్వరలోనే గుల్ మెహర్ కాలనీలో పర్యతించి, గుల్ మోహర్ కాలనీలో నెలకొన్న సమస్యలను, అసంపూర్తిగా మిగిలిపోయిన రోడ్లను, డ్రైనేజి సమస్యను త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు. త్వరలనే అవసరమున్న చోట రోడ్లను, యూజీడీ పైప్ లైన్ లు ఏర్పాటు చేస్తామని, డ్రైనేజి వ్యవస్థను మెరుగుపరుస్తామని తెలిపారు. అలాగే ట్రాఫిక్ సమస్య పరిష్కారానికై ప్రజల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకొని నల్లగండ్ల చౌరస్తా విస్తరణ పనులు చేపడుతామని, ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూస్తామని తెలియచేసారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ చైర్మన్ కెబీవీ సుబ్బారావు, గుల్ మెహర్ కాలనీ ప్రెసిడెంట్ షేక్ ఖాసీం, జనరల్ సెక్రెటరీ ఆనంద్ కుమార్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ విల్సన్, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

### కేటీఆర్‌కు జన్మదిన శుభాకాంక్షలు
## తెలిపిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం న్యూస్) :** ఎర్రవెల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# 'గిఫ్ట్ ఏ స్మైల్' కార్యక్రమంలో నిరుపేద విద్యార్థులకు ఎమ్మెల్యే చేయూత

**ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు పురస్కారాలు అందజేత**





**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలలో భాగంగా బహ దూర్ పల్లి లోని కెఎం.పాండు మెమోరియల్ వొకేషనల్ జూనియర్ కళాశాలలో బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ సౌజన్యంతో "గిఫ్ట్ ఏ స్మైల్" కార్యక్రమం నిర్వహించారు. అందులో భాగంగా స్థానిక నాయకుల ద్వారా వొకేషనల్ విద్యలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు నగదు పురస్కారాన్ని అందించారు. అనంతరం విద్యార్థుల సమక్షంలో కేక్ ను కట్ చేసి, కళాశాల ఆవరణలో చెట్లను నాటి కేటీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సంర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఐటీ పరిశ్రమలకు హైదరాబాద్ ను కేంద్ర బిందువుగా అభివృద్ధి పరిచి పెట్టుబడులకు స్వర్గధామంగా మార్చి ప్రపంచపటంలోనే హైదరాబాద్ కు బ్రాండ్ ఇమేజ్ తెచ్చిన నాయకులు కేటీఆర్ అని, కేటీఆర్ ఇలాంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని, రాబోయే కాలంలో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టి ప్రజాసేవ చేసి ప్రజల సమక్షంలో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ దుండిగల్ మున్సిపాలిటీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, నాయకులు సగ్గిడి పద్మా రావు, సత్యనారాయణ, మురళీ, దామోదర్, నారాయణ రావు, వొకేషనల్ కళాశాల ప్రిన్సిపాల్ మైమూన్, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ నాగేందర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

### గౌతమ్ నగర్ డివిజన్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి
**ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి**



**అల్వాల్, జులై 24( నినాదం) :** మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి వెస్ట్ మారేడుపల్లి జలమండలి జనరల్ మేనేజర్ కార్యాలయంలో జనరల్ మేనేజర్ వినోద్ కుమార్ గారిని మర్యాద పూర్వకంగా కలిసి గౌతమ్ నగర్ డివిజన్లోని ఐ .ఎన్. నగర్ ప్రాంత వాసులకు త్రాగునీటి సమస్యలు పరిష్క రించాలని కోరగా జనరల్ మేనేజర్ గారు సాను కూలంగా స్పందించారు ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు మేకల రాము యాదవ్, జెఎసి వెంకన్న, హేమంత్ పటేల్, సర్వే నరేష్, గద్వాల వంశీ ముదిరాజ్, ఉస్మాన్, తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతాం

**ఆరుగ్యారంటీల అమలును అడుగడుగునా ఎండగడుతాం**
**కెటిఆర్ జన్మదిన వేడుకల్లో పట్నంనరేందర్ రెడ్డి**
**రైతుబంధు అమలుపై బహిరంగ చర్చకు సిద్ధమా**
**ముఖ్యమంత్రి కి సూటి ప్రశ్న**



**కొడంగల్, జులై, 24 (నినాదం) :** స్థానిక ఎన్నికల్లో సత్తా చాటుతామని, అధికసంఖ్యలో తమ అభ్యర్థులను గెలిపించుంటామని కొడంగల్ మాజీ ఎమ్మెల్యే పట్నంనరేందర్ రెడ్డి అన్నారు. మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా కేక్ కట్ చేసి, సంబురాలు జరుపుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ఆరుగ్యారంటీలు అమలుకు నోచుకోలేదనీ ప్రభుత్వం పై పలు ప్రశ్నలు సంధించారు. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్నాయనీ, నియోజకవర్గ పరిధిలోని అన్ని చోట్ల బిఆర్ ఎస్ అభ్యర్థులను గెలిపించాలని, ఆరుగ్యారంటీలు విఫలమైన విషయాన్ని ఇంటింటికి తీసుకెళ్లి, ప్రభుత్వాన్ని నిలదీయాలని బిఆర్ ఎస్ శ్రేణులకు సూచించారు.రైతులకు పంట పెట్టుబడి సాయం కింద అందించే రైతుభరోసా ఇంకా చాలామంది రైతులకు అందలేదని, రుణమాఫీ పూర్తి స్థాయిలో జరగలేదని దీనిపై బహిరంగ చర్చకు సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సూటిగా ప్రశ్నించారు. ఆరు గ్యారంటీ లలో ఏఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదనీ విమర్శించారు. అనంతరం కేటీఆర్ జన్మదిన సందర్భంగా హరితసేన ఆధ్వర్యంలో మొక్కలు నాటారు. ఈకార్యక్రమంలో బిఆర్ ఎస్ నాయకులు దామోదర్ రెడ్డి, మధుసూదన్ యాదవ్,మహేందర్ రెడ్డి,దయాకర్ రెడ్డి రమేష్ బాబు, నర్మదకిష్టప్ప, హరితసేన జిల్లా కన్వీనర్ ఎర్రన్ పల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# గుమ్మడిదలలో కేటీఆర్ జన్మదిన వేడుకలు



**జిన్నారం జులై 24 (నినాదం) :** సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని సిజిఆర్ కార్యాలయంలో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, సిజిఆర్ ట్రస్ట్ చైర్మన్ చిమ్ముల గోవర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. అనంతరం కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.... కేటీఆర్ నాయకత్వం రాష్ట్రానికి విశేషమైన ప్రగతిని తీసుకువచ్చిందని ప్రశంసించారు. గ్రామీణాభివృద్ధి, యువత ఆకాంక్షలకు న్యాయం చేయడంలో ఆయన పాత్ర కీలకమన్నారు. కేటీఆర్ లాంటి ప్రజానేత జన్మదినాన్ని జరపడం గొప్ప గౌరవంగా భావిస్తున్నామని తెలిపారు. వేడుకల్లో మాజీ సర్పంచ్ లు శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ దోమడుగుశంకర్, శ్రీనివాస్, నాయకులు దేవేందర్ రెడ్డి, మొగులయ్య, మంద భాస్కర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి, వినోద్, గోపాల్, రమేష్, చంద్రశేఖర్, సంజీవ రెడ్డి, ఆంజనేయులు యాదవ్, యాదిరెడ్డి, గోపాల్, మహేష్, ప్రవీణ్ రెడ్డి, మల్లేష్, పద్మా రెడ్డి, కర్ణాకర్ రెడ్డి, భార్గవ్ చారి,పలువురు మాజీప్రజా ప్రతిని ధులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు, పాల్గొన్నారు.

### విద్యార్థి దశమించే నాయకత్వ లక్షణాలు సమాజం పట్ల బాధ్యత అలవర్చుకోవాలి



**అల్వాల్, జులై 24 (నినాదం న్యూస్) :** విద్యార్థులు విద్యార్థి దశనుంచే నాయకత్వ లక్షణాలు, సమాజం పట్ల బాధ్యత అలవర్చుకోవాలని మేడ్చల్ జోన్ ట్రాఫిక్ పోలీస్ ఎసిపి వెంకట్ రెడ్డి, అల్వాల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం అల్వాల్ పట్టణ పరిధి లయోలా అకాడమీ జూనియర్ కళాశాలలో జరిగిన స్టూడెంట్స్ ఇన్వెస్టర్ సెర్మని 2025-26 కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. కార్యక్రమానికి ఫాదర్ డాక్టర్ ఫ్రాన్సిస్ గ్జేవియర్, కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విజయ్ కుమార్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో లయోలా కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ విజయ్ కుమార్ ఎంపికైన విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు చేసిన సాంస్కృతిక నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ జగదీష్, దీపారాజ్, అధ్యాపకులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# డంప్ యార్డ్‌పై చర్యలు తీసుకోండి

**బీజేపీ పట్టణ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి డిమాండ్**



**జిన్నారం జులై 24 (నినాదం) :** గత కొన్నేళ్లుగా డంప్ యార్డ్ పై పిర్యాదులు చేసినా అధికారులు స్పందించకపోవడంతో బుధవారం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ బిజెపి పట్టణ అధ్యక్షుడు కేజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి చెత్త తరలించే వాహనాలను అడ్డుకున్నారు. బొల్లారం మున్సిపల్ పరిధిలోని గాంధీ నగర్ లో శ్మశాన వాటిక సమీపంలో ఉన్న డంప్ యార్డ్ కారణంగా దుర్వాసన వస్తుందని, ఎన్నో రకాల ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని స్థానికులు మున్సిపల్ అధికారులకు పిర్యాదులు చేసారు. అధికారులు బదిలీలు జరిగి కొత్త అధికారులు వస్తున్నారు తప్ప సమస్యలు పరిష్కారం కావడం లేదని స్థానికులు ఆరోపించారు. బుధవారం చెత్త తరలించే వాహనాలను అడ్డుకోవడంతో మున్సిపల్ కమిషనర్ కిషన్ అక్కడకు చేరుకుని సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై స్థానికులతో పాటు బిజెపి పట్టణ అధ్యక్షుడు కెజెఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి సమస్యలపై కమీషనర్ కు వివరించారు. సమస్యలపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం స్థానికులతో కలిసి బొల్లారం మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని మరోసారి సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా చేపడతామని ఆయన హెచ్చరించారు.

### కేటీఆర్ జన్మదినం సందర్భంగా ప్రభుత్వ పాఠశాలల్లో పండ్లు పంపిణీ



**కుత్బుల్లాపూర్, జులై 24 (నినాదం న్యూస్) :** బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజుల రా మారం డివిజన్ మెట్టుకాని గూడ ప్రభుత్వ పాఠ శాల లో చదువుతున్న విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యా దవ్, సీనియర్ నాయకులు అడ్వకేట్ కమలాకర్, చిన్న చౌదరి, శివ నాయక్, గోపాల్, మహిళా నాయకు లు రాజాబాయ్, ఫర్జనా బేగం, తదితర నాయకులు పాల్గొని కే తారకరామారావు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చదువుతోనే... సమాజంలో ప్రత్యేక గౌరవం

**గో ఇండియా ట్రస్టు ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన సదస్సు**
**గో ఇండియా ట్రస్టు డైరెక్టర్ కిరణ్**



**జవహర్ నగర్, జులై 24(నినాదం):** చదువుతోనే సమాజంలో ప్రత్యేక గౌరవం లభిస్తుందని, చిన్నప్పటి నుంచే విద్యార్థులు లక్ష్యాన్ని ఎంచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని గో ఇండియా ట్రస్టు డైరెక్టర్ కిరణ్ అన్నారు. జవహర్ నగర్ కార్పొరేషన్ జయశంకర్ కాలనీలో గో ఇండియా ట్రస్టు ఆధ్వర్యంలో గురువారం పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ చదువు పేదరికానికి అడ్డుకాదని, చదువుకుంటేనే భవిష్యత్తు మార్గనిర్దేశం అవుతుందని, ప్రతి ఒక్కరూ చదువుకోవాలని అన్నారు. 100 మంది పేద విద్యార్థులకు ట్యూషన్, ప్రతిరోజు భోజన వసతి కల్పిస్తూ చైతన్య వంతుల్ని చేస్తున్నామని తెలిపారు. అనంతరం విద్యార్థులకు బ్యాగులు, పరీక్షప్యాడ్లు పంపిణీ చేశారు. భవిష్యత్తులో మరింత మంది పేద విద్యార్థులకు చదువును ఉచితంగా అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గిడ్యోన్, వెంకటేష్, అబ్రహామ్ తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ కుటుంబానికి అండగా ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

కరీంనగర్, జులై 24(నినాదం)



గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాక ఆత్మహత్యాయత్నం చేసుకున్న లక్ష్మీదేవి పల్లి తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త రవి ,ప్రైవేట్ ఆసుపత్రిలో రవికి ఉచితంగా వైద్య సేవలు చేయించి మానవత్వాన్ని చాటుకున్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కరీంనగర్ జిల్లా గంగాధర మండలం లక్ష్మీదేవిపల్లి గ్రామానికి చెందిన తాజా మాజీ సర్పంచ్ తాళ్ల విజయలక్ష్మి భర్త తాళ్ల రవి గత పది రోజుల క్రితం క్రిమి సంహారక మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం హాయంలో అప్పులు చేసి గ్రామంలో చేసిన అభివృద్ధి పనులకు సంబంధించి అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వం చెల్లించకపోవడంతో అప్పులకు వడ్డీలు పెరిగి ఆర్థికంగా ఇబ్బందులను ఎదుర్కొన్నాడు. చేసిన అప్పులు తీర్చే మార్గం లేక మనస్థాపానికి గురైన తాళ్ల రవి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డాడు. కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రవిని చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పరామర్శించి భరోసా కల్పించారు. రవి చికిత్స కోసం దాదాపు 4 లక్షల రూపాయలు ఖర్చులు కాగా ఎమ్మెల్యే సత్యం పూర్తిగా ఖర్చులు భరించి రవికి చికిత్స చేయించారు. పార్టీలకు అతీతంగా మానవత్వంతో రవికి చికిత్స చేయించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యముకు అభినందనలు తెలిపారు,తమ కుటుంబానికి అండగా నిలిచి అన్ని విధాలుగా ఆదుకున్న మేడిపల్లి సత్యం కు తాళ్ల రవి కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజాభిమాన నేత కేటిఆర్ జన్మదిన వేడుకలు

### బిఆర్ఎస్ నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్



**కరీంనగర్, జులై 24(నినాదం):** ప్రగతి ప్రధాత ప్రజాభిమాన నేత యూత్ ఐకాన్ నవ శకానికి నాంది పలికిన నాయకుడు నవతరానికి నడక నేర్పిన నాయకుడు మాజీ మంత్రివర్యులు బీఆర్ఎస్. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్నారు. కేటిఆర్ జన్మదినం సందర్భంగా బీఆర్ఎస్. పార్టీ నగర అధ్యక్షుడు చల్లహరిశంకర్ ఆధ్వర్యంలో తెలంగాణ చౌక్ లో బారి కేక్ కట్ చేసిన అనంతరం పూల, పండ్ల మొక్కలు మిఠాయిలు పంపిణీ చేసినారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు , మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్, కొత్తపెల్లి మున్సిపల్ మాజీ చైర్మన్ రుద్రరాజు, బిఆర్ఎస్ పార్టీ మాజీ కార్పొరేటర్లు గందె మాధవి మహేష్, గుగ్గిళ్ళ జయశ్రీ శ్రీనివాస్, ఐలేందర్ యాదవ్, వాలా రమణ రావు కోలా మాలతి సంపత్ రెడ్డి, కంసాల శ్రీనివాస్, జెడ్పి మాజీ కోఆప్షన్ సభ్యులు జమీలుద్దీన్ , కొత్తపెల్లి మండల మాజీ ఎంపీపీ పిల్లి శ్రీలత మహేష్, బిఆర్ఎస్ పార్టీ నగర ప్రధాన కార్యదర్శి గడ్డం ప్రశాంత్ రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నగర యూత్ ప్రధాన కార్యదర్శి బోనకుర్తి సాయి కృష్ణ, బిఆర్ఎస్ పార్టీ నగర మైనార్టీ అధ్యక్షులు షౌకత్,బిఆర్ఎస్వి నగర యూత్ అధ్యక్షులు బొంకూరు మోహన్, విద్యార్థి విభాగం శాతవాహన యూనివర్సిటీ ఇంచార్జ్ చుక్క శ్రీనివాస్, బిఆర్ఎస్ పార్టీ కొత్తపెల్లి మండల అధ్యక్షులు కాసారం శ్రీనివాస్, బిఆర్ టి యు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షులు, డివిజన్ ఇన్చార్జులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు, కార్యకర్తలు,బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మల్యాల లో కేటీఆర్ జన్మదిన వేడుకలు

మల్యాల, జులై 24( నినాదం):

బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలు మల్యాలలోని బ్లాక్ చౌరస్తాలో పార్టీ నాయకులు కేకు కట్ చేసి టపాసులు కాల్చి సంబ రాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ అధ్యక్షుడు జనగాం శ్రీనివాస్ మాట్లాడుతూ కేటీఆర్ రాబోయే రోజుల్లో కొండగట్టు అంజన్న దీవెనతో ముఖ్యమంత్రి కావాలని రాష్ట్ర ప్రజలు కోరుకుంటున్నారని ఆయన అన్నారు .ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ శ్రీలత ,గడ్డం మల్లారెడ్డి, రౌతు రవవర్మ, సామల దేవరాజం, గడ్డం రాజేశం, సింగిల్ విండో మాజీ చైర్మన్ ఆడవాల సురేష్, కొంక నరసయ్య, బెజ్జంకి చిన్న దుర్గయ్య ,గుడిసె రవి, గుర్రం మల్లేశం, కోరుట్ల రవి, పోచంపల్లి రాజమల్లు, దొంతరవెల్లి శేఖర్, మాజీ ఉపసర్పంచ్ త్రినాథ్ ,సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి


### ఇల్లంతకుంట ఎస్సై క్రాంతి కుమార్



జమ్మికుంట, జూలై 24 (నినాదం):

గత రెండు రోజులుగా ఇల్లంతకుంట మండల పరిధిలో భారీ వర్షాలు కురుస్తున్నాయని ప్రజలు అప్రమత్తంగా ఉండి అవసరమైతే తప్ప బయటకు రావద్దని ఇల్లందకుంట ఎస్సై క్రాంతి కుమార్ తెలిపారు. భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అకాల వర్షాలతో పిడుగులు పడే అవకాశం ఉంటుందని అత్యవసరమైతే తప్ప బయటకు రావద్దని సూచించారు. వర్షం కారణంగా పాతబడిన గోడలు ఉన్న ఇంటి వద్ద ఉండకుండా వీలైనంతవరకు దూరంగా ఉండాలని లేక పునరావాస కేంద్రాల్లో ఉండాలని సూచించారు. ఇంటి సమీపంలో ఎలాంటి నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని నీరు నిల్వ ఉండడం వల్ల సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ముఖ్యంగా పిల్లలను బయటకు రాకుండా చూసుకోవాలని తల్లిదండ్రులు ఈ విషయంలో జాగ్రత్తలు పాటించాలని వర్షం పడుతున్నప్పుడు చెట్ల కింద ఉండకుండా చూసుకోవాలని ముఖ్యంగా రైతులు వర్షం పడుతున్నప్పుడు బావల దగ్గర కరెంటు పనులు చేయకూడదని కరెంటు సంబంధించిన వస్తువులతో పాటు ఇనుప వస్తువులను ముట్టుకోవద్దని తెలిపారు. లోతట్టు ప్రాంతాల్లో ఉన్న ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వాగులు కుంటలలో అవగాహన లేని వ్యక్తులు చేపలు పట్టడానికి వెళ్లకూడదని సూచించారు.

## ఈ విద్యా సంవత్సరం అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



జిల్లా యంత్రాంగం తరపున పూర్తి సహకారం అందిస్తాం

విద్యార్థులకు బ్యాగుల బరువు తగ్గించాలి

విద్యాశాఖ సమీక్షలో జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్, జులై24 (నినాదం):** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో కావలసిన వసతులు, సదుపాయాలు కల్పిస్తున్నామని, జిల్లా యంత్రాంగం తరఫున ఎటువంటి సహకారమైన అందిస్తామని, ఈ విద్యా సంవత్సరంలో అత్యుత్తమ ఫలితాలను ఆశిస్తున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. గురువారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో విద్యాశాఖ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, విద్యార్థులు వయసుకు మిం చిన బ్యాగుల భారం మోస్తున్నారని, గంగాధర మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో అమలు చేస్తున్న విధానం ద్వారా బ్యాగుల బరువు తగ్గించాలని సూచించారు. పాఠశాలలో ఖాళీగా ఉన్న అన్ని గదులను ఉపయోగంలోకి తీసుకురావాలని ఆదేశించారు. ఖాళీగా ఉన్న గదుల్లో డైనింగ్ హాల్, గ్రంథాలయం, కంప్యూటర్ గది, టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ గది, సైన్స్ ప్రయోగశాల వంటివి ఏర్పాటు చేయాలని సూచించారు. స్థానిక అంగన్వాడీ కేంద్రాలు, భవిత కేంద్రాలకు అదనంగా ఉన్న తరగతి గదులు కేటాయించాలని సూచించారు. జిల్లాలో విద్యా శాఖలో అమలు చేస్తున్న వివిధ కార్యక్రమాల ద్వారా ప్రతి విద్యార్థి విభిన్న రంగాల్లో రాణించేలా చూడాలని తెలిపారు. స్నేహిత, మాదకద్రవ్యాల నిరోధక కమిటీలను నియమించాలని, ఇంగ్లీష్ క్లబ్ ప్రతి స్కూల్లోనూ అమలు చేయాలని అన్నారు. ప్రతి పాఠశాలను సందర్శించి ల్యాబ్ తీరు పరిశీలించాలని జిల్లా సైన్స్ అధికారిని ఆదేశించారు. పాఠశాలలో విటమిన్ గార్డెన్ లపై దృష్టి పెట్టాలని అన్నారు. తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేస్తూ పిల్లల ప్రగతిని వారికి తెలియజేయాలని, బుధవారం బోధన కార్యక్రమం ద్వారా విద్యార్థులను చదివించాలని సూచించారు. ఈ విద్యా సంవత్సరంలో మంచి ఫలితాలు వచ్చేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. ఓపెన్ స్కూళ్లలో అడ్మిషన్లు పెంచాలని సూచించారు. ముఖ గుర్తింపు హాజరు శాతం పెంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా విద్యాధికారి చైతన్య జైనీ, కోఆర్డినేటర్లు అశోక్ రెడ్డి, మిల్కూరి శ్రీనివాస్, ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, మండల విద్యాధికారులు పాల్గొన్నారు.

## జమ్మికుంటలో ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

కేటీఆర్ ను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలి

మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు

స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఆర్ఎస్ జండా ఎగరాలి

కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంక్ వైస్ చైర్మన్ పింగళి రమేష్



**జమ్మికుంట, జూలై 24 (నినాదం):** బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలను జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఉమ్మడి కరీంనగర్ జిల్లా కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగళి రమేష్ హాజరయ్యారు. ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కల్లపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, కేటీఆర్ నాయకత్వ పటిమను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు కొనసాగాలని రాబోయే రోజుల్లో మళ్లీ అధికారంలోకి టిఆర్ఎస్ పార్టీ వస్తుందని అన్నారు. కేటీఆర్ పుట్టినరోజు సందర్భంగా వారికి శుభాకాంక్షలు తెలుపుతూ కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి పెట్టారు. కేటీఆర్ నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ దేవుడిని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నట్లు తెలిపారు.

**స్థానిక సంస్థల ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరాలి**

**-: కేడీసీసీ బ్యాంకు వైస్ చైర్మన్ పింగిలి రమేష్**

కేటీఆర్ జన్మదినం సందర్భంగా జమ్మికుంటల ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న పింగిలి రమేష్ ముందుగా కేటీఆర్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కార్యకర్తలను నాయకులను ఉద్దేశించి మాట్లాడుతూ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో నియోజకవర్గంలో గులాబీ జెండా ఎగరాలని ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి సారధ్యంలో ప్రతి గ్రామంలో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గెలుపు కొరకు ప్రతి ఒక్కరు కష్టపడి పని చేయాలని సూచించారు. ఆశావాహులు ఎంత మంది ఉన్న అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని టికెట్ ఎవరికీ వచ్చిన అందరం కలిసికట్టుగా పని చేసే వారిని గెలిపించాలని ఆయన పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గ్రూపు రాజకీయాలకు దూరంగా అభ్యర్థి గెలుపు లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేసి మన సత్తా ఏమిటో చాటాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం జమ్మికుంట పిఎసిఎస్ చైర్మన్ పొన్నగంటి సంపత్ మాట్లాడుతూ, ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని స్థానిక సంస్థల ఎన్నికల్లో టిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపిస్తామని ఇప్పటికే ప్రభుత్వం పై ప్రజల్లో వ్యతిరేకత ఉందని ఈ సమయంలో మనమందరం కలిసికట్టుగా పనిచేసి టీఆర్ఎస్ జెండా ఎగిరే విధంగా కష్టపడి పని చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో గంటపల్లి మాజీ ఎంపీటీసీ తోట లక్ష్మణ్ జమ్మికుంట మాజీ మున్సిపల్ కౌన్సిలర్లు బొద్దుల రవీందర్ జుగురు సదానందం పాతకాల రమేష్ గాజుల భాస్కర్ దెయ్యాల శ్రీనివాస్ భోగం వెంకటేష్ తో పాటు మహిళా నేత ఆకినపల్లి శిరీష టిఆర్ఎస్వి నాయకుడు కొమ్ము నరేష్ టిఆర్ఎస్ నాయకులు పర్లపెల్లి రమేష్ మంద రాజేష్ మహమ్మద్ జానీ వినోద్ తదితరులు పాల్గొన్నారు.

## తాత ఆశయాలను కొనసాగిస్తా : ప్రణవ్



ఘనంగా వొడితల రాజేశ్వర్ రావు 14వ వర్ధంతి వేడుకలు


ప్రజలకు మరింత సేవ చేసేందుకు కృషి చేస్తా

పార్టీ కార్యాలయంలో మహా అన్నదానం

జమ్మికుంట, జూలై 24 (నినాదం) :

రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకొని సింగాపురం గ్రామ సర్పంచ్ గా తన రాజకీయ ప్రస్థానాన్ని మొదలుపెట్టి ఎమ్మె ల్యేగా ఎమ్మెల్సీగా పనిచేసే ప్రజల సంక్షేమం కోసం నిరంతరం శ్రమించిన కాంగ్రెస్ వాది స్వర్గీయ వోడితల 14వ వర్ధంతి వేడుకలను గురువారం కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఆధ్వర్యంలో అట్టహాసంగా నిర్వహించారు. స్నేహశీలి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు వొడితల రాజేశ్వరరావు 14 వర్ధంతిని హుజురాబాద్ పట్టణంలోని సైదాపూర్ క్రాస్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు.ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన సేవలను గుర్తు చేసుకున్నారు, ఈ సందర్భంగా రాజేశ్వరరావు మనవడు కాంగ్రెస్ పార్టీ హుజురాబాద్ నియోజకవర్గం ఇంచార్జ్ ప్రణవ్ మాట్లాడుతూ రాజ్యసభ సభ్యునిగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకునిగా అనేక సేవలు అందించిన మహోన్నత వ్యక్తి అని, వారి బాటలో నడుస్తూ ఈ ప్రాంత అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. పేద కుటుం బంలో జన్మించిన వారు విద్యకు దూరం కావొద్దని ఆలోచించిన వ్యక్తి రాజేశ్వర్ రావు అని,ఆనాటి ప్రధానమంత్రి పి.వీ. నరసింహరావుకు చేదోడు వాదోడుగా ఉండి ఆపద సమయంలో దేశ రాజకీయాల్లో తన వంతు సహాయం చేసి రాజకీయ చతురత ప్రదర్శించారని ఆయన సేవలు గుర్తు చేసుకున్నారు. తాత వారసుడిగా ఆయన ఆశయాలను కొనసాగిస్తూ విద్య, వైద్య విషయంలో ముందుండి పేద ప్రజలకు మరింత సేవ చేస్తానని తెలిపారు. అనంతరం పార్టీ కార్యాలయంలో వారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాజేశ్వర రావు అభిమానులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహా అన్నదానం....**



వోడితల రాజేశ్వర రావు విగ్రహానికి ఘన నివాళులు అర్పించిన అనంతరం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కార్యకర్తలకు మహా అన్న దాన కార్యక్రమాన్ని ప్రణవ బాబు నిర్వహించారు. ఆయన స్వయంగా కార్యకర్తలకు వడ్డిస్తూ తాను సైతం వారితో కలిసి భోజనం చేశారు.

## బయటపడుతున్న స్మార్ట్ సిటీ నాణ్యత వైఫల్యాలు

గత పాలకవర్గ నిర్వాకం వల్లే నగర ప్రజలకు కష్టాలు

దొంతి గోపి, 30వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



**కరీంనగర్, జులై 24(నినాదం) :** ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల దెబ్బతిన్న నగరంలోని 30వ డివిజన్ మారుతి నగర్కు చెందిన పలు ప్రాంతాలను నేడు డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు దొంతి గోపి కరీంనగర్ అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కొయ్యాడ వేణు తో పాటు పలువురు యువకులతో కలిసి సందర్శించడం జరిగింది, డివిజన్ ప్రజలు చెప్పిన పలు రోడ్లు మరియు డ్రైనేజీ సమస్యలను టెలిఫోన్ ద్వారా సంబంధిత డివిజన్ వార్డ్ ఆఫీసర్ మరియు మున్సిపల్ జవాన్ దృష్టికి తీసుకు వెళ్లడం జరిగింది.ఈ సందర్భంగా దొంతి గోపి మాట్లాడుతూ, నగరంలో అభివృద్ధి పనుల పేరుతో బిజెపి, బిఆర్ఎస్ ప్రభు త్వాలు ఉమ్మడిగా చేపట్టిన నాణ్యతలేని స్మార్ట్ సిటీ పనుల వైఫల్యాలు నేడు నగర ప్రజలకు నరకం చూపిస్తున్నాయని, కేవలం ఎన్నికల ఓట్ల రాజకీయాలలో భాగంగా అభివృద్ధి పేరుతో అవినీతి సొమ్ము దాచుకోవడానికి నాణ్యతలేని పనులు చేపట్టడం వల్ల నేడు నగరంలో కురుస్తున్న వర్షాలతో కరీంనగర్ కార్పొరేషన్ జలదిగ్బంధనం అయిందని పేర్కొన్నారు, అయితే ఇది అధికారుల నిర్లక్ష్యం అంటూ బిజెపి నేత మాజీ మేయర్ వై సునీల్ రావు గారు తమ వైఫల్యాన్ని కప్పించుకునే ప్రయత్నం చేయడం విడ్డూరంగా ఉందని, కోట్లు ఖర్చుపెట్టి నగరంలో చేపట్టిన డ్రైనేజీ నిర్మాణాలు, ఐలాండ్ ల నిర్మాణాలు, అండర్ గ్రౌండ్ మంచినీటి పైప్ లైన్ల నిర్మాణాల్లో నాణ్యత ప్రమాణాలు పాటించకపోవడం, సరైన ప్రణాళికలు రూపొందించకపోవడం వల్లనే నేడు వరద నీరు రోడ్లపైకి వచ్చి జనజీవనం అస్తవ్యస్తంగా మారిందని దుయ్యబట్టారు, గతంలో నగరంలోని స్మార్ట్ సిటీ అభివృద్ధి పనుల్లో అవినీతి నెలకొందని, దానిపై విచారణ జరిపించాలని బిఆర్ఎస్ నేతలు నాటి బిఆర్ఎస్ ప్రభుత్వానికి , ఎంపీ బండి సంజయ్ గారికి ఫిర్యాదు చేసినా, ఎవరూ స్పందించలేదని గుర్తు చేశారు, తమ స్వప్రయోజనాల కోసం నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు చేపట్టడం, పలు ప్రాంతాల్లో చేపట్టని పనుల పేరుతో నిధులు స్వాహా చేయడం ఈ విధంగా కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేసినారని ఆరోపణలు ఎదుర్కొన్నారని అన్నారు. వరద నీరు రోడ్లపైకి, ఇండ్లలోకి రాకుండా పక్కా ప్రణాళికలు రూపొందించకపోవడంతో చరిత్రలో ఎన్నడూ లేని విధంగా టూ టౌన్ పోలీస్ స్టేషన్, అలుగునూర్ చౌరస్తా, మంచిర్యాల చౌరస్తా వద్ద వరద నీరు రోడ్లపై చేరడం, స్మార్ట్ సిటీ పనులకు కేరాఫ్ అడ్రస్ గా చెప్పుకుంటున్న హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఇండ్లలోకి వరద నీరు చేరడం వీటన్నింటికీ ప్రణాళిక లోపమే కారణమని స్పష్టంగా చెప్పవచ్చని అన్నారు.9 సంవత్సరాలు నగరంలో మున్సిపల్ కార్పొరేషన్ ను ఏలిన బిఆర్ఎస్ పాలకవర్గం డంపింగ్ యార్డ్ సమస్య గాని వరద నీటి సమస్య గాని ప్రజలకు స్వచ్ఛమైన మంచినీరు అందించడంలో గాని ఎలాంటి శ్రద్ధ చూపలేదని ఎద్దేవా చేశారు. దొంతి గోపి తో పాటు, డివిజన్ ను సందర్శించిన వారిలో కోనే మహర్షి, రాజు, నవీన్, పాషా, అజయ్, రేవంత్, భువన్ తదితరులు ఉన్నారు.

## గంజాయి కేసులో అరెస్ట్

### డి.ఎస్.పి రఘు చందన్



**మల్యాల, జూలై 24 (నినాదం):** మెటపల్లి గంజాయి కేసులో అరెస్ట్ అయిన నిందితులు మల్యాల మండలం 2023లో జరిగిన మర్డర్ కేసులో పాత్రధారులుగా వెలుగులోకి వచ్చారని జగిత్యాల డిఎస్పి రఘు చందన్ తెలిపారు .గురువారం డిఎస్పి రఘు చందన్ మల్యాల సర్కిల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో తెలిపిన వివరాల ప్రకారం 2023 ముత్యంపేట వీఆర్వో అజీముద్దీన్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు అన్నమనేని సంజీవరావు టేకు తోట సమీపంలో పూర్తిగా కాలిపోయిన శవం ఉందని ఫిర్యాదు చేశాడు. మల్యాల పోలీసులు కేసు నమోదు చేసినట్టు తెలిపారు. కాగా రెండు సంవత్సరాల క్రితం జరిగిన మర్డర్ కేసు అనూహ్యంగా మలుపు తిరిగింద న్నారు. డి.ఎస్.పి రఘు చందన్, సిఐ నీలం రవి, ఎస్ఐ నరేష్ ,తెలిపిన వివరల ప్రకారం ఈ నెల 17న మెట్టుపల్లి పోలీసులు గంజాయి సరఫరా చేస్తున్న సింగం గ్రీహిత్, అబ్దుల్ అఫ్జల్, చెన్నా నిఖిల్ ,ను అరెస్టు చేసి విచారించగా గతంలో సింగం గంగాధర్ ను తామే హతమార్చడం జరిగిందని నిందితులు ఒప్పుకున్నట్లు పోలీసులు తెలిపారు. మృతుడు గంగాధర్ ను హతమార్చడానికి అతని భార్య సింగం సంధ్య తన సమీప బంధువైన గ్రీహిత కు 40 వేల సుపారి ఇవ్వగా గ్రీహిత్ తన స్నేహితుల ద్వారా గంగాధర్ ను కొండగట్టు దర్శనానికి వెళదామని చెప్పి మల్యాల అడ్డా రోడ్డులోని టేకు తోట ఎదురుగా సమీప డంపింగ్ యార్డ్ వద్ద కారు అపి మృతునికి అతిగా మద్యం తాగించి సమీప బంధువు గ్రీహిత్ తన స్నేహితులు అక్కడ పడి ఉన్న వైరుతో మృతుని మెడకు ఊపిరి ఆడకుండా చేశారు. అంతే కాకుండా మృతుడు చనిపోయినాడు లేదా గ్రహించి అక్కడే ఉన్న పాత టీవీ పిక్చర్ టీవీ గ్లాస్ తో మెడ కోసి చనిపోయాడని నిర్ధారించుకొని ఎవరికి అనుమానం రాకుండా ఉండేందుకు చెత్త మృతదేహంపై వేసి తగలబెట్టారు మృతుని భార్యను స్థానికులు భర్త గురించి అడగగా అతను తాగుబోతు అని మాయ మాటలు చెప్పి ఎక్కడికి వెళ్ళిపోయాడో తెలియదని నమ్మబలికింది చివరికి గంజాయి కేసులో పట్టుబడిన నిందితులతో సహా తన భర్త హత్యకు కారణం నేనే అని అంగీకరించినట్లు పోలీసులు వివరించారు.



## కార్యకర్తల సంక్షేమమే మాకు ముఖ్యం ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్

### హుజురాబాద్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన

**జమ్మికుంట, జూలై 24 (నినాదం):**ఎమ్మెల్సీ టిపిసిసి రాష్ట్ర ఉపాధ్యక్షులు బల్మూరి వెంకట్ హుజరాబాద్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటన చేశారు. నియోజకవర్గంలోని కమలాపూర్, ఇల్లందకుంట, జమ్మికుంట, హుజురాబాద్ ప్రాంతంలో గల కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇటీవల కాలంలో శుభకార్యాలకు హాజరుకాని కుటుంబ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇటీవల కాలంలో అనారోగ్య కారణాలతో మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి వారికి సానుభూతిని తెలిపారు. ఇల్లందకుంట మండలం కనగర్తి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు జిల్లా ఫిషర్ మెన్ చైర్మన్ బండి మల్లేష్ ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను ఆప్యాయంగా పలకరించారు. బండి మల్లేష్ మండలంలోని, గ్రామంలోని సమస్యలను వెంకట్ దృష్టికి తీసుకెళ్లగా జిల్లా మంత్రుల, జిల్లా అధికారులతో మాట్లాడి గ్రామంలో సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నుండి నిధులను మంజూరు చేయిస్తారని హామీ ఇచ్చారని మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎగ్గని. శ్రీనివాస్, రామకృష్ణ, కృష్ణమోహన్, శ్యామ్ సుందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరాలి

### కార్యకర్తల సమావేశంలో మండల అధ్యక్షుడు బైరెడ్డి రమణారెడ్డి



**జమ్మికుంట, జూలై 24 (నినాదం):** ఇల్లందకుంట మండల కేంద్రంలో ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల కార్యచరణ కార్యక్రమం మండల అధ్యక్షులు బైరెడ్డి రమణారెడ్డి అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నరెడ్ల ప్రవీణ్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రతి కార్యకర్త పనిచేయాలని పిలుపునివ్వడం జరిగింది. మండల అధ్యక్షులు రమణారెడ్డి మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపు దిశగా పార్టీ గెలుపే లక్ష్యంగా ఒకరు పని చేయాలని ఇవి నాయకుల ఎన్నికలు కావు పార్టీ కార్యకర్తల ఎన్నికలు కాబట్టి ప్రతి ఒక్క కార్యకర్త కష్టపడి పార్టీ అభ్యర్థి విజయానికి కృషి చేయాలని తెలిపారు. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో గ్రామ పంచాయతీలకు ఇచ్చినటువంటి ప్రతి రూపాయి గురించి గ్రామాల్లో ఉన్న ప్రజలకు తెలియజేయాలని వారు తెలియజేశారు. మండలంలోని 9 ఎంపీటీసీలు ఒక జెడ్పిటిసి స్థానంలో బిజెపి మాత్రమే విజయం సాధించే దిశగా ప్రతి కార్యకర్త పనిచేయాలని తెలిపారు. కేంద్రంలో బిజెపి చేసినటువంటి అభివృద్ధిని తెలంగాణ రాష్ట్రంలో బిజెపి ఇచ్చిన బడ్జెట్ ను స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రజలకు తెలిసేలా ప్రతి కార్యకర్త ప్రచారం చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యులు ఉప్పుల రమేష్, జిల్లా కౌన్సిల్ సభ్యులు గుత్తికొండ రాంబాబు, కంకణాల రవీందర్ రెడ్డి, కంకణాల సురేందర్ రెడ్డి,అబ్బిడి తిరుపతి రెడ్డి,ఎండీ షఫీ, నల్ల లింగారెడ్డి,మురహరి గోపాల్, మట్ట పవన్ రెడ్డి,తాళ్ల పాపిరెడ్డి, ఇంగ్లే రమేష్,మర్రి చుక్కాల్ రెడ్డి,చదువు సాయిరెడ్డి, మద్దూరి మల్లేష్,ఉప్పు దుర్గయ్య, కొక్కుల దేవేందర్, ఉప్పుల శ్రీనివాస్ రెడ్డి, గురుకుంట్ల సంజీవ్, తిప్పరబోయిన సమ్మయ్య,జంగం సమ్మయ్య,రేణుకుంట్ల కుమార్,పుట్ట శ్రీధర్, చిట్ల శ్రీనివాస్, శీలం సాయిప్రసాద్

# ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలి

**జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్**



**నూతనకల్, జులై 24(నినాదం):** మండలంలో గుండ్లసింగారంలోని కేజీబీవీ,ఎంపీపీఎస్,అంగన్వాడి కేంద్రాలను తనిఖీ చేసి ప్రతి ఉద్యోగి బాధ్యతగా పనిచేయాలని.గుండ్లసింగారం లో నిర్మించిన బోర్వెల్ రీఛార్జి నిర్మాణాల ద్వారా భూగర్భ జలాలు పెరుగుతాయని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ అన్నారు.వర్షం ద్వారా వచ్చిన నీరు బోర్వెల్ వద్ద చుట్టూ కూడా నిర్మించి గుంటలో 20,40,60 ఎంఎం కంకర నింపి ఇసుకపరచి బోర్ కేసింగ్ పైపుకి రంధ్రాలు పెట్టి చుట్టూ మెస్ జతపరచడంతో వర్షపు నీరు శుద్ధి అయ్యి బోర్ కి వెళుతుందని దీనితో బోర్లు నీరు ఎక్కువ మొత్తంలో లభ్యం అవుతాయని తెలిపారు. అనంతరం కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదవ తరగతి విద్యార్థులను మోడ్,మీన్, మీడియన్ ల పై ప్రశ్నలు అడగక విద్యార్థులు సమాధానాలు చెప్పారు. గణితం ఎక్కువ ప్రాక్టీస్ చేయాలని సూచించారు. గదిలో పాత పుస్తకాలు చిల్లరగా వదిలేయకుండా భద్రపరచాలని సిబ్బందిపై ఫైర్ అయ్యారు. తదుపరి పిల్లలకు ఏర్పాటు చేసిన మధ్యాహ్న భోజనము పరిశీలించారు. పాడైన కూరగాయల ద్వారా కంపోస్ట్ తయారుచేసి మొక్కలకు వేయాలని తెలిపారు. అనంతరం అక్కడ ఉన్నటువంటి అంగన్వాడి కేంద్రాలను పరిశీలించి పిల్లలతో కాసేపు ముచ్చటించారు. అనంతరం ఎర్రపహాడ్ గ్రామం వద్ద జాతీయ రహదారిపై మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని,మొక్కలు నాటడం తో పాటు వాటిని వృక్షాలు అయ్యేలా కాపాడుకోవాలని సూచించారు. కలెక్టర్ వెంట డిఆర్డిఏ పిడి అప్పారావు, డిపిఓ నారాయణ, తాసిల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సునీత, కేజీబీవీ ఎస్ఓ మాధవి, ఎంపీపీ ఎస్ ప్రధానోపాధ్యాయురాలు కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శులు చలమయ్య ,సత్యవతి, అంగన్వాడి టీచర్లు ఉన్నారు.

## మసీదు కమిటీ ఎన్నికల్లో మిర్జా మసూద్ ఘన విజయం



**నర్సంపేట, జులై 24(నినాదం):** నర్సంపేట పట్టణ మసీదు కమిటీ ఎన్నికలు ప్రజాస్వామ్యబద్ధంగా శాంతియుత వాతావరణంలో విజయవంతంగా నిర్వహించ బడ్డాయి. ముస్లిం సమాజ భవిష్యత్ ను ప్రభావితం చేసే ఈ ఎన్నికల్లో స్థానిక ప్రజల ఉత్సాహభరితంగా పాల్గొనటం గమనార్హం.ఈ ఎన్నికల్లో మొత్తం 749 ఓట్లు పోలయ్యాయి. వీటిలో 6 ఓట్లు తిరస్కరించబడ్డాయి. మంజూరైన ఓట్లు 743.ఈ ఓట్లలో మిర్జా మసూద్ అలీ బేగ్ భారీ మెజారిటీతో విజయం సాధించారు.ఆయనకు 444 ఓట్లు రాగా విపక్ష అభ్యర్థికి 290 ఓట్లు లభించాయి.మిర్జా మసూద్ అలీ బేగ్ 148 ఓట్ల భారీ మెజారిటీతో గెలుపొందడం విశేషం.ఈ విజయం మసూద్ అలీ బేగ్ నాయకత్వ నైపుణ్యాలను, సమాజానికి చేసిన సేవలను ప్రజలు గుర్తించి ఇచ్చిన మద్దతుగా పరిగణించవచ్చు. ఎన్నికల అనంతరం ఆయన మద్దతుదారులు మసీద్ ప్రాంగణంలో విజయోత్సవాలు నిర్వహించారు.ఈ సందర్భంగా మసూద్ అలీ బేగ్ మాట్లాడుతూ ఇది నాపై ఉన్న మిమ్మల్ని నమ్మకం కాదు, మసీద్ పరిరక్షణ, అభివృద్ధి, మరియు ముస్లింల సమగ్ర సంక్షేమం పట్ల ప్రజల ఆకాంక్షకు నిదర్శనం ఈ బాధ్యతను నేను నిస్వార్థంగా నెరవేర్చుతాను అని హామీ ఇచ్చారు.ఈ ఎన్నికల నిర్వహణలో పాల్గొన్న అధికారులకు, కమిటీ సభ్యులకు, మరియు శాంతియుతంగా సహకరించిన నగర ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేయడం జరిగింది.

## సమస్య ఉంటే నేరుగా నాకు ఫోన్ చేయండి : ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి



**మిర్యాలగూడ జూలై 24 ( నినాదం) :** విద్యార్థులకు ఏ విధమైన సమస్యలు ఉన్న నేరుగా నాకు ఫోన్ చేస్తే సమస్యను వెంటనే పరిష్కరిస్తాను శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి గురువారం దామరచర్ల మండల కేంద్రంలోనీ ట్రైబల్ వెల్ఫేర్ గర్ల్స్ గురుకుల పాఠశాల విద్యార్థుల ఫిర్యాదుల మేరకు ఆకస్మికంగా సందర్శించి భోజనాల నాణ్యతను, ఫుడ్ మెనూ పరిశీలించారు .అనంతరం విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నారు . మాట్లాడుతూ మీకు హాస్టల్ లో నీటి సమస్యతో పాటు , ఫ్యాన్స్, లైట్స్ లేక ఇబ్బంది పడుతున్నారు అని తెలిసింది . కావున అతి త్వరలోనే ఆ సమస్యలను పరిష్కరిస్తాను అని హామీ ఇచ్చారు.. అలాగే విద్యార్థినులు అందరూ మంచిగా చదువుకొని మన మిర్యాలగూడకి మంచి పేరు తీసుకొని రావాలని అన్నారు. ఎంఈఓ బాలాజీ నాయక్ పాఠశాల ప్రిన్సిపల్ తదితరులుమీకు ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా నాకు ఫోన్ చేసి చెప్పండి నేను వెంటనే వస్తాను అని అన్నారు..

## మా కామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే దొంతి



**నర్సంపేట, జులై 24(నినాదం):** అస్సాం రాష్ట్రం గుహవాటిలోని ప్రముఖ పుణ్యక్షేత్రం మా కామాఖ్య అమ్మవారి దేవాలయాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి కుటుంబ సభ్యులతో కలసి గురువారం దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి ఆలయ అధికారులు ఘనమైన స్వాగతం పలికారు. అర్చకులు ప్రత్యేక ఆశీర్వచనాలు అందించారు.ఈ కార్యక్రమంలో నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సతీమణి శాలిని రెడ్డి, కుమారుడు అవియుక్త రెడ్డి, కూతురు అనన్య రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కమలాపూర్‌లో విద్యార్థులకు 126 సైకిళ్ల పంపిణీ



**కమలాపూర్ జులై 24 (నినాదం) :** కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ జన్మదిన సందర్భంగా మోడీ కానుకగా ప్రతి ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పదవ తరగతి విద్యార్థిని విద్యార్థు లకు ఉచిత సైకిళ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా గురువారం మండల కేంద్రంలో గల ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న 36 మంది విద్యార్థులు, ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో 33 విద్యార్థినిలకు, ఆదర్శ పాఠశాలలో 57 మంది విద్యార్థిని విద్యార్థులకు సైకిళ్ల ను పంపిణి చేశారు.ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్,బిజెపి పార్టీ జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్ బాబు,కట్కూరి అశోక్ రెడ్డి,యాసాని రాజు,పుల్కురి రాంబాబు, పలువురు కార్యకర్తలు, ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,విద్యార్థిని,విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో గెలవడమే కేటీఆర్‌కు మనమిచ్చే జన్మదిన కానుక

**కోదాడ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్**



**కోదాడ,జూలై 24 (నినాదం):** ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చలేక చేతులు ఎత్తేసిన కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరు పట్ల ప్రజల విరక్తి చెందారు... ఆ పార్టీకి ఎందుకు ఓటు వేసి గెలిపించామని పశ్చాత్తాపం పడుతున్నారని... తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి ప్రదాత కెసిఆర్ ను తిరిగి ముఖ్యమంత్రి చేసేందుకు ప్రజలు ఆత్రుతగా ఎదురు చూస్తున్నారని మాజీ ఎమ్మెల్యే కోదాడ నియోజకవర్గ టిఆర్ఎస్ ఇంచార్జి బొల్లం మల్లయ్య యాదవ్ స్పష్టం చేశారు... గురువారం టిఆర్ఎస్ రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు సందర్భంగా తన నివాసంలోపార్టీ శ్రేణులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలోఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ 10 సంవత్సరాల హయాంలో అన్ని రంగాలను రికార్డు స్థాయిలో అభివృద్ధి చేసిందని ఎన్నికల్లో ఇవ్వని హామీలను కూడా అమలు చేసిందని కొనియా డారు.. కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి తప్పు చేశామని ప్రజలు ఇప్పటికే అవగతం చేసుకున్నారని పేర్కొన్నారు. స్థానికంలో నియోజకవర్గ వ్యాప్తంగా స్థానిక స్థానిక సంస్థలు. పిఎసిఎస్ తదితర ఎన్నికల్లో మెజార్టీ స్థానాలు ఏకగ్రీవం చేసిన ఘనత మనదేనన్నారు... ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎస్.కె. నయీమ్ మాజీ కౌన్సిలర్లు చంద్రశేఖర్ లలిత వెంకట్ టిఆర్ఎస్ నాయకులు భూపాల్ రెడ్డి చింత కవిత భాగ్యమ్మకర్ల సుందర్ బాబు ఇమ్రాన్ ఉపేందర్ కాసాని మల్లయ్య గౌడ్ ఉపేందర్ గౌడ్ శ్రీనివాస్ చలిగంటి వెంకట్ గోపాల్ దొంగరీ శ్రీనివాస్ రాజేష్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**చింతపల్లి, జులై 24(నినాదం) :** మండల బి ఆర్ ఎస్. పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఎక్స్ రోడ్ వద్ద గురువారం మాజీ మంత్రి, బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కె టి ఆర్. జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు కంకణాల వెంకట్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు దొంతం చంద్రశేఖర్ రెడ్డి లు కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అనంతరం స్థానిక ప్రైవేట్ ఆసుపత్రుల లోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలోజిల్లా నాయకులు ఉజ్జిని విద్యా సాగర్ రావు,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి వింజమూరు రవి,ఉపాధ్యక్షుడు ఎల్లంకి అశోక్, సహాయ కార్యదర్శి దండేటికార్ ప్రసాద్, యువజన విభాగం అధ్యక్షుడు ఉజ్జిని రఘురాం రావు, మైనార్టీ నాయకులు ఎండీ. ఖాలేద్, ఎల్లంకి చంద్రశేఖర్, వందనపు ఆంజనేయులు, ఉప్పల యాదయ్య, బాదేపల్లి నిరంజన్, మాజీ సర్పంచులు కొండల్ నాయక్, బిచ్య నాయక్, ఎర్ర వెంకటయ్య, సిద్ధ కృష్ణయ్య, ఎండీ. హజార్, ధన్ రాజ్, జక్కుల వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పౌర సంబంధాల గోడౌన్లను ఆకస్మిక తనిఖీ చేసిన సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్



**మిర్యాలగూడ జూలై 24:( నినాదం) :** మిర్యాలగూడ పట్టణంలో పౌరసరఫరాల స్టాక్ పాయింట్ గోదాంను జిల్లా అదనపు కలెక్టర్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం. నారాయణ్ అమిత్ గురువారం పరిశీలించారు. సాంఘీక సంక్షేమ, ఎస్సి, ఎస్టీ, బిసి వసతి గృహాలకు, చౌక ధరల దుకాణాలకు నాణ్యమైన బియ్యం సరఫరా చేయాలని గోదాములో పని చేసే సిబ్బందినీ ఆదేశించారు. గోదాములో బియ్యం నిల్వలను ఆయన పరిశీలించారు. బూజు పట్టిన, పురుగులు పడ్డ బియ్యం ఉంటే సరఫరా చేయకుండా పక్కకు పెట్టాలని ఆయన ఆదేశించారు. ఆయన వెంట తహసీల్దార్ ఎస్.సురేష్ కుమార్ ఉన్నారు.

## గ్రంథాలయం పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంచాలి



**చింతపల్లి, జూలై 24 (నినాదం) :** మండలంలోని గడియ గౌరారం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధమ కాంప్లెక్స్ సమావే శాన్ని గురువారం మండల విద్యాధికారి నీరుడు అంజయ్య అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటు ఎంతో ప్రధానమైనదన్నారు. విద్యార్థులకు పుస్తక పఠనం పట్ల అవగాహనతో పాటు ఆసక్తి కల్పించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల టైం టేబుల్ లో గ్రంథాలయ పీరియడును విధిగా ఉంచాలని ఆయన సూచించారు.ఈ కార్యక్రమం లో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఆర్. లక్ష్మి, ఎం. కృష్ణమ్మ,రిసోర్స్ పర్సన్ లు కృష్ణారెడ్డి, సుగుణ, ప్రభాకర్ రెడ్డి, ప్రాథమికొన్నత, ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ హామి ఇచ్చిన గ్యారెంటీలు అమలు చేస్తున్నాం



**కమలాపూర్ జులై 24 (నినాదం) :** కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన మాటప్రకారం గ్యారంటిలు అమలు చేస్తున్నామని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎమ్మెల్సీ బలమురి వెంకట్ అన్నారు. గురువారం మండలంలోని అంబాల, వంగపల్లి, కన్నూరు తో పాటుగా పలు గ్రామాల్లో పర్యటించి పలు కుటుంబాలను పరామర్శించారు. అనంత ౕరం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ కాంగ్రె స్ పార్టీ ఎన్నికల సమయంలో ఇచ్చిన గ్యారెంటీ లను అమలు చేస్తున్నామని అన్నారు.ఇక్కడ స్థానికంగా ఉన్న శాసన సభ్యుడు కౌశిక్ రెడ్డి గతంలోఎమ్మెల్సీ గా ఉన్నప్పు డు నియోజకవర్గ ప్రజలను పట్టించుకోలేదని, ప్రస్తుతం శాసన సభ్యుడు అయిన తర్వాత కూడా ప్రభుత్వం ఇచ్చే సంక్షేమ పథకాలు కల్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులు నేనే పంపిణీ చేస్తానని అధికారులను పంచనీయకుండా చెక్కులు గడువు తీరిన తరువాత అవగాహన లేకుండా ఇదే మండలానికి చెందిన లబ్ధిదారులకు ఏవిదంగా పంపిణీ చేసాడో చూశామని తెలిపారు. అదేవిదంగా ఉద్దేశ పూర్వకంగా మా కాంగ్రెస్ నాయకులను ఏవిధంగా విమర్శలు చేసుదున్నాడో చూస్తున్నామన్నారు. కౌశిక్ రెడ్డి మర్చి పోవద్దు నువ్వు ఈ రోజు ఈ స్థాయిలో ఉన్నావంటే అది మా కాంగ్రెస్ పార్టీ పెట్టిన బిక్షే అని మరచి పోవద్దని గుర్తు చేశారు. ఆనాడు మా కాంగ్రెస్ కార్యకర్తలు కష్టపడితే నీకు అన్ని ఓట్లు వచ్చాయని దాంతో నువ్వు ఉప ఎన్నికల్లో టి ఆర్ ఎస్ పార్టీ నిన్ను తీసుకొని శాసన మండలి సభ్యున్ని చేసారని అన్నారు. కాని నేడు మా కార్యకర్తలను ఇబ్బందులు పెట్టి విమర్శలు చేస్తున్నావు అని అన్నారు. హుజురాబాద్ లో బీ ఆర్ ఎస్ గెలుస్తుందని అని అంటున్నావు కాని ఇక్కడ నేను మా నియోజ కవర్గ ఇంచార్జి ఇద్దరం కలిసి కష్ట కాలంలో పార్టీ కోసం కష్ట పడ్డ మా కార్యకర్తలకు పార్టీ టికెట్లు ఇస్తుందని వారికి అండగా ఉండి గెలిపించు కుంటామని తెలిపారు. హుజురాబాద్ గడ్డా అంటే కాంగ్రెస్ అడ్డా అని నిరూపించుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అయిలయ్య, డైరెక్టర్ నారాయణ రెడ్డి, చరణ్ పటేల్, పలువురు నాయకులు కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 27న షిర్డీ సాయిబాబా ఆలయంలో శిఖర కలశ స్థాపన మహోత్సవం

**ఎడ్లపల్లిలో వైభవోపేతంగా ప్రతిష్ఠ**
**షిర్డీ నుండి హాజరుకానున్న ప్రముఖులు**
**ఆలయంలో ప్రత్యేక పూజలకు ఏర్పాట్లు**





**మల్హర్ జూలై 24, (నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హర్ మండలం ఎడ్లపల్లి గ్రామంలోని షిర్డీ సాయిబాబా ఆలయంలో ఈ నెల 27న ఆదివారం రోజున శిఖర కలశ ప్రతిష్ఠాపనోత్సవాలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించనున్నారు. శిఖర ప్రతిష్టాపన కార్యక్రమానికి షిర్డీ నుండి ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానంద్‌జీ మహారాజ్ హాజరై శిఖర కలశ ప్రతిష్ఠాపన కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్ ట్రస్ట్ మాజీ సభ్యులు శ్రీ మహేంద్ర గణపతి రావు షెల్కే పాటిల్, వారి సతీమణి శ్రీమతి సురేఖ మహేంద్ర షెల్కే పాటిల్ రానున్నారు. అనంతరం షిర్డీ నుండి వచ్చిన ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీశ్రీ స్వామి కాశికానంద్‌జీ మహారాజ్ ఆధ్వర్యంలో ఆ సాయినాధుడికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు చేయనున్నారు. శిఖర కలశ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి వివిధ ప్రాంతాల నుండి సాయిబాబా భక్తులు అధిక సంఖ్యలో తరలి రానుండడంతో గ్రామస్తులు, నిర్వాహకులు భక్తుల సౌకర్యాల కోసం అన్ని ఏర్పాట్లు చేశారు. శిఖర కలశ ప్రతిష్టాపన కార్యక్రమం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నారు.

## మధ్యవర్తిత్వంతో కేసులు పరిష్కారించుకోవాలి

**జిల్లా ప్రధాన న్యాయమూర్తి సీహెచ్.రమేష్ బాబు**

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** కోర్టుల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను మధ్యవర్తిత్వం ద్వారా త్వరితగతిన పరిష్కారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు జిల్లా ప్రధాన న్యాయమూర్తి, న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ సి.హెచ్. రమేష్ బాబు, సీనియర్ సివిల్ జడ్జి, న్యాయసేవాధికార సంస్థ కార్యదర్శి ఏ. నాగరాజు తెలిపారు. ఇందుకోసం తొంబై రోజుల పాటు మీడియేషన్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. వాహన ప్రమాద కేసులు, వైవాహిక సంబంధ కేసులు, చెక్ బౌన్స్ కేసులు, రాజీపడదగిన క్రిమినల్ సివిల్ కేసులను పరిష్కారం చేసుకోవచ్చుని వారు వివరించారు. పెద్దమొత్తంలో కేసులను పరిష్కారం చేయడమే లక్ష్యంగా న్యాయవాదులకు శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. న్యాయవాదులు, కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

## బొగ్గు గనులను పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**భూపాలపల్లి జూలై 24 (నినాదం) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని బొగ్గు గనులను జిల్లా ప్రధాన న్యాయమూర్తి సి.హెచ్.రమేష్ బాబు పరిశీలించారు. మేనేజర్,సేఫ్టీ అధికారుల పర్యవేక్షణలో ఫైవ్ ఇన్ క్లయిన్ బావిలోపలికి ప్రత్యక్షంగా దిగి పరిశీలించారు. జిల్లాలో జరుగుతున్న మైనింగ్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. బొగ్గు గని కార్మికుల సంక్షేమం, రక్షణ కోసం చేపడుతున్న చర్యలను అధికారులు న్యాయమూర్తికి వివరించారు. ఈ కార్యక్రమంలో మైన్ మేనేజర్లు, సేఫ్టీ అధికారులు, కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## వెదజల్లే పద్ధతిలో వరిని విత్తుకోవాలి

**జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్**



**వనపర్తి ప్రతినిధి, జులై 24 (నినాదం) :** రైతులు వరి పంటలో కూలీల కొరతను అధిగమించడానికి వెద జల్లే పద్ధతిలో వరిని విత్తుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి ఆంజనేయులు గౌడ్ రైతులను కోరారు. గురువారం గోపాల్ పేట మండ౼లంలోని బుద్దారం, గోపాల్ పేట గ్రామాల్లో ఫర్టిలైజర్ షాపులను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఆయా గ్రామాల్లో వరి పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి వేదజల్లే పద్ధతిలో విత్తుకోవడం వల్ల విత్తనం కూడా ఎకరాకు 12,15 కేజీల వరకు సరిపో తుందని, సమయం ప్రకారం లేట్ కాకుండా విత్తనాలు విత్తుకోవచ్చని సూచిం చారు. ఈ పద్ధతిలో వరిని విత్తడం వల్ల రైతులకు దిగుబడి కూడా పెరుగు తుంద ని, పంటకు సాగు అయ్యే ఖర్చులు కూడా రైతులకు తగ్గుతాయని వివరిం చారు. ప్రస్తుతం కనిపించే సల్ఫర్ ప్రభావం వల్ల వరి ఎరుపు రంగులోకి మారుతుందని, దీనికిగాను మళ్లను ఆరబెట్టాలని, తీవ్రత ఎక్కువగా ఉంటే సాఫ్ 400 గ్రాములు ఎకరాకు లేదా స్ప్రింట్ పౌడర్ 400 గ్రాములు ఎకరాకు పిచికారి చేయాలని ఆయన రైతులకు సూచించారు. రైతులు ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారులను సంప్రదించి తమ పంటలను కాపాడుకోవాలని కోరారు. ఆయన వెంట ఏఈఓ నాగరాజు, జయప్రకాష్ పాల్గొన్నారు.

## వన్ డే అస్ సైంటిస్ట్ కార్యక్రమానికి ఎంపికైన గీతాంజలి హైస్కూల్ విద్యార్థి




**నర్సంపేట, జులై 24(నినాదం):** కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న వన్డే ఆస్ సైంటిస్ట్ కార్యక్రమానికి పట్టణంలోని గీతాంజలి హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం.హర్షవర్ధన్ ఎంపికయ్యారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మన్ కీ బాత్ లో భాగంగా ప్రధాని నరేంద్ర మోడీ ప్రసంగిస్తూ విద్యార్థులు ప్రయోగశాలలో ఒకరోజు శాస్త్రవేత్తగా గడపాలని సూచించారు. ఈ క్రమంలో దేశంలోని సి ఎస్ ఐ ఆర్ కు చెందిన 37 ప్రయోగశాలల్లో జులై 21 నుంచి 25 వరకు ఈ అవకాశం కల్పించారని తెలిపారు. ఈ కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ హైదరాబాదులోని కౌన్సిల్ ఆఫ్ సైంటిఫిక్ అండ్ ఇండస్ట్రియల్ రీసెర్చ్ (సిఎస్ఐఆర్) కు చెందిన ఎన్ జి ఆర్ ఐ పరిశోధన కేంద్రంలోని పరిశోధన వాతావరణాన్ని పరిచయం చేయడంతో పాటు శాస్త్రవేత్తలతో చర్చించే అవకాశాన్ని కల్పించడం జరిగిందన్నారు. ఇంత మంచి కార్యక్రమానికి ఎంపికైన హర్షవర్ధన్ ను గీతాంజలి విద్యా సంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయ బృందం అభినందించారు.

## మేడిగడ్డ బ్యారేజీ సందర్శించిన సీడబ్ల్యూపీఆర్ఎస్ సైంటిస్టుల బృందం



**మహాదేవపూర్ జులై 24, ( నినాదం):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం ప్రాజెక్టులో భాగమైన మేడిగడ్డ బ్యారేజ్ ( లక్ష్మి )ని గురువారం సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రిసోర్స్ స్టేషన్ ( సిడబ్ల్యుపిఆర్ఎస్ ) పూణే సైంటిస్టులు సందర్శించారు. ఎన్ డి ఎస్ ఏ నివేదికల అనంతరం ప్రాజెక్టు కు నిర్వహించాల్సిన పరీక్షల గురించి అవగాహన కోసం వచ్చినట్లు తెలిసింది. సైంటిస్ట్ సురబజిత్ సింగ్ ఆధ్వర్యంలో సైంటిస్టుల బృందం పర్యవేక్షించింది. వారి వెంట ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు

**ఎల్కతుర్తి, జులై 24:(నినాదం):** టిఅర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ జన్మదిన వేడుకలను బస్టాండ్ కూడలిలో పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచారు. తెలంగాణ ఉద్యమంతో పాటు మాజీ మంత్రిగా తెలంగాణకు కేటీఆర్ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మునిగడప శేషగిరి, నాయకులు తంగెడ నగేష్, యేల్తూరి స్వామి, తంగెడ మహేందర్, పోరెడ్డి రవీందర్ రెడ్డి, కొమ్మిడి మహిపాల్ రెడ్డి, గుండేటి సతీష్, మదార్, సాతూరి శంకర్, చిట్టి గౌడ్, గుండా ప్రతాప్ రెడ్డి, దుగ్యాని సమ్మయ్య, వెంకటేష్ యాదవ్, వేముల సమ్మయ్య, చెవుల కొమురయ్య, సాతూరి చంద్రమౌళి, అల్లకొండ రాజు, ఇరువాల సతీష్, ఎంకే యాదవ్, కోరే రాజ్ కుమార్, హింగే భాస్కర్, సామల రాజా శ్రీనివాస్ రెడ్డి, మాధవరావు, దూలం సుధాకర్, ప్రసాద్, శ్రీకాంత్ యాదవ్, ఊట్కూరి కార్తీక్, అడ్డూరి నవీన్, పాటి భగవాన్ గౌడ్, అంబాల కార్తిక్, ఆర్కె రాజ్ కుమార్, అనిల్, రవి, భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# నాణ్యమైన బోధనతో పాటు మధ్యాహ్న భోజనం అందించాలి





ఆసిఫాబాద్,జూలై 24(నినాదం న్యూస్) ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్య బోధనతో పాటు మెనూ ప్రకారం సకాలంలో పౌష్టిక ఆహారం అందించాలని జిల్లా కలెక్టర్ వెంకటేష్ దోత్రే అన్నారు. గురువారం జిల్లాలోని రెబ్బెన మండలం వంకులం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలను సందర్శించి తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, హాజరు పట్టిక, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెనూ ప్రకారం సకాలంలో మధ్యాహ్నం భోజనం అందించాలని, ఆహారం తయారు చేసే సమయంలో తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని, పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. బడి వయసు గల పిల్లలు ఎవరు బడి బయట ఉండకూడదని, బడి వయసు పిల్లలు, మధ్యలో బడి మానివేసిన పిల్లలను గుర్తించి పాఠశాలలు చేర్పించాలని తెలిపారు. విద్యార్థుల పఠన సామర్థ్యం, ఆరోగ్యం పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. తరగతి గదిలో విద్యార్థులను సబ్జెక్టులలో ప్రశ్నలు అడిగి వారి పఠన సామర్థ్యాలను పరీక్షించారు. అనంతరం మండలంలోని కైర్ గాం గ్రామంలో గల పల్లె దవాఖానను ఆకస్మికంగా తనిఖీ చేసి మందుల గది, వార్డులు, ఆసుపత్రి పరిసరాలను పరిశీలించారు. ఆసుపత్రికి వచ్చే ప్రజలకు మెరుగైన వైద్య అందించాలని, వర్షాకాలం అయినందున అంటువ్యాధులు ప్రబలకుండా పాటించవలసిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలని తెలిపారు. గ్రామంలో జ్వర పీడితులను గుర్తించి వారికి వెంటనే వైద్యం అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. భారీ వర్షాల దృష్ట్యా నెలలు నిండిన గర్భిణులను సుఖ ప్రసవం కొరకు సురక్షిత ప్రాంతాలకు తరలించాలని తెలిపారు. సీజనల్ వ్యాధులు డెంగ్యూ, మలేరియా, విష జ్వరాలు వ్యాప్తి చెందకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండి తమ క్లస్టర్ పరిధిలోని గ్రామాలలో ఆశ కార్యకర్తలతో కలిసి పర్యటించి ప్రతి ఇంటిని సందర్శించి ప్రజల ఆరోగ్య వివరాలు సేకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సీతారాం, తహసిల్దార్ సూర్యప్రకాష్, మండల విద్యాధికారి వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు, వైద్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## ధర్మారంలో కేటీఆర్ జన్మదిన వేడుకలు.



**ధర్మారం జూలై 24 (నినాదం) :** బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలను ధర్మారం అంబేద్కర్ చౌరస్తాలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆదేశా అనుసారం పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. కేకు కట్ చేసి స్వీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో చూరు కైన పాత్ర పోషించాడని అలాగే హైదరాబాద్ ఐటీ రంగాన్ని ఎంతో అభివృద్ధి చేసి ప్రపంచం హైదరాబాద్ వంక చూసే విధంగా అభివృద్ధి చేశాడని అన్నారు ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు మహిళ నాయకురా లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్య హక్కు చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయాలి



**ధర్మారం,జూలై 24, (నినాదం)** రాష్ట్రవ్యాప్తంగా ప్రైవేటు పాఠశాలల్లో పేద విద్యార్థులకు వందకు 25 శాతం ఉచిత నాణ్యమైన విద్యను మరియు బెస్ట్ అవలేబుల్ స్కూల్ విద్యార్థులకు ఫీజులు అందించాలని గురువారం ధర్మారం మండల కేంద్రంలోని బుద్ధ ఫంక్షన్ హాల్ కు వచ్చిన రాష్ట్ర ఎస్సీ ఎస్టీ కమిషనర్ చైర్మన్ బక్కి వెంకటయ్య కు వినతి పత్రం అందించిన దళిత సంఘాల నాయకులు. అనంతరం ఆయన సానుకూలంగా స్పందించి పరిశీలిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర కార్యనిర్వహక అధ్యక్షులు కుశనపల్లి రవి, మాల సంఘం జేఏసీ జిల్లా అధ్యక్షులు దేవి రాజలింగు, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు బొల్లి నందయ్య, సుంచు మల్లేశం, వికలాంగుల హక్కుల దండోరా మండల అధ్యక్షుడు గుమ్మడి రమేష్, ఎం హెచ్ డి జగిత్యాల జిల్లా అధ్యక్షుడు గజ్జెల రాజేష్,రాజు తదీతరులు పాల్గొన్నారు.

## ఘనంగా కేటీఆర్ జన్మదిన వేడుకలు



**మంథని టౌన్ జూలై 24 (నినాదం):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) జన్మదిన వేడుకలను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మదూకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గురువారం మంథని పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టపాసులు కాల్చి ,కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ నేటి యువతరానికి స్ఫూర్తిగా నిలిచే నాయకుడు కేటీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంథని మండల పార్టీ అధ్యక్షుడు ఏగోలపు శంకర్ గౌడ్, మాజీ జెడ్పిటిసి తగరం సుమలత శంకర్లాల్, సింగిల్ విండో డైరెక్టర్ మాచిడి రాజు గౌడ్, మాజీ సర్పంచులు కనవేన శ్రీనివాస్ యాదవ్, ఆరెల్లి కుమార్, మాజీ కౌన్సిలర్ కాయతి సమ్మయ్య, గర్రెపల్లి సత్యనారాయణ, పుప్పాల తిరుపతి, ఇర్ఫాన్, ఆసిఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారుల నిర్లక్ష్యం....రైతులకు శాపం

### -నీట మునుగుతున్న పంట పొలాలు

### -యేండ్లు గడుస్తున్న పట్టించు కోని అధికారులు



**సుల్తానాబాద్, జూలై 24(నినాదం):** అధికారుల నిర్లక్ష్యంతో పంట పొలాలు మునిగి పో తున్నా యి. గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో సుల్తానాబాద్ మండలం సుద్దాల గ్రామంలో గల దుబ్బ తీగలకుంటా పూర్తిగా నిండి పోయింది. గుర్తు తెలియని అగంతకులు దుబ్బ తీగల కుంటా తూములో బండలు వేసి మూసేశా రు. దీంతో కుంటలోని నీరు ఒక చుక్క సైతం బ యటికి వెళ్లకుండా ఉండడంతో నీరు నిలువయిం ది. దుబ్బ తీగల కుంట పైన గల భూములు కుంట లో నీరు ఎక్కువ కావడం వలన దాదాపు 15 ఎక రాల మీద పూర్తిగా నాటు వేసిన కులాలు ముని గిపోయి రైతులు తీవ్రంగా నష్టపోతున్నామని త మ ఆవేదనను వ్యక్తం చేశారు. గత పది సంవత్స రాల నుండి నాటిన పొలం నీట మునిగి పూర్తిస్థా యిలో నష్టపోవడం పెట్టిన పెట్టుబడి కూడా రావ డంలేదని రైతులు కన్నీటి పర్యంతమయ్యారు. సు ద్దాల గ్రామానికి చెందిన పేరాల నరేష్, మలాల్ రా వు, కోరు కంటి రామారావు, జూపల్లి త్రివేణి ఆరే పల్లి రాజయ్య లక్ష్మయ్య నాగుల మల్యాల మల్ల య్య నరసయ్యలకు చెందిన దాదాపు 20 ఎకరా ల పంట పూర్తిగా నీట ములుగుతుందని వారు పేర్కొన్నారు. గ్రామ మండల స్థాయి అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా పట్టించుకున్న పాపాన పోలేదని నీట ముని గిన పొలాన్ని చూపి స్తూ బోరున విలపిస్తున్నారు. నీటి సౌకర్యం లేని సమయంలో లక్షల రూపాయలు వెచ్చించి బావు లు తవ్వితే కుంటలోని నీటి వలన బావులు పూ ర్తిగా మునిగి పోయి కూలిపోవడం జరుగుతుంద ని వారు పేర్కొన్నారు. దీనితో వేల రూపాయలతో కొనుగోలు చేసిన మోటర్లు పూర్తిగా కాలిపోవడం జరుగుతుందన్నారు. కుంటలోని నీరు పూర్తిగా పొలాల్లోకి రావడం వలన పొలాల వద్ద గల వ్య వసాయ బావులు సైతం ఏర్పడకుండా ప్రమాదం జరిగే అవకాశం ఉంది అని తెలిపారు. ఎకరాన దాదాపు 50 వేల రూపాయల పెట్టుబడితో నాట్లు వేసి ఆశతో నిత్యం పొలం వైపు వెళుతూ ఉంటే అకాల కురిసిన వర్షంతో దెబ్బతిన్న పంటను చూ స్తే చావే శరణ్యం అనిపిస్తుందని తమ బాధను తెలిపారు. ఇకనైనా ప్రజా ప్రతినిధులు అధికారు లు స్పందించి తూమును స్వార్థంతో మూసివేసిన అగాంతకులపై చర్యలు తీసుకొని తూము నుండి వాటర్ వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలని రైతు లు కోరారు.


## బఫర్ జోన్ భూముల ఆక్రమణ పై ప్రభుత్వం నిర్లక్ష్యం

### -మత్స్యశాఖ అధ్యక్షుడు గుర్రాల మల్లేశం



**సుల్తానాబాద్, జూలై 24(నినాదం):** బఫర్ జోన్ భూముల అక్రమణ పై ప్రభుత్వం నిర్ల క్ష్యం వహిస్తే కోర్టును ఆశ్రమిస్తామని పూసల మ త్స్యశాఖ పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షు డు గుర్రాల మల్లేశం స్పష్టం చేశారు. గురువారం సుల్తానాబాద్ మున్సిపల్ కేంద్రం లోని పూసాల లో గల శంభునికుంట చెరువు మత్తడి గుర్తుతెలి యని దుండగులు పూర్తిగా ధ్వంసం చేశారు. ఇటు రైతులకు, అటు మత్స్య కారులకు నష్టం వాటిల్ల కుండా సుల్తానాబాద్ మాజీ జెడ్పిటిసి, పూసాల మత్స్య పారిశ్రామిక సహకార సంఘం చైర్మన్ గు ర్రాల మల్లేశం ఇరిగేషన్ అధికారులతో కలిసి మ త్తడిని స్వయంగా పునరుద్ధరించారు. చెరువుల శిఖం భూములను ఆక్రమిస్తే ఎంతటి వారినైనా సైతం వదిలే ప్రసక్తే లేదని గుర్రాల మల్లేశం హె చ్చరించారు.

## కేటీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపిన మాజీ ఎమ్మెల్యే దాసరి



**సుల్తానాబాద్, జూలై 24(నినాదం):** భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ తెలం గాణ రాష్ట్ర తొలి ఐటి శాఖ మాజీ మంత్రివర్యులు కల్వకుంట్ల తారక రామారావును పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి కలిసి శుభాకాం క్షలు తెలిపారు. గురువారం హైదరాబాదులోని కేటీఆర్ నివాసంలో కలిసిన మాజీ ఎమ్మెల్యే కేటీఆర్ కు పుష్ప గుచ్చాలు అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వారి వెంట మాజీ ఎంపీటీసీ సుర శ్యామ్, బోయిని రాజమల్లయ్య, లతోపాటు పెద్దపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

## గురుకులాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి




ధర్మారం జులై 24 (నినాదం) మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనార్టీ వికలాంగుల సంక్షేమ శాఖమంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి మౌలిక వసతులు మధ్యాహ్న భోజన సదుపాయం వంటి తదితర అంశాల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.... మండలంలోని మల్లపూర్ గురుకుల పాఠశాలను ఈ రోజు సందర్శించడం జరిగిందని,విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో ఉన్న వసతులు,మధ్యాహ్న భోజనం,టాయిలెట్లు వంటి తదితర అంశాలపై వివరాలు అడిగి తెలుసుకోవడంతో పాటు స్వయంగా విద్యార్థులతో కలిసి భోజనం చేయడం జరిగిందని,రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,బోజన నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడే ప్రసక్తే లేదని,పాఠశాలలో కొంత నీటి సమస్య ఉండటంతో ఒక బోర్ వేల్ కావాలని నా దృష్టికి ఉపాధ్యాయులు తీసుకురావడం జరిగిందని వెంటనే దాన్ని మంజూరు చేస్తున్నామని,వర్ష కాలం కాబట్టి విద్యార్థులకు సీజనల్ వ్యాధులు వచ్చే ప్రమాదం ఉన్నందున 15 రోజులకు ఒకసారి జిల్లా వైద్య బృందంతో కలసి విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కు సూచించడం జరిగిందని,డైనింగ్ హాల్ కూడా కొంత చిన్నగా ఉంది అని మంత్రి దృష్టికి తీసుకువచ్చారు,అట్టి సమస్యను కూడా వీలైంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అధికారులు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండాలి

### -జిల్లా సంక్షేమ అధికారి వినోద్ కుమార్

**మంథని, జూలై 24( నినాదం):** హాస్టల్ వార్డెన్లు విద్యార్థులకు అందుబాటులో ఉండి సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని జిల్లా సంక్షేమ అధికారి వినోద్ కుమార్ అన్నారు గురువారం మంథని పట్టణంలోని బాలుర కళాశాల హాస్టల్ విద్యార్థులు ఆందోళన చేపట్టగా ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ సాదుల రమేష్ విద్యార్థులకు అందుబాటులో స్థానికంగా నివాసం ఉంటూ విద్యార్థుల సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఆదేశించారు. హాస్టల్లో ఉన్న సమస్యలపై విచారణ జరిపి జిల్లా కలెక్టర్ కు, రాష్ట్ర కమిషనర్ కు నివేదిక పంపడం జరిగిందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు చర్యలు తీసుకుంటామన్నారు.

## ఆలయాల సందర్శనకు ఆర్టీసీ టూర్ ప్యాకేజీ





**మంథని టౌన్ జూలై 24 (నినాదం) :** తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టి జి ఎస్ ఆర్ టి సి) ఎం.డి సజ్జనార్ ఆదేశాల మేరకు ఒకే రోజులోనే ఆలయాలను సందర్శించి తిరిగి స్వస్థలాలకు చేరుకునేలా ఆర్టీసీ టూర్ ప్యాకేజీల కింద సూపర్ లగ్జరీ బస్సును ఏర్పాటు చేసినట్లు మంథని ఆర్టీసీ డిపో మేనేజర్ వి .శ్రావణ్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తక్కువ ధరలలో సురక్షితమైన ప్రయాణం కోసం ఆర్టీసీ టూర్ ప్యాకేజీలను సద్వినియోగం చేసుకో వాలన్నారు. ఈ బస్సు ఈనెల 27న ఉదయం 6 గంటలకు మంథని నుండి బయలుదేరి మేడారం దర్శనం చేసుకొని అక్కడ దర్శనానంతరం మల్లూరు లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని అక్కడనుండి నేరుగా లక్నవరం, రామప్ప టెంపుల్ ను దర్శించుకుని అదే రోజు రాత్రి 8 గంటలకు మంథనీకి చేరుకుంటుందని మేనేజర్ తెలిపారు. ఇట్టి ప్రయాణానికి గాను బస్సు చార్జీలు పెద్దలకు రూ: 800, పిల్లలకు రూ: 500 గా నిర్ణయించినట్లు డిపో మేనేజర్ పేర్కొన్నారు. కావున ప్రయాణికులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బస్ బుకింగ్ వివరాల కొరకు 9959225923, 9948671514 నెంబర్లకు ఫోన్ చేసి సంప్రదించ గలరన్నారు. టికెట్స్ బుకింగ్ కొరకు ఫోన్ పే గూగుల్ పే సౌకర్యం ఉందని మేనేజర్ తెలిపారు.

## భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలి



**పెద్దపల్లి, జూలై 24(నినాదం):** భూ భారతి దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ పెద్దపల్లి పట్టణంలోని సుభాష్ నగర్ లో ఉన్న మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల, తహసిల్దార్ కార్యాలయాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, విద్యార్థులకు చదివింది అర్థం చేసుకునే సామర్థ్యం పెంచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. అలాగే రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన భూ సమస్యల దరఖాస్తులను వేగంగా పరిష్కరించాలన్నారు. ఆదివారం నాటికి ప్రతి దరఖాస్తుకు నోటీస్ జనరేట్ చేయాలని, ప్రతి రోజూ కనీసం 20 దరఖాస్తులు డిస్పోస్ చేయాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట తహసిల్దార్ రాజయ్య, ఏ.ఎం.ఓ పి.ఎం షేక్, హెడ్ మాస్టర్ మనోహర్ రావు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.

## లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలి



**పెద్దపల్లి,జూలై24(నినాదం):** సీజనల్ వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. గురువారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పెద్దపల్లి పట్టణంలో ఉన్న ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు.
ప్రభుత్వ ఆసుపత్రిలోని ఆయుష్ ఆసుపత్రిని పరిశీలించి, నూతనంగా నిర్మాణం జరుగుతున్న 100 పడకల ఆసుపత్రి పనులు,నిర్మాణం పూర్తి చేసుకున్న తాత్కాలిక క్యాజువాలిటిని కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రి వెనుక ఉన్న చిన్న సందు విస్తరించి అక్కడి నుంచి పేషెంట్ తరలింపు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. సీజనల్ వ్యాధుల వ్యాప్తి నియంత్రణకు చర్యలు తీసుకోవాలని,వ్యాధి లక్షణాలు ఉన్న ప్రతి ఒక్కరికి తప్పనిసరిగా నిర్ధారణ పరీక్షలు నిర్వహించాలని, డెంగ్యూ మలేరియా చికెన్ గున్యా కేసులు తప్పనిసరిగా రిపోర్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ శ్రీధర్, ఆర్.ఎం.ఓ డాక్టర్ విజయ్, నర్సింగ్ సూపర్డెంట్ జమున సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి నిరుపేద కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలన్నదే లక్ష్యం

### -ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్



**గోదావరిఖని జులై 24 (నినాదం):** ఆకేనపల్లి, ఎక్లస్పూర్, పొట్యాల, విస్సంపేట, మద్దిర్యాల గ్రామంలో పర్యటించిన రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్, గ్రామ ప్రజలతో మమేకమవుతున్న ఎమ్మెల్యే మక్కన్ సింగ్. పల్లె బాట కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే, సంక్షేమ పథకాలు లబ్ధిదారులకు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్అన్నారు. పల్లెబాట కార్యక్రమంలో భాగంగా పలు గ్రామాల్లో పర్యటించిన ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ కి ప్రముఖ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సాదరంగా స్వాగతం పలికిన అనంతరం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ ప్రతి ఇంటికి తిరుగుతూ వారికి సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని వారి బాగోగులను పరామర్శిస్తూ, ప్రతి నిరుపేదకు సంక్షేమ పథకాలు అందాలన్నదే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అని ఇది ప్రజా ప్రభుత్వం అని ఏవైనా సమస్యలు ఉంటే నేరుగా నాకు తెలియజేయండని, సమస్యల సాధనకు నిరంతరం శ్రమిస్తానని నన్ను గెలిపించిన మీకు రుణపడి ఉన్నానని అన్నారు. గ్రామంలో మౌలిక వసతుల రూపకల్పనకు శ్రీకారం చుట్టామని దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో గ్రామాల అభివృద్ధి ప్రధాన లక్ష్యమని ఈ సందర్భంగా తెలియజేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ప్రముఖ నాయకులు, అధ్యక్షులు, ఆయా విభాగాల నాయకులు, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, పోలీస్ సిబ్బంది, పాత్రికేయులు,ప్రజలు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఫ్యూచర్ ఆఫ్ తెలంగాణ కేటిరామన్న



**గోదావరిఖని జులై 24 (నినాదం):** దేశంలోనే అత్యంత ప్రతిభావంతులైన యంగ్ లీడర్ కేటీఆర్... వారి జన్మదినం అందరికి పండగ రోజని వారి అడుగుజాడల్లో వారు చూపిన బాటలో ముందుకు సాగుతున్నమని రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ అన్నారు. కేటీఆర్ జన్మదినాన్ని పురస్కరించుకుని రామగుండం మాజీ శాసనసభ్యులు కోరుకంటి చందర్ ఆధ్వర్యంలో కేటీఆర్ జన్మదినం కన్నుల పండుగా నిర్వహించారు. కేటీఆర్ పిలుపు మేరకు గిఫ్ట్ ఏ స్మైల్ లో భాగంగా సఫాయి కార్మికులకు చేయుత అందించారు. గాంధీ పౌండేషన్ ద్వారా కిడ్నీ వ్యాధి బాధితులకు అర్ధిక సహాయం అందించారు. జయ దుర్గ దేవి ఆలయం లో పూజ కార్యక్రమం మెక్కలు నాటారు. మెడికల్ కళాశాల లో పండ్లు పంపిణితో పాటు విజయమ్మ పౌండేషన్ ఈశ్వర కృప ఆశ్రమంలో అన్న దానం చేశారు. ఈ సందర్భంగా రామగుండం మాజీ ఎమ్మెల్యే పెద్దపల్లి జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోరుకంటి చందర్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రాన్ని ఐ టి రంగంలో దేశంలో అగ్రగామిగా నిలిపిన ఘనత కేటీఆర్ దన్నారు. బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు అండగా నిలుస్తూ మళ్ళీ అధికారం వైపు అడుగులు వేస్తున్న కేటీఆర్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలన్నారు.

## జాతీయ కరాటే పోటీలకు ఎంపికైన మంథని విద్యార్థులు



**మంథని జూలై 24 (నినాదం ):** మంథని పట్టణానికి చెందిన జపాన్ షిటోరియా సికో కాయ్ కరాటే విద్యార్థులు జాతీయ కరాటే పోటీలకు ఢిల్లీకి ఎంపికయ్యారు. శిక్షకులు కావేటి సమ్మయ్య గురువారం మాట్లాడుతూ ఎండి తహ హసిన్ తైబా, బండారి మణికంఠ, పోగుల శివ సాకేత్, మారేడుగొండ రిషి, విద్యార్థులు ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఎంపికైన విద్యార్థులను షిటోరియా షికో కాయ్ కరాటే ఇండియా అధ్యక్షులు పి భరత్ శర్మ, తెలంగాణ స్పోర్ట్స్ కరాటే అధ్యక్షులు బి మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ షిటోరియు శికో కాయ్ కరాటే రిప్రజెంటివ్ పాలకుర్తి పాపయ్య, కార్య నిర్వహణ అధ్యక్షులు గుంటిపల్లి సమ్మయ్య, మల్యాల రామస్వామి, ఇన్స్ట్రక్టర్స్ నాగేల్లి రాకేష్, జడగల శివాని, కావేటి శివ గణేష్, మెట్టు హాసిని, శ్వేత నందన, టి హర్షిని, విష్ణు హర్షవర్ధన్ లు అభినందించారు.

## లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయం

### మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య....



**సుల్తానాబాద్, జూలై 24 (నినాదం):** సుల్తానాబాద్ లైన్స్ క్లబ్ సేవలు అభినందనీయ మని మండల విద్యాధికారి ఆరెపల్లి రాజయ్య కొనియాడారు. లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో సుల్తానా బాద్ మున్సిపల్ పరిధిలోని పూసాల జిల్లా పరిష త్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతిలో అత్యు త్తమ మార్కులు సాధించిన విద్యా ర్థినులను శా లువాలతో ఘనంగా సత్కరించి, నగదు పారితో షికాన్ని అందజేశారు. గురువారం పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో 2025 మార్చి నెల లో నిర్వహించిన పదవ తరగతి పరీక్షలలో, ప్రభు త్వ పాఠశాలలో చదివి, మండలంలో అత్యుత్తమ మార్కులు సాధించిన విద్యార్థినులు వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన బి.గాయత్రి, డి.లక్ష్మీ ప్రసన్న, ఎం.సింధుజ లకు వలస నీలయ్య మరోసారి తన దాతృత్వాన్ని ప్ర దర్శించి తన సొంత డబ్బు ఆరువేల నగదును క్లబ్ ప్రతినిధులతో కలిసి అందజేశారు.

# నాణ్యమైన బోధన... మంచి భోజనం అందించాలే

## జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (నినాదం):** విద్యార్థులకు నాణ్యమైన బోధనతో పాటు మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. గురువారం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండల కేంద్రంలోని మహాత్మా జ్యోతి బా పూలే గురుకుల పాఠశాల, గారేపల్లి సహకార పరపతి సంఘం ఎరువులు దుకాణం, జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రం, చిల్డ్రన్స్ పార్కు, లక్ష్మి గణపతి, శ్రీ రాజ రాజేశ్వరి ఎరువుల, విత్తన దుకాణాలను ఆకస్మిక తనిఖీ చేశారు. గురుకుల పాఠశాలలో 9వ తరగతి గది, వంటశాల, ఆహారం నాణ్యత, స్టోర్ రూము, కూరగాయలు నిల్వలు, హాజరు పట్టిక, ఆహారం నాణ్యతపై విద్యార్థులు వ్రాసిన ఫీడ్ బ్యాక్, పరిసరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సంక్షేమ వసతి గృహాల విద్యార్థులకు అనేక సౌకర్యాలు కల్పిస్తుందని, విద్యార్థులు బాగా చదువుకోవాలని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలు, సంక్షేమ వసతి గృహాలలో విద్య అభ్యసిస్తున్న విద్యార్థులకు నాణ్యమైన విద్యా బోధనతో పాటు మెనూ ప్రకారం అల్పాహారం, భోజనం అందించాలని స్పష్టం చేశారు. తాజా కూరగాయలు, నాణ్యమైన నిత్యావసర సరుకులను వినియోగించాలని, నాణ్యత, లేని సరుకులు వాపసు చేయాలని ఆదేశించారు. జిల్లాలో ఎరువుల కొరత లేదని రైతులు అపోహలు పడొద్దని సూచించారు. ఎరువులు, విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించినా, బ్లాక్ మార్కెట్ కు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రద్దీ ఉంటే స్లిప్పులు జారీ చేసి క్రమపద్ధతిలో ఎరువులు ఇవ్వాలని, ఎక్కువ సేపు రైతులు నిరీక్షించకుండా ఉండేలా చూడాలని తెలిపారు. జీవన జ్యోతి మండల సమాఖ్య మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించిన ఆయన రోజుకు ఎన్ని జతలు కుడుతున్నారని, నెలకు ఎంత ఆదాయం వస్తుందని అడిగి తెలుసుకున్నారు. బట్టలు కుట్టుటలో మహిళలకు మెళకువలు నేర్పేందుకు శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని డిఆర్డీఓకు సూచించారు. ప్రభుత్వ పాఠశాలల యూనిఫామ్స్ తో పాటు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థుల యూనిఫామ్స్ కుట్టేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిరంతరం కుట్టు పనులు ఉండేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. చిన్నారులు ఆదుకునేందుకు ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని సూచించారు. ఓపెన్ జిమ్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. త్వరలోనే మంత్రి శ్రీధర్ బాబు చిన్నారుల పార్కును ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తేనున్నట్లు తెలిపారు. ప్రక్కన ఉన్న ఖాళీ స్థలంలో బ్లాక్ ప్లాంటేషన్ చేపెట్టేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమాలలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, వ్యవసాయ అధికారి బాబు, డీఈఓ రాజేందర్, తహసీల్దార్ నాగరాజు ఎంపిడిఓ బాబు, వ్యవసాయ శాఖ ఈడీఏ శ్రీపాల్, ఎంపీవో వీరస్వామి తదితరులు. పాల్గొన్నారు.

# యూరియా కొరత లేదు రైతులు ఆందోళన చెందవద్దు

## రైతులకు తప్పని యూరియా కష్టాలు.... వార్తకు స్పందన

**యూరియా పంపిణీ కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా వ్యవసాయ అధికారి**

**మండల వ్యవసాయ అధికారి పర్యవేక్షణలో యూరియా పంపిణీ**



**కమలాపూర్ జులై 24 (నినాదం) :** నినాదం దినపత్రిక లో బుధవారం ప్రచురించిన" రైతులకు తప్పని యూరియా కష్టాలు "అనే వార్తకు స్పందించిన జిల్లా వ్యవసాయ అధికారి బి రవిందర్ సింగ్ మండల కేంద్రంలో గల వ్యవసాయ సహకారా సంఘము ఆధ్వర్యంలో పంపిణీ చేస్తున్న గోదాం పరిశీలించారు. గోదాములో నిల్వ ఉన్న ఎరువుల బస్తాలు, పంపిణీ చేసిన ఎరువుల బస్తాల వివరాల రికార్డులు పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ యూరియా కొరత లేదని రైతులు ఆందోళన చెందవద్దన్నారు. ఇక్కడ యూరియా పంపిణీ గత సీజన్ లో 2899 బస్తాలు పంపిణీ చేస్తే ఈ సీజన్ లో నేటి వరకు 6677 బస్తాలు పంపిణీ చేశామన్నారు.అధికంగా పంపిణీ చేశామని కాని రైతులు ఇంకా ఎందుకు ఇబ్బందులు పడుతున్నారో తెలియడం లేదన్నారు. రైతులు అధిక మొత్తంలో యూరియా బస్తాలను తీసు కొని వెళ్లి నిల్వ చేసుకుంటున్నారని రైతులు అవసరం ఉన్న మేరకు తీసుకు వెళ్లా లని రైతులకు సూచించారు. పంటలకు అవసరం మేరకు యూరియా నిల్వలు ఉన్నాయని,కొరత ఉందనే పుకార్లు నమ్మి రైతులు ఆందోళన చెందవద్దని పంటలకు ఎక్కువ మోతాదులో ఎరువులు వేయవద్దన్నారు. రైతులు నానో ద్రవ రూప యూరియా పట్ల అవగాహన పెంచుకోవాలని గుళికల యూరియా పంటలకు ఏవిదంగా పని చేస్తుందో నానో ద్రవ రూప యూరియా కుడా అదేవిదంగా పని చేస్తుందని పంట దిగుబడిలో ఎలాంటి మార్పు ఉండదని తెలిపారు. గురువారం రైతులకు యూరియా పంపిణీ మండల వ్యవసాయ శాఖ అధికారుల పర్యవేక్షణలో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో హనుమకొండ ఎడిఎ ఆదిరెడ్డి, టెక్నీకల్ ఏఓ కమలాకర్, మండల వ్యవసాయ అధికారి రాజ్ కుమా ర్, విస్తరణ అధికారి రహీం పాషా, వ్యవసాయ సహకారా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎరువుల కొరత సృష్టిస్తే కఠిన చర్యలు

## ఫర్టిలైజర్ దుకాణాల్లో నిబంధనలు పాటించాలి : జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి



**కరీంనగర్, జులై 24(నినాదం):** ఎరువుల దుకాణాదారులు కృత్తిమ కొరత సృష్టిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హెచ్చరించారు. కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండ లం అలుగునూరులో గల సిఎస్ఈ, విఎల్ఈ శ్రీరామ ఫెర్టిలైజర్ దుకాణాలలో కలెక్టర్ గురువారం ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. ఎరువుల నిల్వ లు, కొనుగోళ్ల రిజిస్టర్ ను పరిశీలించారు. దుకాణాల్లోని ఎరువుల నిల్వలను పరిశీలించారు. ఈ సంద ర్భంగా మాట్లాడుతూ, సబ్సిడీ ఎరువులను దారి మళ్లించినా, బ్లాక్ మార్కెట్టుకు తరలించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు. దుకాణదారులు ఏ రైతుకు ఎంత పరిమాణంలో ఎరువులు ఇస్తున్నారనే వివరాలు తప్పక నమోదు చేయాలని అన్నారు. ఎరువులు, విత్తనాల స్టాక్ బోర్డును ఖచ్చితంగా ఏర్పాటు చేయాలని, రైతు సమస్యను ఫిర్యాదు చేసేందుకు టోల్ ఫ్రీ నెంబర్ డిస్ ప్లే చేయాలని ఆదేశించారు. వ్యవసాయ అధికారులు నిరంతరం ఫెర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఎరువులను ఎక్కువగా వాడడం వల్ల నేల స్వభావం దెబ్బతింటుందని, ఈ విషయాల పట్ల రైతులకు వ్యవసాయ అధికారులు అవగాహన కల్పిస్తూ తక్కువ పరిమాణంలో ఎరువులు వాడేలా అవగాహన కల్పించాలని అన్నారు. కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ అధికారి భాగ్యలక్ష్మి ఉన్నారు.

# షెడ్డులో కారు... ఫామ్ హౌస్ లో స్టీరింగ్

**స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం**

**ప్రణవ్ తో కలిసి ప్రతి స్థానాన్ని గెలిపించుకుంటాం**

**టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్**

**జమ్మికుంట, జులై 24 (నినాదం):** ఫామ్ హౌస్ లో పండుకున్న దుబాయ్ చంద్రశేఖర్ ను నిద్రలేచి బీసీల పట్ల బీఆర్ఎస్ పార్టీ ఉద్దేశం తెలపడంతో పాటు 42% రిజర్వేషన్ పట్ల తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే తెలియజేయాలని, ప్రస్తుతం బీఆర్ఎస్ పార్టీలో ఒక టైరు కేటీఆర్, మరొక టైరు హరీష్ రావు, మిగిలిన రెండు టైర్లను కవిత, సంతోష్ రావు లు గుంజుకుంటే కారు కుప్పకూలిపోయి.. స్టీరింగ్ ఏమో ఫామ్ హౌస్ లో పడుకుందని టిపిసిసి ఉపాధ్యక్షులు, ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ ఎద్దేవా చేశారు. గురువారం ఆయన జమ్మికుంట, ఇల్లందకుంట మండల కేంద్రాలలో సుడిగాలి పర్యటన చేశారు. పలువురి కుటుంబాలను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను కచ్చితంగా నెరవేరుస్తుందని, స్థానికంగా ఉన్న శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి ప్రజలకు అందవలసిన చెక్కులను అహంకారంతో కాంగ్రెస్ పార్టీని బదనాం చేయాలనే ఉద్దేశంతో తేదీ అయిపోయిన చెక్కులను అందజేస్తున్నాడని పేర్కొన్నారు. హుజరాబాద్ నియోజకవర్గంలో బీసీ సామాజిక వర్గానికి చెందిన ప్రజలు ఎక్కువగా ఉన్నారని, ఇక్కడి ఎమ్మెల్యే, వారి పార్టీ బీసీ రిజర్వేషన్ పై తీసుకున్న నిర్ణయం తెలియజేయాలని డిమాండ్ చేశారు. స్థానిక సంస్థల్లో కాంగ్రెస్ పార్టీ నిజమైన కార్యకర్తలకు టికెట్లను అందజేసి.. స్థానిక నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబుతో కలిసి ప్రతి ఒక్క స్థానాన్ని గెలిపించుకుంటామని అన్నారు. ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీ చేసిన అవినీతి అక్రమాలపై మండిపడుతున్నారని, ప్రతి గ్రామంలో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తామని ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డికి ప్రజలు రాళ్లతో కొట్టి తగిన బుద్ధి త్వరలోనే చెప్తారని పేర్కొన్నారు. అదేవిధంగా జమ్మికుంట పట్టణం నుండి హైదరాబాదు కు ఎక్స్ప్రెస్ బస్సు నడిపేందుకు మంత్రి పొన్నం ప్రభాకర్ దృష్టికి తీసుకొని వెళ్లి.. బస్సు సౌకర్యాన్ని ఏర్పాటు చేస్తానని, అదేవిధంగా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సదుపాయాలను మెరుగుపరిచే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జమ్మికుంట మాజీ జెడ్పిటిసి అరుకాల వీరేశలింగం,



జమ్మికుంట మాజీ సర్పంచ్ పొన్నగంటి మల్లయ్య , అర్థిదారుల సంఘం అధ్యక్షుడు ఎర్రబెల్లి రాజేశ్వరరావు, తుమ్మేటి ప్రవీణ్ రెడ్డి, ఎగ్గని శ్రీనివాస్, చిన్నాల శ్రీకాంత్, తంగళ్ళ కృష్ణమోహన్ ఉమ్మడి సందీప్ నాగరాజ్ యాదవ్ విష్ణు, రంజిత్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# పవన్ వీరవిహారం హరిహరవీరమల్లు

## ఆకట్టుకున్న పవన్ నటన



పవన్‌కల్యాణ్ సినిమా అంటే అభిమానులకే కాదు, బాక్సాఫీస్‌కూ అదో పెద్ద పండగే.సుదీర్ఘ విరామం తర్వాత పవన్‌కల్యాణ్ కథానాయకుడిగా 'హరి హర వీరమల్లు' విడుదలయ్యింది. పవన్ కెరీర్‌లో నటిస్తున్న తొలి పీరియాడిక్ మూవీ కావడం, ఏపీ డిప్యూటీ- సీఎంగా బాధ్యతలు చేపట్టిన తర్వాత వస్తున్న సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు ఉన్నాయి. పైగా పవన్ స్వయంగా ప్రచార కార్యక్రమాల్లో పాల్గొనడంతో ఆ అంచనాలు పెరిగాయి. 16వ శతాబ్దంలో మొదలయ్యే కథ ఇది.

మొఘల్ చక్రవర్తి ఔరంగజేబు దిల్లీ పీఠంపై కూర్చొని ఎన్నెన్నో దురాగతాలకి పాల్పడుతూ పాలన కొనసాగిస్తుంటాడు. మత మార్పిడి కోసం దేశ ప్రజలని బలవంతం చేస్తుంటాడు. అందుకు ఒప్పుకోకుండా హిందువులుగానే జీవించేవాళ్ల నుంచి జిజియా ప న్ను వసూలు చేస్తుంటాడు. మరోపక్క ప్రజలు ఆకలి తో అలమటిస్తున్నా, వాళ్లని పట్టించు కోకుండా దేశ సంపదని తెల్లదొరలు దోచుకెళ్తుంటారు. వాళ్లకు అనుకూలంగా కొద్దిమంది రాజులు, వాళ్ల అనుచరులు పనిచేస్తూ ఉంటారు. వాళ్లందరికీ వీర మల్లు (పవన్ కల్యాణ్) అంటే హడల్. పెద్దవాళ్ల దగ్గరున్న సంపదని దోపిడీ చేసి పేదలకి పంచిపెడుతుంటాడు. బందరు నుంచి హైదరాబాద్ నవాబ్ కుతుబ్ షాహీ దగ్గరకు తీసుకెళుతున్న వజ్రాలపై కన్నేస్తాడు వీరమల్లు. తన బలగంతో చార్మినార్ వరకూ వచ్చి మరీ వజ్రాల్ని కాజేస్తాడు. అతని వీరత్వం గురించి తెలుసుకున్న కుతుబ్ షాహీ దిల్లీలో ఔరంగజేబు సింహాసనం పై ఉన్న కోహినూర్ వజ్రాన్ని తీసుకొచ్చే బాధ్యతని అతడికి అప్పజెబుతాడు. ఏ కారణాలతో అందుకు వీరమల్లు ఒప్పుకున్నాడు హైదరాబాద్ నుంచి దిల్లీకి వెళ్లే క్రమంలో ఆయనకి ఎదురైన పరిస్థితులు ఎలాంటివి అన్నదే సినిమా కథ. మొత్తంగా ఈ మూవీలో పవన్ వీరవిహారం చేశాడనే చెప్పాలి. ఈ కథలో పంచమి (నిధి అగర్వాల్) ఎవరు ఆమెకీ వీరమల్లుకూ సంబంధం ఏమిటి.శత్రుదుర్భేధ్యమైన ఔరంగజేబు సామ్రాజ్యంలోకి వీరమల్లు ఎలా వెళ్లాడనేది చిత్ర కథ. చారిత్రాత్మక నేపథ్యం కారణంగా ఈ కథకి అలాంటి ఇబ్బందేమీ కలగలేదు. ఇప్పుడు ఎక్కువగా మాట్లాడుకుంటున్న సనాతన ధర్మం నేపథ్యాన్ని ఇందులో బలంగా స్పృశించారు. రాబిన్‌హుడ్ తరహా కథానాయకుడి పాత్రతోనూ, అభిమానుల్లో పూనకాలు తెప్పించే ఎలివేషన్స్‌తోనూ... ప్రేక్షకులకు బాగా కనెక్ట్ అయ్యే స్వధర్మం నేపథ్యంతోనూ తెరకెక్కడం ఈ సినిమాకి కలిసొచ్చాయి. కథానాయకుడు కోహినూర్ కోసం దిల్లీకి వెళ్లే క్రమంలో ఎదురయ్యే పరిస్థితులే ఇందులో కీలకం. వీరమల్లు పాత్రకు పవన్ జీవం పోశాడనే చెప్పాలి. ప్రథమార్ధంలో యాక్షన్ సీక్వెన్స్, పాటలు సినిమాకి ప్రధాన ఆకర్షణ. ముఖ్యంగా పోర్ట్‌లో ఫైట్, అందులో ఎలివేషన్స్ అభిమానులని మరింతగా అలరిస్తాయి.

ఆ తర్వాత మల్లయోధులతో, కొనసాగింపుగా చార్మినార్ దగ్గర సాగే పోరాట సన్నివేశాలతోనూ, 'కొల్లగొట్టినాదిరో' పాటతోనూ ఫస్ట్ హాఫ్ సినిమా అంచనాలకి దీటు–గానే సాగుతుంది. విరామానికి ముందు కుతుబ్ షాహీ కోటలోని సన్నివేశాలు మరింతగా అలరించడంతోపాటు–, ద్వితీయార్ధంపై మరింతగా ఆసక్తిని రేకెత్తిస్తాయి. హరి హర వీర మల్లు పాత్రలో ఒదిగిపోయారు. వీరమల్లుగా ఆయన కనిపించిన విధానం, అందులో చూపించిన హీరోయిజం, ఆయన చేసిన యాక్షన్ సన్నివేశాలు సినిమాకి ప్రాణం పోశాయి. సుదీర్ఘకాలంపాటు– సినిమా సాగినా లుక్ పరంగా ఏమాత్రం వ్యత్యాసం కనిపించలేదు. క్రూరమృగాల నేపథ్యంలో వచ్చే సన్నివేశాల్లోనూ, సనాతన ధర్మం ఇతివృత్తంగా సాగే సన్నివేశాల్లో ఆయన భావజాలమే కనిపిస్తుంది. నిధి అగర్వాల్ పంచమి పాత్రలో ఆకట్టుకుంటుంది. కొల్లగొట్టినాదిరో, తార తార పాటల్లో మరింత అందంగా కనిపించింది. ఆమె లుక్‌లో కూడా తేడాలేమీ కనిపించలేదు. ఔరంగజేబు పాత్రలో బాబీ దేవోల్ కనిపించిన తీరు ఆకట్టుకుంటుంది. అయితే ప్రథమార్ధంలో కనిపించినంత బలంగా ద్వితీయార్ధంలో ఆ పాత్రని చూపించలేకపోయారు. దివంగత నటుడు కోట శ్రీనివాసరావు చిన్న పాత్రలో మెరుస్తారు. సునీల్, నాజర్, సుబ్బరాజు, అయ్యప్ప శర్మ, కబీర్ దుహాన్ సింగ్ తదితరులు పవన్‌కల్యాణ్ జట్టుగా కనిపిస్తారు. అనసూయ, పూజిత పొన్నాడ ఓ పాటలో సందడి చేస్తారు. సాంకేతిక విభాగాల్లో కీరవాణి సంగీతం ప్రధానం. 'జనం మెచ్చే సైనికుడు అవుతాడు... జనసైనికుడు అవుతాడు', 'పాలించే వారి పాదాలే కాదు, తల కూడా కనిపించాలి' అంటూ పవన్ రాజకీయ జీవితం, ఆయన వ్యక్తిత్వాన్ని ప్రతిబింబించేలా ఇందులో మాటలు రాశారు సాయిమాధవ్ బుర్రా అండ్ కో. మొత్తంగా పవన్ అభిమానులు కోరుకున్న విధంగా చిత్రం ఉందనడంలో సందేహం లేదు.

NINADAM CINEMA

# దాడిచేసిన వారిని వదలొద్దు

## రిసిప్షనిస్ట్‌పై దాడిపై జాన్వీ స్పందన



మహారాష్ట్రలోని కళ్యాణ్ ప్రాంతంలో ఉన్న ఓ ఆసుపత్రిలో రిసెప్షనిస్ట్‌పై దాడి ఘటన సోషల్ మీడియాలో వైరల్‌గా మారిన విషయం తెలిసిందే. 25 ఏళ్ల రిసెప్షనిస్ట్ సోనాలి కలసార్‌పై గోకుల్ అనే వ్యక్తి దారుణంగా దాడి చేశాడు. అపాయింట్‌మెంట్ లేకుండా డాక్టర్ ఛాంబర్‌లోకి వెళ్లడానికి అనుమతించనందుకే ఈ దాడి జరిగినట్లు తెలుస్తోంది. వైరల్ అయిన సీసీటీవీ ఫుటేజీలో, గోకుల్ రిసెప్షనిస్ట్‌ను కాలుతో తన్ని, ఆమె జుట్టు పట్టుకుని లాగి, నేలకేసి కొట్టడం స్పష్టంగా కనిపించింది. అక్కడే ఉన్న కొందరు అడ్డుకోవడానికి ప్రయత్నించినా, అతను తన దాడిని కొనసాగించాడు. ఈ దాడిలో రిసెప్షనిస్ట్‌కు తీవ్ర గాయాలవడంతో ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటనకు సంబంధించి ఇప్పటికే అతడిపై పోలీసు కేసు నమోదు కాగా పలువురు ఈ ఘటనపై స్పందిస్తున్నారు. తాజాగా ఈ ఘటనపై నటి జాన్వీ కపూర్ కూడా తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తన ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో జాన్వీ రాసుకోస్తూ.. ఇలాంటి వ్యక్తులు కచ్చితంగా జైలులో ఉండాలి. అసలు ఇలాంటి ప్రవర్తనను ఎవరైనా ఎలా సమర్థిస్తారు? ఎదుటి వ్యక్తిపై చేయి చేసుకోవడానికి వారికి ఎంత ధైర్యం? మానవత్వం లేకుండా ఇలాంటి హేయమైన చర్యకు పాల్పడిన వారికి కనీసం పశ్చాత్తాపం, అపరాధ భావం కూడా ఉండవా? ఈ ప్రవర్తన చూశాక ఎవరైనా వారితో కలిసి ఉండాలని కోరుకుంటారా? ఇది అత్యంత అవమానకరమైన, అమానుషమైన చర్య. మనం ఇలాంటి ప్రవర్తనను ఎప్పటికీ క్షమించకూడదు. ఈ ఘటనను తీవ్రంగా ఖండిరచి, నిందితుడిని కఠినంగా శిక్షించకపోతే అది మనందరికీ నిజంగా సిగ్గుచేటు. ఈ వ్యక్తి జైలుకు వెళ్లాల్సిందే! అంటూ జాన్వీ పోస్టు చేసింది.



# చిన్న సినిమా సైయారా పెద్ద విజయం

బాలీవుడ్‌లో చిన్న సినిమాగా విడుదలై రికార్డులు సృష్టిస్తుంది సైయారా చిత్రం. ప్రేక్షకుల అంచనాలకు మించి ఈ చిత్రం వారం రోజుల్లోనే ఏకంగా రూ.150 కోట్ల భారీ వసూళ్లను రాబట్టి బాక్సాఫీస్ వద్ద సంచలనం క్రియేట్ చేస్తుంది. సాధారణంగా భారీ బడ్జెట్‌తో, పెద్ద స్టార్లతో తెరకెక్కే చిత్రాలు మాత్రమే ఈ స్థాయిలో వసూళ్లను సాధిస్తుంటాయి. అయితే, 'సైయారా' చిత్రం కంటెంట్ బలంగా ఉంటే చిన్న చిత్రాలు కూడా పెద్ద విజయాలను నమోదు చేయగలవని మరోసారి నిరూపించింది. ఆషికి 2, ఎక్ విలన్, ఆవరాపన్, వంటి చిత్రాలతో బ్లాక్ బస్టర్‌లు అందుకున్న దర్శకుడు మోహిత్ సూరి ఈ సినిమాకు దర్శకత్వం వహించగా.. ఈ చిత్రంతో ఆహాన్ పాండే, అనిత్ పడ్డా బాలీవుడ్‌కి ఎంట్రీ ఇచ్చారు. లవ్ బ్యాక్‌డ్రాప్‌లో వచ్చిన ఈ చిత్రం ఎటువంటి మౌత్‌టాక్ లేకుండా బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతుంది. తొలిరోజే రూ.21 కోట్ల వసూళ్లను రాబట్టిన ఈ చిత్రం రెండో రోజు రూ.24 కోట్లు, మూడో రోజు రూ.35 కోట్ల వసూళ్లను రాబట్టింది. ఇక ఈ చిత్రం విడుదలైన ఆరు రోజులకే రూ.150 కోట్ల వసూళ్లను సాధించినట్లు చిత్ర బృందం ప్రకటించింది. దీంతో చాలా రోజుల తర్వాత బాలీవుడ్‌కి మంచి హిట్ వచ్చిందని అభిమానులు ఆనందం వ్యక్తం చేస్తు న్నారు. మరోవైపు 'సైయారా' టీమ్ ఈ అనూహ్య విజయం పట్ల సంతోషం వ్యక్తం చేస్తోంది.

# లాజిక్ లేకుండా పాత్రలు ఎంచుకోను : పుష్ప ఫేమ్ ఫహాద్ ఫాజిల్



డిఫరెంట్ క్యారెక్టలు ఎంచుకుంటు–.. వరుస విజయాలతో తనదైన ముద్ర వేసుకున్న మలయాళ నటుడు ఫహాద్ ఫాజిల్. 'పుష్ప' మూవీతో తెలుగు ప్రేక్షకులో కూడా తిరుగులేని గుర్తింపు సంపాదించుకున్నారు. ఇక ఇప్పుడు వడివేలుతో కలిసి నటించిన కామెడీ థ్రిల్లర్ 'మారీశన్' చిత్రంతో ప్రేక్షకులను పలకరించనున్నారు. జూలై 25న విడుదల కానున్న ఈ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఫహాద్ ఓ ఇంటర్వ్యూలో ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. తన పాత్రల ఎంపిక వెనక గల ఆలోచనల గురించి చెబుతూ.. 'ఏ పాత్ర అయినా లాజిక్ లేకుండా ఎంచుకోను. గతేడాది విడుదలైన 'వేట్టయన్' సినిమాలో నేను తొలుత చేసిన క్యారెక్టర్ కాకుండా, స్వయంగా 'ప్యాట్రిక్ అలియాస్ బ్యాటరీ' అనే పాత్రను ఎంపిక చేసుకున్న. ఆ నిర్ణయం వల్ల దర్శకుడు టి.జె. జ్ఞానవేల్ స్క్రిప్ట్‌లో కొన్ని మార్పులు చేశారు. మనకు గుర్తింపు రావాలంటే పాత్ర ఎంపికలో లాజిక్ చాలా ఇంపార్టెరట్. ఇక వ్యక్తిగతంగా చెప్పాలి అంటే నేను సోషల్ మీడియా కు పూర్తిగా దూరం.

Printed, Published & Owned by B. Srinivas, Printed at Sree Seshasai Enterprises Plot no. 98/1, Co-operative Industrial Estate,Gandhi Nagar, near Balanagar Medchel -Malkajgiri Dist.Hyderabad 500037 (T.S).
Published at Plot S11, 3rd Floor, Ballard estate Margadarshi building Tarnaka Secundrabad, Hyderabad 500 007 (T.S), Editor : B. Srinivas, PRGI.REGN.NO. APTEL /2003/11288, CELL : +91 80742 79741